ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
27-12-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 327, పేజీలు : 10+4 వెల : 6.50

గురుగోవింద్ సింగ్ బోధనలు స్ఫూర్తిదాయకం: ప్రధాని 5లో
లాలూకు సిబిఐ షాక్: రైల్వే స్కాంపై మళ్లీ దర్యాప్తు


శ్రీశైలం మల్లన్న ఆలయంవద్ద రాష్ట్రపతి ముర్ము, తెలంగాణ గవర్నర్ తమిళిసైకి ఘనంగా స్వాగతం పలుకుతున్న రాష్ట్రమంత్రి రోజా

## శ్రీశైలం మల్లన్నను దర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రులు

### రాష్ట్రపతి వెంట కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై తదితరులు

**శ్రీశైలం ప్రాజెక్టు, డిసెంబరు26, ప్రభాతవార్త:** అష్టాదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారం నాడు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శ్రీశైల భ్రమ రాంబా మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. ముందుగా వారు సున్నిపెంట హెలిప్యాడ్‌కు ఉదయం 11.45 గంటలకు చేరుకున్నారు. భారతరాష్ట్రపతి ద్రౌపతి ముర్ము వెంట తెలంగాణా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరాజన్ వచ్చారు. సున్నిపెంట హెలిప్యాడ్ వద్ద రాష్ట్రపతి ముర్ముకు తెలంగాణా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఘనస్వాగతం పలికారు. తదుపరి ఎపి ఉపముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రివర్యులు కొట్టు సత్యనారయణ, ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, భారత పర్యాటక అబివృద్ధి, సాంస్కృతికశాఖ మంత్రివర్యులు కిషన్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, స్థానిక ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరి ప్రవీణ్‌కుమార్, ఏడిజిపి ఎల్ఎల్ఓ రవిశంకర్, నంద్యాల జిల్లా కలెక్టర్ మునజీర్ జిలానీ సామూన్,జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డిలు స్వాగతం పలికారు.
తదుపరి సున్నిపెంట హెలిప్యాడ్ నుండి రోడ్డుమార్గం గుండా 12.45 గంటలకు శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్,ఏపి ఉప ముఖ్యమంత్రి కోట్టు సత్యనారయణ,పర్యాటకశాఖ మంత్రి వర్యులు ఆర్.కె.రోజారెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్, దేవస్థానం ఈఓ ఎస్.లవన్న, ≫2

# వచ్చే నెల భూహక్కు పత్రాలు



- సమగ్ర భూసర్వే పూర్తయిన గ్రామాలవారికి ఇస్తామన్న సిఎం జగన్
- భూసర్వేకు అవసరమైన డ్రోన్‌లు సిద్ధం చేయాలి
- నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణమైన సర్వే
- గ్రామ సచివాలయాల్లో ఖాళీలు భర్తీ చేయాలి

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సమగ్ర భూసర్వే పూర్తయిన 2వేల గ్రామాలకు సంబంధించి భూమిహక్కుల పత్రాలను అందించేకార్యక్రమం జనవరి మాసాంతానికి పూర్తి చేస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఆ దిశలో అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయి నుంచి ఇచ్చిన నివేదికలను అనుసరించి తొలివిడత సర్వే పూర్తయిన 2లక్షల మ్యూటేషన్లు, 92వేల ఫస్ట్‌టైం ఎంట్రీస్ జరిగినట్లు వివరించారు.వీటిలో 7,29.000మందికి భూహక్కు పత్రాలు అందించామన్నారు. 19వేల భూవివాదాలను పరిష్కారమయ్యాయన్నారు. ఫలితంగా రూ.37.57కోట్ల మేరకు ఆదాయినట్లు తెలిపారు.
మరో 2వేల గ్రామాల్లో 2023 ఫిబ్రవరి 15 నాటికి సర్వే పూర్తి చేయడానికి అధికారులు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష, భూముల సమగ్ర రీసర్వేపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా సమగ్రభూసర్వే కోసం ఉపయోగిస్తున్న డ్రోన్లు, సర్వే రాళ్లను సిఎం జగన్ పరిశీలించారు. డ్రోన్ల పనితీరును అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. పట్టణ,నగర ప్రాంతాల్లో కుడా వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సిఎం జగన్ తెలిపారు. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు,నగరపాలక సంస్థలతో కలిపి 123 ప్రాంతాల్లో 15,02,392 ఎకరాల్లో సర్వే నిర్వహిస్తామన్నారు.
సమగ్ర సర్వే పురోగతిపై అధికారుల నుంచి నివేదికలను సీఎం జగన్ తీసుకున్నారు.సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలు గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా నిర్వహించే పరిస్థితి ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా సిబ్బంది లేని సచివాలయాల్లో ఖాళీగాఉన్న ఉద్యోగాలు భర్తీ చేసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన ఈ పని వలన రెవెన్యూ వ్యవస్థ సమగ్రం ప్రక్షాళనవుతుందన్నారు. దీని వలన ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దుగ్ధతతో విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రజలునమ్మి పాలన అప్ప ≫2

# మార్చి 15 నుంచి ఇంటర్ పరీక్షలు

## షెడ్యూలు విడుదల

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంటర్ విద్యార్ధులను ఏపీ ప్రభుత్వం అప్రమత్తం చేసింది.ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవీ శేషగిరిరావు ఆదేశాలను అనుసరించి బోర్డు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్ షెడ్యూల్ ఉత్తర్వులను సోమవారం సాయంత్రం విడుదల చేసారు.
మార్చి15వ తేది నుంచి ఏప్రిల్ 3వరకు జూనియర్ ఇంటర్ పరీక్షలు,మార్చి 16వ తేది నుంచి ఏప్రిల్ 4వరకు సీనియర్ ఇంటర్ పరీక్షలు జరుగుతాయి.ఎథిక్,హ్యూమన్ వాల్యూస్‌పై పరీక్ష ఫిబ్రవరి 22వ తేదిన ఉదయం10గంటల నుంచి 1గంట వరకు జరుగుతుంది. ఎన్వీరాన్‌మెంట్ ఎడ్యుకేషన్‌పై పరీక్ష ఫిబ్రవరి 24వతేది ఉదయం 10గంటలనుంచి 1గంట వరకు జరుతాయి. ప్రాక్టికల్ ఏగ్జామ్ 15ఏప్రిల్ నుంచి 25 ఏప్రిల్ వరకు జరుగుతాయి. 30ఏప్రిల్ నుంచి 10మే వరకు కుడా ప్రాక్టికల్స్ జరుగుతాయి. ఇవి రెండు సేషన్లు ఉదయం 9 నుంచి 12వరకు,మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు ప్రాక్టికల్స్ జరుగుతాయి.

# పప్పుల చీటీల పేరుతో టోకరా

### 11 వేల మంది నుంచి రూ.4 కోట్లు వసూలు

### విజయనగరం జిల్లాలో మహిళా వలంటీర్ ఘరానా మోసం

### పోలీసులను ఆశ్రయించిన బాధితులు


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

**నెల్లిమర్ల, డిసెంబరు 26 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలంలో ఘరానా మోసం బయల్పడింది. సంక్రాంతికానుకలుగా పప్పుల చిట్టీ పేరుతో ఏడాదంతా నెలవారీగా సుమారు 11 వేల మంది నుంచి సుమారు నాలుగు కోట్ల రూపాయిలు సొమ్ము వసూలు చేసి చివరకు చేతులెత్తేసిన మహిళా వలంటీర్ నిర్వాకం బయల్పడింది.నెలకు ఒక్కో ఖాతాదారుడి నుంచి 300 రూపాయిల వంతున వసూలు చేసి డిసెంబరు చివరి వారంలో బియ్యం, మంచినూనెతో పాటు సుమారు 24 రకాల వస్తువులు అందజేస్తానని చెప్పి గత వారం రోజులుగా ఆచూకీ లేకపోవడంతో అసలు విషయం బయల్పడింది.ఇంత వరకు లభించిన సమాచారం మేరకు ఆమె వందలాది మంది ఏజెంట్ల ద్వారా సుమారు 4 కోట్ల రూపాయిలు వసూలు చేసినట్లు తెలుస్తున్నది. గడువు దగ్గరకు వస్తున్నా సదరు వ్యక్తి అందుబాటులో లేకపోవడంతో సొమ్ము కట్టిన లబ్ధిదారులు ఆందోళన మొదలయింది. బాధితులు నెల్లిమర్ల, గుర్ల పోలీసులను ఆశ్రయించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లిమర్ల మండలం కొండగుంపాం గ్రామానికి చెందిన పతివాడ శ్రీలేఖ అదే గ్రామంలో వలంటీర్‌గా పనిచేస్తున్నది.
గత ఏడాది నుంచి పప్పుల చీటీల వ్యాపారం ప్రారంభించింది.చెప్పిన ప్రకారం గత ఏడాది డిసెంబర్ చివరలో ఒప్పందం ప్రకారం చిట్టీలో ఉన్న వివరాల మేరకు రేషన్ సరుకులను అందజేసింది. ఆమెపై నమ్మకం కుదిరిన ఖాతాదారులు ఈ ఏడాది కూడా ఆమె పెట్టిన షరతులు ప్రకారం సొమ్ము చెల్లిం చడం ప్రారంభించారు. అన్ని గ్రామాల్లోనూ ఏజెంట్లు కూడా పెరిగారు. ఏజెంట్లకు ఒక్కోచీటి సరుకులు ఉచితం అని చెప్పడంతో వారు కూడా వందలాది మంది నుంచి నెలవారీగా సొమ్ము వసూలు చేసి నవంబర్ నెలాఖరు నాటికే 12నెలలసొమ్ము శ్రీలేఖకుఅందజేశారు. అయితే డిసెంబరు నెలాఖరుకు ≫2



## కాపులకు రిజర్వేషన్లు కల్పించాలి


### సిఎం జగన్‌కు ముద్రగడ బహిరంగ లేఖ

**కాకినాడ బ్యూరో,డిసెంబరు 26, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపులకు ఇ.డబ్ల్యూ.యస్. రిజర్వేలను అమలు చేయాలని, బలిజ, కాపు, తెలగ, ఒంటరిలకు ప్రభుత్వ నీయమాలకు అనుగుణంగా రిజర్వేషన్‌లు కల్పించాలంటూ రాష్ట్ర కాపు ఉద్యమ నాయుకుడు ముద్రగడ పద్మనాభం ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డికి బహిరంగ లేఖ రాసారు.సోమవారం ఆయన రాసిన లేఖలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇడబ్ల్యూయస్‌పై సానుకూలంగాతీర్పును ఇవ్వడం ≫2

## నేడు ఢిల్లీకి సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ నేడు సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. అక్కడ ఆ రాత్రికి బసచేసి. బుధవారం ఆయన భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అవుతారు.ఈ బేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలతో పాటుగా త్వరలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన జి-20సదస్సుకు సంబంధించి నిర్వహించిన సమావేశాల విషయాన్ని ప్రస్తావిసారు.జీ-20 సదస్సులు మన రాష్ట్రంలో విశాఖలో జరుగునున్నాయి. పోలవరం ప్రాజెక్టకు సవరించిన నిధుల మేరకు నిధులు కేటాయింపు, తక్షణ సహాయకంగా రీఎంబర్‌మెంటు నిధులు కేటాయింపు చేయించే దిశలో కేంద్రం స్పందించాలని సిఎం జగన్ డిమాండ్ చేయనున్నారు.విభజన హామీ నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు,రామాయపట్నం పోర్టుకు నిధుల కేటాయింపు,అన్నింటికి మించి ప్రత్యేక హోదా అంశాన్ని సిఎం జగన్ ప్రధాని మోడీ దృష్టికి తీసుకుని వెళ్లనున్నారు.బుధవారం ఢిల్లీ పర్యటన ముగిసిన తరువాత ఆయన నేరుగా నర్సీపట్టణం వెళ్తారని సమాచారం.అక్కడ ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## హెటిరోనుంచి కరోనా మాత్రలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** హైదరాబాద్‌కేంద్రంగా ఉన్న మందుల ఉత్పత్తిసంస్థ హెటిరోకు చెందిన కొవిడ్19 చికిత్సలో వినియోగించే మాత్రలు నిర్మట్రెల్‌వీర్‌కు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఔషధ ముందస్తు ధృవీకరణ పొందింది. ఇందుకు సంబంధించి హెటిరోసంస్థ ప్రకటన విడుదలచేసింది. ఫైజర్‌కంపెనీ ఉత్పత్తి చేసిన కొవిడ్ నోటిమాత్ర పాక్స్‌లోవిడ్‌కు ముందు ప్రపంచ ఆరోగ్యసంస్థ ధృవీకరణ ఇచ్చిందని, కొవిడ్‌పరంగా హైరిస్క్ ఉన్న రోగుల్లోకూడా మంచి ఫలితాలు వచ్చినట్లు వెల్లడించింది. ప్రస్తుతం హెటిరోకంపెనీ ఉత్పత్తిచేసిన 'నిర్మట్రెల్‌వీర్' ఫైజర్‌కంపెనీ పాక్స్‌లోవిడ్‌కు జనరిక్ వెర్షన్ అని వెల్లడించింది. నిర్మట్రెల్‌వీర్, రిటోనావీర్‌లను స్వల్పన, ఒకమోస్తరు కొవిడ్ క్షణాలున్న రోగులకు వినియోగించవచ్చని ఆసుపత్రుల్లో చేరిన రోగులకుసైతం వీటిని వాడవచ్చనిసూచించింది. రోగనిరోధకశక్తి తగ్గిన రోగులు, వ్యాక్సినేషన్ చేయని రోగులకుసైతం వినియోగించవచ్చని వెల్లడించింది. హెట్రో ఇందుకు సంబంధించి కాంబోపాక్‌ను విడుదలచేసింది. నిర్మాకామ్‌పేరిట నిర్మట్రెల్‌వీర్ 150ఎంజి ≫2





సోమవారం న్యూఢిల్లీలో నిర్వహించిన 'వీర్‌బల్ దివస్' కార్యక్రమంలో ప్రధాని మోదీ తదితరులు

## కోవిడ్ పరిస్థితులను ఎదుర్కొనే దిశలో ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కోవిడ్ కొత్త వేరియంట్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వైద్య,ఆరోగ్యరంగంలో పాటు అన్ని విభాగాల అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.వైద్య,ఆరోగ్య సిబ్బంది అత్యంత బాధ్యతయుతంగా ప్రతి వ్యక్తిని పరిశీలించాలన్నారు.కోవిడ్‌కు సంబంధించి ఎటువంటి అనుమానం వచ్చిన.సమాచారం వచ్చిన ఆరోగ్య సిబ్బంది వెంటనే వైద్య సహాయక చర్యలు చేపట్టాలన్నారు.

మాస్క్‌లు ధరించడం, శానిటేషన్ అంశాలపై మార్గదర్శనం చేయాలన్నారు.విధిగా ఈ అంశాల్లో పౌరులను బాధ్యత వ్యవహరించే ప్రయత్నం చేయాలన్నారు. గతంలో కోవిడ్ పరిస్థితులను ఎదుర్కొన్నట్లే ఇప్పుడు వ్యవహరించాలన్నారు. ఆస్పత్రుల్లో ప్రత్యేక విభాగాలను సిద్ధం చేసుకోవాలన్నారు.

వైద్యసహాయక చర్యలకు అవసరమైన మందులు అందుబాటులో ఉండాలన్నారు.ఆక్సిజన్ నిల్వలు చూసుకోవాలన్నారు. ప్రతి అ ంశంపై తీవ్రంగా స్పందించాలన్నారు. కోవిడ్ కొత్త వేరియంట్ వచ్చిందన్న సమాచారంపై ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది.

ఈనేపథ్యంలో సోమవారం సిఎం జగన్ తన కార్యాలయంలో వైద్య,ఆరోగ్య అధికార యంత్రాంగంతో సమీక్షను నిర్వహించి, పలు ఆదేశాలు ఇచ్చారు. వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని, సీఎస్ జవహార్‌రెడ్డి,వైద్య,ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు ఇతర అధికారులు హాజరయ్యారు.

## కల్పించాలి

>> జరిగిందని, ఆర్టికల్ 342ఎ(3) ప్రకారం రిజర్వేషన్‌ను రాష్ట్రంలో అమలు చేసుకోవచ్చునని సూచించందన్నారు.అదే విధంగా రాజ్యసభలో ఎంపి జి.వి.యల్. అడిగిన ప్రశ్నకు బదులుగా ఈ నెల 21 కేంద్ర సమాజిక న్యాయశాఖ మంత్రి భౌమిక్ సమాధానం ఇచ్చారని లేఖలో గుర్తుచేసారు.అలాగే కేంద్రం సూచించిన వాటిని పరిగణలోకి తీసుకుని ఎపిలో కాపులకు రిజర్వేషన్ కల్పించడంపై దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అధికారం రావడం కోసం కాపుల ఓట్లుతోనే సాధ్యమైందన్న వాస్తవాన్ని గుర్తు చేస్తున్నామన్నారు. అలాగే గత పాలకులు యన్.టి.ఆర్., వై.యస్.ఆర్‌లు రాష్ట్రంలో ఉన్న కులాలన్నింటికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అందుకనే వారినినేటికి రాష్ట్రంలో దేవుళ్లగా కొలుస్తున్నారన్నారు. కాపులకు రిజర్వేషన్ కల్పించడంలో ముందస్తు ప్రణాళికలు వేసి అందరి హృదయాలలో మరో దేవుడు కావాలని,పేద వర్గాలకు మంచి చేసి ముఖ్యమంత్రిగా ప్రజల ప్రేమను పొందాలని సూచించారు.రిజర్వేషన్ కల్పించి పేద కాపులకు న్యాయం చేయాలని జగన్ కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

## వచ్చే నెల భూహక్కు పత్రాలు

>> గించారని, వారికి మంచి చేసే దిశలోనే ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.సమగ్ర భూసర్వే సందర్భంలో ఎక్కడా చిన్నవివాదం తలెత్తకూడదనే ఉద్దేశంతో ప్రతిమండల కేంద్రంలో సంచార న్యాయశాలలు (మొబైల్ ట్రిబ్యునల్స్)ను తక్షణం అమలులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు.వీటిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.సర్వేకి సంబంధించినప్రతి అంశానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వేలు పూర్తయిన సంచార న్యాయస్థానాలుంటే భూవివాదాల పరిష్కారానికి వీలు చిక్కుతుందన్నారు. సర్వే సందర్భంగా తలెత్తే వివాదాల్లో ప్రభుత్వపరమైనవి, వ్యక్తిగతమైన వాటిని వేరుగా గుర్తించాలన్నారు.సర్వేనంబర్ల జాబితాలో ఈ వివాదాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు.దీని వల్ల కొనగోలుదారులకు ఈ భూమి లీగల్‌గా క్లియర్‌గా ఉందా? లేదా? అన్నది తెలుస్తోందన్నారు. సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సిందేనన్నారు.దీని వలన పక్షపాతం, వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సర్వేలో ఏరియల్ ఫ్లైయింగ్, డ్రోన్ ఫ్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు.ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మొత్తంగా భూసర్వే కోసం 154 డ్రోన్లు సర్వేపనుల్లో వినియోగిస్తామన్నారు.ఇప్పటి వరకు సుమారు 6,037లకు పైగా గ్రామాల్లో డోన్ సర్వేపూర్తయినట్లు తెలిపారు. డ్రోనులు వెళ్లడానికి ఇబ్బందులున్న ప్రాంతాల్లో హెలికాప్టర్లు. విమానాల ద్వారా సర్వే చేస్తున్నామన్నారు.దీని ద్వారా1,545 గ్రామాల్లో రెవెన్యూ రికార్డులు ఖరారయినట్లు తెలిపారు.ప్రతినెలా 13,335 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని లక్ష్యంగా తీసుకుని సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహించిన వ్యవసాయ భూములు,ఆవాస ప్రాంతాలకు సంబంధించి నాలుగువేల వరకు ఛాయా చిత్రాలు తీసామన్నారు.ఏప్రిల్ 2023 నాటికి ఆ తరువాత ఈ దశలోనే రెండో విడతగా మండలానికి ఒకటి చొప్పున 650 గ్రామాల్లో సర్వే మొదలు పెట్టి వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇక రెండో దశ సర్వేను వచ్చే ఏడాది 2023 ఫిబ్రవరిలో మొదలు పెట్టి 2023 అక్టోబరు నాటికి పూర్తి చేస్తామన్నారు. మూడో దశ వచ్చే ఏడాది నవంబరులో మొదలు పెట్టి ఏప్రిల్ 23 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్న అధికారులు, సర్వేసిబ్బందికి కుడా సంప్రదాయానికి సర్వే, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చినట్లు వివరించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవెన్యూ గ్రామాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని భూములు, స్థలాలు, ఇండ్లు సర్వేచేసి హద్దులు నిర్ణయించి యజమానులకు హక్కుపత్రాలు ఇవ్వాలనే దిశగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించామన్నారు. ఈసర్వే నిమిత్తం గ్రామ,వార్డు సచివాలయాల్లో నియమించిన దాదాపు 14 వేల మంది సర్వేయర్లకు సర్వే విధివిధానాలపై శిక్షణ అందించినట్లు వివరించారు. రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్‌ఓ, ఒక విఆర్‌ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని, కాబట్టి కేంద్రం నుంచి ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి ఆమోదం పొందేలా చూడాలన్నారు. సర్వే తరువాత అన్నింటికి పక్కగా హద్దులు చూపాలన్నారు.

ప్రతి గ్రామ సచివాలయంలో సబ్‌రిజిస్ట్రార్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు.గ్రామాలు, ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి అటవీ ప్రాంతాలు మినహా 1.26 లక్షల చదరపు కిలోమీటర్ల మేర సర్వే, 17,460 గ్రామాల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో సర్వే పట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు.

21–ఎ సమస్యను పరిష్కరించిన భూమి హక్కు పత్రాలు వచ్చిన హక్కుదారులందరికి లేఖలు రాయాలన్నారు. సర్వే రాళ్ళ ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి (పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుల అజేయ్ కల్లం,ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ జి.సాయిప్రసాద్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది,ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, సర్వే సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్ కమిషనర్ సిద్దార్ధ జైన్, పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ కోన శశిధర్, సీసీఎల్ఏ కార్యదర్శి ఏఎండి ఇంతియాజ్,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, మైనింగ్‌శాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.



రాష్ట్రపతి ముర్ముకు హెలీప్యాడ్‌వద్ద స్వాగతం పలుకుతున్న గవర్నర్ తమిళిసై, మంత్రులు

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

>> ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, అర్చకస్వాములు, వేదపండింతులు, ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ముందుగా రత్నగర్భ గణపతి స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్రపతి ముర్ము, తెలంగాణా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ శ్రీ మల్లికార్జునస్వామికి రుద్రభిషేకం, శ్రీభ్రమరాంభ దేవి అమ్మవార్లకు కుంకుమార్చన ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు.అనంతరం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు,తెలంగాణా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌కు అర్చకస్వాములు, వేదపండితులు, ఆశీర్వచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అంద జేసారు.

తదుపరి స్వామివారి శేషవస్త్రలతో సత్కరించి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల చిత్రపటాలను ఉపముఖ్యమంత్రి కొట్టు సత్య నారాయణ, ఎమ్మేల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, దేవదాయ శాఖ కమీషనర్ డాక్టర్ హారిజవహర్‌లాల్, ఈఓ ఎస్.లవన్న, ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డిలు అందజేసారు.

## కరోనా మాత్రలు

>> రెండు మాత్రలు, రిటోనావీర్ 100 ఎంజి ఒక మాత్రతో కూడిన కాంబో విడుదలచేసింది. కేవలం వైద్యుల సిఫారసుపైమాత్రమే వీటిని విక్రయిస్తారు. రోగికి లక్షణాలు బయటపడిన ఐదురోజుల తర్వాత నుంచి వీటిని వాడవచ్చు. నిర్మాకామ్‌ను హెటిరో ఉత్పత్తి కేంద్రాలన్నింటిలోనూ తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. హెటిరో సంస్థ ఇప్పటికే కేంద్ర డిసిజిఐనుంచి నిర్మాకామ్ ఉత్పత్తి, విక్రయాలకు అత్యవసర వినియోగానికి ధృవీకరణ ఆమోదం పొందింది.

ప్రపంచ ఆరోగ్యసంస్థకూడా ఇప్పటికే నిర్మట్రెల్‌వీర్, రిటోనావీర్‌లను ఒకమోస్తరు లక్షణాలతో బాధ పడుతున్న రోగులకు ఇవ్వవచ్చని అనుమతించింది. హైరిస్క్‌తో ఆసుపత్రుల్లో చేరినవారికి వయోవృద్ధులకు సైతం ఇవ్వవచ్చనిసూచించింది.

## నిర్మలాసీతారామన్‌కు అస్వస్థత

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అస్వస్థతకు గురయ్యారు. సోమవారం ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఆమె చేరారు. అయితే ఆమె ఆరోగ్యం బాగానే ఉందని, ఆందోళన చెందాల్సిందేమీ లేదని అధికారిక వర్గాలు తెలిపాయి. ఛాతీలో ఇబ్బందిగా అనిపించడం, డీ హైడ్రేషన్ కారణంగానే నిర్మలా సీతారామన్ ఆసుపత్రిలోచేరారని అధికారులు పేర్కొన్నారు. వైద్యులు ఆమెకు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. పరిస్థితి నిలకడగానే ఉందనిస్పష్టం చేశారు.

### వారం - వర్జ్యం

**27-12-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి మూల
చవితి ఉ.07-01; త.పంచమి తె.04-49
ధనిష్ఠ రా.08-19
వర్జ్యం రా.తె.03-05 ల 04-45
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## చీటీల పేరుతో టోకరా

>> చేరుకోవడం, సొమ్ము చెల్లించిన వారిలో కొంత మంది క్రైస్తవులు కావడంతో వారు శ్రీలేఖ కోసం,సరుకుల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఆమె గత రెండు రోజులుగా అటు కన్నవారి గ్రామం గుర్ల మండలం సొలిపిసోమరాజుపేటలోగాని, ఇటు అత్తవారు నెల్లిమర్ల మండలం కొండగుంపాం గ్రామంలో కూడా అందుబాటులో లేకపోవడంతో వారిలో ఆందోళన మరింత పెరిగింది. దీంతో వారు సోమవారం నెల్లిమర్ల, గుర్ల పోలీసులను ఆశ్రయించక తప్పలేదు. ప్రధానంగా ఏజెంట్లు లక్షల్లో మోసపోవడంతో వారంతా లబోదిబో మంటున్నారు. సొమ్ము చెల్లించిన వారికి ఏం చెప్పాలోనని భోరుమని విలపిస్తున్నారు. శ్రీలేఖ బాధితులు నెల్లిమర్ల, గుర్ల మండలాలతో పాటు బొండపల్లి, విజయనగరం, గరివిడి, చీపురుపల్లి, బొబ్బిలి, శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలాల్లోకూడా ఉన్నట్లు తెలుస్తున్నది. మరో రెండు, మూడు రోజుల్లో మిగిలిన బాధితులు బయటకు వచ్చే అవకాశం ఉంది.అయితే నిందితురాలు శ్రీలేఖ గుర్ల పోలీసుస్టేషన్‌లో స్వయంగా లొంగిపోయి ఈ సొమ్ము నంతా తాను సరుకుల కోసం తన బంధువుకిచ్చి తాను కూడా మోసపోయానని, తనకు రక్షణ కావాలని కోరినట్లు తెలుస్తున్నది.

**పోలీసులకు ఫిర్యాదు :**

శ్రీలేఖకు సొమ్ము చెల్లించిన పలువురు ఏజెంట్లు సోమవారం సాయంత్రం నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. వారంతా తాము చెల్లించిన సొమ్ముకు సంబంధించి వివరాలతో వ్యక్తిగతంగా పోలీసులకు ఫిర్యాదు పత్రాలు సమర్పించారు. తామంతా పేదవారమని, ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని వారంతాకోరారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో నెల్లిమర్ల మండలం నెల్లిమర్లతో పాటు కొండగుంపాం, జరజాపుపేట, బూరాడపేట, పారసాం గ్రామాలకు చెందిన ఏజెంట్లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణరావు విలేకర్లతో మాట్లాడుతూ చిట్టీల పేరుతో సొమ్ము వసూలు చేసిన వ్యవహారానికి సంబంధించి తమకు పలు పిర్యాదులు అందాయని, వాటిపై విచారణ చేస్తామని అన్నారు.

### వార్తాఫలం

**మేషం:** ప్రారంభించిన పనులు వాయిదా. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** విద్యార్థులకు శుభ యోగం. ఆరోగ్య, ఆహార సలహాలు పాటించండి.

**మిథునం:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** తీర్థ యాత్రలు చేయాలన్న ఆలోచన ఫలిస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**తుల:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**వృశ్చికం:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగులకు స్థాన చలనం.

**ధనుస్సు:** శుభ వార్తలు వింటారు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**కుంభం:** వివాదాలకు దూరంగా ఉంటే మంచిది. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




సోమవారం శ్రీశైలంలోని శివాజి స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్రపతి ముర్ముకు జ్ఞాపికను అందజేస్తున్న మాజీ ఎంపి టిజి వెంకటేష్ తదితరులు

## జైల్లో నందకుమార్ విచారణ

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఫాం హౌస్ కుట్ర కేసుతో పాటు మూడు చీటింగ్ కేసుల్లో నిందితుడుగా వున్న నందకుమార్‌ను ఈడీ అధికారులు సోమవా రం నాడు చంచల్‌గూడ జైల్లో ఐదు గంటల పా టు విచారించారు. ఫాం హౌస్ కుట్ర కేసులో బెయిలుపై విడుదలైన నందకుమార్‌ను బంజారాహిల్స్ పోలీసులు చీటింగ్ కేసుల్లో అరెస్టు చేయడం తెలిసిందే. ఇందులో ఒక కేసులో బెయిలు లభించినా మిగతా రెండు కేసుల్లో ఇంకా బెయిలు రాకపోవడంతో అతను జైల్లోనే వుండడం విదిత మే. మరోవైపు మనీలాండరింగ్ చట్టం కింద తాండూరు ఎంఎల్ఏ పైలట్ రోహిత్ రెడ్డిని విచారించిన ఈడీ అధికారులు ఆయను ఫాం హౌస్ కుట్ర కేసులో ప్రశ్నించడం, ఆ తరువాత మానిక్‌చంద్ గుట్కా అధిపతి అభిషేక్‌లను విచారించడం సంచలనం రేపింది. వీరిని విచారించిన తరువాత నందకుమార్‌ను విచారించేందుకు నిర్ణయించిన ఈడీ ఇం దుకుగానూ నాంపల్లి కోర్టు నుంచి అనుమతి తీసుకుంది. కోర్టు అనుమతి తరువాత సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వ రకు ఈడీ అధికారుల బృందం చంచల్‌గూడ జైలుకు వెళ్లి నందకుమార్‌ను అనేక అంశాలపై ప్రశ్నించింది.

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
66.19 కోట్లు
మరణాలు-66.86 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 194
మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 12
మృతులు -0

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:26/12/22

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:167 | DAY - KUIL SERIES Dr No:167 |
| 1st Prize Rs.100000/- 534884 | 1st Prize Rs.100000/- 968926 |
| 2nd Prize Rs.7000/- 04769 | 2nd Prize Rs.7000/- 23124 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 24597 41644 46345 49493 63714 | 15763 22675 44514 57472 71380 |
| 69665 70477 71191 91945 92163 | 79147 81163 92528 95316 95545 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0610 0878 1493 2448 3248 3249 4349 | 2566 2739 3088 3116 3984 4109 6350 |
| 4989 5210 7989 | 7426 7528 8876 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0171 0179 0993 2265 3832 4162 4821 | 0369 2880 3697 4294 7621 7627 9343 |
| 7045 8682 8817 | 9575 9696 9895 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0494 2125 3432 5150 6247 8303 9136 | 0017 1156 2671 3909 5487 7591 9376 |
| 0512 2137 3545 5151 6265 8338 9384 | 0039 1182 2696 3948 5620 7601 9378 |
| 0530 2435 3654 5174 6403 8370 9391 | 0068 1320 2727 4079 5705 7874 9383 |
| 0683 2508 3846 5410 6566 8379 9435 | 0090 1340 2996 4081 6192 7918 9453 |
| 0909 2685 4081 5510 6660 8460 9574 | 0149 1614 3002 4148 6260 7937 9492 |
| 1271 2786 4185 5729 6765 8478 9615 | 0281 1707 3065 4207 6344 8195 9603 |
| 1359 2805 4260 5744 6957 8568 9628 | 0325 1726 3123 4502 6478 8315 9652 |
| 1453 2916 4370 5817 7100 8616 9662 | 0450 1845 3387 4820 6533 8595 9691 |
| 1678 2926 4712 5834 7154 8621 9727 | 0497 2045 3397 4870 6558 9002 9732 |
| 1852 2934 4756 5855 7187 8623 9868 | 0599 2066 3428 4936 6569 9056 9790 |
| 1893 2995 4822 5977 7438 8631 | 0774 2148 3560 4952 6997 9066 |
| 2065 3091 4976 5988 7707 8870 | 0849 2187 3572 5019 7179 9185 |
| 2068 3099 5057 6061 7743 8909 | 1082 2516 3618 5224 7346 9246 |
| 2099 3267 5065 6078 7892 9013 | 1090 2523 3658 5400 7399 9248 |
| 2114 3380 5127 6091 8277 9061 | 1102 2599 3843 5436 7547 9302 |

### ROSA DEER ROYAL MONDAY
DrawDate on:26/12/22

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:167 | DAY - DEER SERIES Dr No:167 |
| 1st Prize Rs.100000/- 142765 | 1st Prize Rs.100000/- 693472 |
| 2nd Prize Rs.7000/- 13325 | 2nd Prize Rs.7000/- 87571 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04096 16679 44690 46548 59076 | 09065 21301 48478 48993 50739 |
| 59958 64148 82468 86302 86594 | 67592 68407 78245 81452 88148 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1324 1798 2415 3192 3634 4422 5095 | 0076 1371 3792 3958 4180 4321 4774 |
| 6745 7034 9824 | 4792 5737 6177 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0486 1150 2069 4917 5657 6566 8410 | 0150 0979 1579 1847 2045 3241 3436 |
| 9460 9701 9726 | 4139 7904 8437 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0118 1963 2747 4484 5936 7294 8908 | 0013 1747 3072 4772 6420 8124 9033 |
| 0148 1992 2750 4533 6026 7296 9191 | 0047 1793 3227 5012 6594 8130 9063 |
| 0273 2045 2893 4539 6059 7328 9234 | 0113 1854 3331 5190 6701 8210 9069 |
| 0301 2134 2957 4698 6240 7491 9587 | 0116 1897 3366 5266 6891 8285 9283 |
| 0977 2173 3020 4746 6440 7578 9684 | 0500 1985 3539 5373 7038 8346 9450 |
| 1195 2175 3164 4881 6480 8028 9695 | 0694 2001 3624 5634 7174 8364 9684 |
| 1212 2207 3222 5375 6590 8065 9840 | 0714 2060 3660 5683 7183 8393 9776 |
| 1293 2289 3228 5393 6678 8273 9909 | 0779 2095 3712 5702 7336 8427 9891 |
| 1313 2333 3417 5575 6784 8315 9919 | 0781 2097 3929 5913 7705 8510 9967 |
| 1332 2456 3670 5637 6812 8405 9920 | 1138 2108 3947 6005 7725 8632 9989 |
| 1494 2470 3674 5661 6855 8564 | 1247 2301 3957 6024 7824 8687 |
| 1500 2492 3788 5679 6941 8735 | 1306 2319 4086 6237 7826 8689 |
| 1705 2526 3946 5721 7110 8817 | 1589 2577 4090 6259 7882 8887 |
| 1735 2590 4359 5747 7251 8835 | 1651 2881 4292 6351 7935 8943 |
| 1867 2724 4447 5928 7293 8844 | 1693 2939 4697 6387 8012 9015 |

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:26/12/22

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:167 | DAY - VAIRAM SERIES Dr No:26 |
| 1st Prize Rs.100000/- 381738 | 1st Prize Rs.50000/- 895147 |
| 2nd Prize Rs.7000/- 55388 | 2nd Prize Rs.7000/- 64264 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05728 22703 35206 35450 53265 | 39970 42441 50287 56456 60097 |
| 53626 65004 75785 83459 86058 | 72045 73221 74198 87032 93171 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0193 0786 2512 3281 3682 6248 6766 | 1124 1712 2469 3079 5091 5901 6090 |
| 8824 8898 9023 | 6748 7439 9264 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1037 2112 2424 2802 3786 4780 4996 | 1557 1633 2347 2430 3338 4808 5591 |
| 5996 8820 8884 | 5880 6563 8080 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0145 1689 2629 4274 4993 7064 8364 | 0126 2249 3302 4435 6069 6897 8991 |
| 0221 1747 2673 4295 5023 7219 8431 | 0369 2291 3339 4553 6098 6954 9166 |
| 0278 1748 2778 4368 5265 7256 8434 | 0438 2315 3383 4619 6166 7202 9238 |
| 0605 1785 2933 4425 5317 7546 8529 | 0461 2360 3453 4695 6270 7406 9388 |
| 0635 1841 3107 4455 5820 7622 8675 | 0502 2577 3493 4836 6363 7561 9424 |
| 0836 1939 3301 4473 5866 7702 8712 | 0548 2748 3542 4858 6381 7576 9684 |
| 0843 2202 3305 4502 5960 7800 8823 | 0804 2852 3575 5211 6571 7837 9801 |
| 0886 2284 3336 4631 6035 7932 8913 | 1380 2958 3615 5262 6623 7928 9830 |
| 0931 2315 3574 4654 6237 8190 9062 | 1382 2980 3896 5351 6626 7961 9851 |
| 1032 2320 3783 4734 6553 8219 9260 | 1390 3030 3926 5562 6668 8103 9945 |
| 1069 2351 3891 4735 6567 8238 | 1796 3034 4039 5632 6705 8188 |
| 1116 2516 3947 4835 6652 8295 | 1851 3106 4050 5675 6820 8401 |
| 1163 2529 3975 4847 6771 8301 | 2010 3112 4097 5723 6821 8650 |
| 1223 2555 4184 4859 6803 8328 | 2027 3185 4247 5774 6825 8701 |
| 1566 2613 4196 4907 6953 8346 | 2159 3280 4255 5864 6829 8843 |

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:26/12/22

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:167 | DAY - MANI SERIES Dr No:26 |
| 1st Prize Rs.50000/- 432236 | 1st Prize Rs.50000/- 687507 |
| 2nd Prize Rs.7000/- 22309 | 2nd Prize Rs.7000/- 82099 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02176 04471 17995 20685 25332 | 00615 03348 14468 16659 34127 |
| 61384 63455 68418 73420 99455 | 50410 51792 57409 57928 72094 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0591 1188 2228 3063 3791 4887 7677 | 1193 1347 2258 2656 3335 5577 7226 |
| 8510 9438 9993 | 7629 8423 8841 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1031 1417 1539 4614 5450 5755 6636 | 0751 3172 4822 5248 7472 8106 8865 |
| 7537 8130 9646 | 9062 9738 9802 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 0965 2652 4430 5976 7181 8778 | 0035 1539 3218 4653 6357 7773 9228 |
| 0097 1118 2995 4526 6282 7268 8813 | 0328 1693 3352 4658 6391 7837 9306 |
| 0182 1129 3148 4631 6380 7390 8844 | 0381 1763 3438 4884 6480 8105 9333 |
| 0239 1334 3272 4676 6443 7465 8927 | 0602 1932 3484 4926 6519 8111 9368 |
| 0292 1360 3335 4847 6486 7679 9002 | 0662 1999 3543 4971 6538 8133 9465 |
| 0313 1775 3477 4968 6525 7728 9241 | 0781 2122 3567 5197 6559 8147 9593 |
| 0315 1818 3637 5115 6584 7774 9247 | 0849 2205 3578 5333 6707 8267 9636 |
| 0409 1826 3705 5232 6614 7961 9427 | 0923 2213 3625 5611 6801 8326 9688 |
| 0410 1995 3757 5342 6813 7989 9655 | 0941 2359 3749 5795 6835 8332 9763 |
| 0570 2001 3872 5344 6830 8044 9966 | 0975 2543 3818 5837 6896 8417 9937 |
| 0665 2054 4029 5392 6858 8099 | 1058 2684 4051 5902 6911 8479 |
| 0679 2098 4139 5569 6969 8206 | 1104 2711 4061 5977 7366 8518 |
| 0689 2110 4266 5622 6983 8393 | 1132 2738 4176 6121 7462 8790 |
| 0771 2213 4279 5740 7018 8569 | 1479 2857 4266 6222 7572 8959 |
| 0882 2623 4337 5871 7083 8609 | 1499 2956 4523 6322 7659 9053 |

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:26/12/22

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:167 | DAY - VISHNU SERIES Dr No:167 |
| 1st Prize Rs.50000/- 823172 | 1st Prize Rs.50000/- 536263 |
| 2nd Prize Rs.7000/- 36331 | 2nd Prize Rs.7000/- 53734 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00138 22470 38571 66048 68705 | 07491 17633 27250 53949 69338 |
| 71860 83770 89987 94666 98350 | 69648 86295 94179 97866 99375 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1971 2257 2747 6156 6240 6521 8144 | 0151 0689 1407 1850 3787 4620 4654 |
| 8727 9523 9705 | 5167 5707 5889 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0033 0197 0454 0777 1689 2988 3644 | 0068 0290 0855 2254 3136 3740 3840 |
| 4032 7299 9923 | 4822 5032 8491 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1344 2586 4880 6247 7737 8997 | 0004 1405 2450 3590 5237 7045 9044 |
| 0068 1386 2756 5031 6356 7742 9129 | 0240 1415 2474 3786 5428 7065 9232 |
| 0128 1400 2933 5084 6360 7773 9213 | 0424 1555 2508 3967 5544 7281 9403 |
| 0156 1477 3359 5245 6406 7800 9556 | 0434 1603 2623 4131 5629 7348 9410 |
| 0196 1574 3415 5280 6470 8124 9598 | 0472 1742 2698 4222 5665 7439 9501 |
| 0217 1722 3463 5299 6680 8149 9660 | 0618 1803 2739 4245 5680 7527 9619 |
| 0271 1735 3682 5319 6914 8342 9667 | 0634 1845 2866 4253 5696 7652 9720 |
| 0345 1877 3699 5409 7288 8344 9703 | 0717 1856 3086 4486 6101 7762 9908 |
| 0387 1933 3747 5537 7464 8439 9752 | 0723 1861 3227 4562 6141 7797 9919 |
| 0416 2003 3809 5566 7478 8525 9929 | 0851 2025 3261 4728 6190 8173 9993 |
| 0490 2011 3811 5627 7528 8527 | 0894 2035 3337 4753 6479 8216 |
| 0529 2032 4172 5834 7557 8614 | 0934 2052 3405 4815 6517 8486 |
| 0756 2315 4405 6072 7623 8780 | 1010 2083 3444 5014 6561 8573 |
| 0895 2351 4551 6157 7630 8872 | 1112 2108 3482 5080 6884 8586 |
| 1080 2422 4682 6180 7701 8890 | 1152 2368 3569 5142 6915 8882 |

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:26/12/22

| | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:167 | DAY - LION SERIES Dr No:26 |
| 1st Prize Rs.50000/- 564130 | 1st Prize Rs.50000/- 417997 |
| 2nd Prize Rs.7000/- 75439 | 2nd Prize Rs.7000/- 41980 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18225 29417 31555 42600 53712 | 17599 28855 39414 41713 52793 |
| 64826 75115 86200 86957 97443 | 63981 74244 85111 85860 96555 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0012 0774 3961 4144 5224 7149 8248 | 1407 1978 2828 3239 5692 6005 6675 |
| 8577 9256 9554 | 7676 7977 8995 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2334 3616 3877 4786 5194 5423 5437 | 1566 3084 3853 3896 4855 5993 6111 |
| 6937 8484 8755 | 8363 8396 9094 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 1657 3014 4157 5273 7015 8510 | 0194 1408 2503 4981 5988 7459 9089 |
| 0024 1833 3217 4240 5639 7281 8542 | 0260 1442 2607 5204 6019 7497 9451 |
| 0144 1880 3260 4282 5800 7295 8567 | 0512 1548 2709 5249 6034 7623 9610 |
| 0245 1910 3290 4410 5937 7397 8638 | 0516 1644 2783 5268 6049 7700 9658 |
| 0546 2082 3305 4481 6024 7419 8983 | 0572 1751 3134 5273 6064 7893 9718 |
| 0595 2238 3386 4528 6107 7464 9180 | 0667 1809 3219 5274 6286 8073 9808 |
| 0712 2253 3396 4618 6152 7520 9425 | 0777 1825 3541 5309 6321 8181 9821 |
| 0731 2372 3509 4645 6311 7578 9573 | 0827 1884 3723 5341 6346 8185 9838 |
| 1133 2441 3735 4714 6417 7648 9660 | 0966 1993 3751 5369 6437 8320 9886 |
| 1188 2462 3778 4848 6422 7903 9883 | 1063 2030 3783 5504 6642 8334 9910 |
| 1373 2657 3838 4893 6563 7980 | 1098 2081 3803 5673 6677 8373 |
| 1385 2739 3962 4934 6570 8024 | 1183 2082 4664 5787 6830 8442 |
| 1406 2808 3972 5001 6620 8136 | 1184 2286 4729 5842 6842 8569 |
| 1418 2891 4039 5028 6717 8416 | 1197 2357 4799 5875 7191 8592 |
| 1513 2946 4065 5238 7006 8493 | 1330 2487 4871 5942 7287 8934 |

# శబరిమలైకి మరిన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలై వెళ్లే యాత్రికుల, భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వేజోన్ పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి. నర్సాపూర్ నుంచి కన్నూర్ వెళ్లే నెంబర్ 07178 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27న మంగళవారం నర్సాపూర్ నుంచి ఉదయం 11:10 గంటలకు బయల్దేరి బుధవారం సాయంత్రం 05:15 గంటలకు కాన్నూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కన్నూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07179 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28న బుధవారం కన్నూర్ నుంచి బయల్దేరి గురువారం నర్సాపురం చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి కొల్లం వెళ్లే నెంబర్ 07180 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28న బుధవారం సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07181 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 29న గురువారం కొల్లం నుంచి బయల్దేరి శనివారం సికింద్రాబాద్ చేరుకుంటుంది. నర్సాపూర్ నుంచి కన్నూర్ వెళ్లే నెంబర్ 07182 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 31న శనివారం నర్సాపూర్ నుంచి బయల్దేరి, ఆదివారం కన్నూర్‌కు చేరుకుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి కన్నూరు వెళ్లే నెంబర్ 07183 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 01న ఆదివారం కన్నూర్ నుంచి బయల్దేరి సోమవారం నర్సాపూర్ చేరుకుంటుంది. నాందేడ్ నుంచి కొల్లం వెళ్లే నెంబర్ 07137 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 29న గురువారం రాత్రి 11:45 గంటలకు నాందేడ్ నుంచి బయల్దేరి శనివారం 12:55 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లం నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07138 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 31న శనివారం మధ్యాహ్నం 3:00 గంటలకు కొవ్వు నుంచి బయల్దేరి సోమవారం తెల్లవారు జామున 4:45 నాందేడ్ చేరుకుంటుంది. అలాగే ఔరంగబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07141 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 12 గురువారం రాత్రి 8:00 గంటలకు బయల్దేరి శనివారం మధ్యాహ్నం 12:55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది.

కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07142 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 14న గురువారం మధ్యాహ్నంకొల్లాం నుంచి 3:00 గంటలకు బయల్దేరి శనివారం అర్థరాత్రి (తెల్లవారుజామున)12:45 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

ఈ రైళ్లు మార్గ మధ్యలోని తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



# శివయ్య దర్శనానికి తగ్గని రద్దీ

## పాతిక వేల మంది వరకు విచ్చేసిన భక్తులు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనం కోసం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. సోమవారం అధికారులు అందించిన సమాచారం మేరకు పాతిక వేలమంది దర్శనం చేసుకున్నట్లు అలాగే నాలుగువేల మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా రికార్డు స్థాయిలో 168 అభిషేకాలు,44 మహాన్యాసపూర్వక ఏకాదశ పూజలు జరిపించుకున్నట్లు ప్రకటించారు. శివయ్యకు ఎనలేని కానుకల్ని అందిస్తున్నారు. అయితే ఇక్కడ దేవాలయం మీద ఆధారపడి జీవిస్తున్న వారు వచ్చిన భక్తుల్ని నిలువదోపిడికి గురి చేస్తూ భక్తిభావంతో వచ్చిన వారు ఎందుకొచ్చామా? అని నొచ్చుకుంటున్నారు. ఇక ఇక్కడ పూజల్లో వచ్చిన సంభావనలను పంచుకోవటానికి పని చేస్తున్న వారు పడుతున్న గొడవలు పరిశీలకులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఎప్పుడైనా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇలా జరిగిందా? అని ముక్కున వేలేసుకుంటున్నారు.ఏదో ఒక రాజకీయ పార్టీ ముసుగుతో ఇక్కడ చేరుతున్న వారు విచ్చల విడిగా వ్యవహారిస్తున్నారు.వారిని ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో అధికారులు కొట్టుమిట్టాడుతున్నారు. ఎవరిని బయటకు పోమ్మంటే ఏమౌతుందో అనే భావం అధికారుల్లో చోటు చేసుకుంది. గతంలో ఎన్నడూ లేనంత మంది దళారులు ఆలయంలో దర్శనమిస్తున్నారు.

**ఎవరైనా వివిపినే రాజమార్గంలో దర్శనాలే:కొత్త నిబంధనలతో లొల్లి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల కాలంలో దళారుల దందా పెరిగింది. ఉద్యోగులుకాని వారు. ఎలాంటి సంబంధం లేని వారి పెత్తనం పెచ్చుపెరిగింది.ఇక్కడ దళారుల పరిస్థితి ఎలా మారిందంటే భక్తి భావంతో వచ్చిన భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో భోళాశంకరుని దర్శనం కోసం నిరీక్షిస్తుంటే కాసులు వసూలు చేసుకునే వారు' రాజమార్గం' గుండా తాము వ్యాపార లావాదేవిలు చేసుకున్న వారు' వివిపి' అంటూ తీసుకెళుతుంటే పట్టించుకునే దిక్కులేదు.అయితే దేవాదాయశాఖకొత్తగా నిబంధనలు రూపొందించి అమలుకుఆదేశించింది. దాంతో ఇక్కడి దళారుల పరిస్థితి కుడితిలో పడ్డ బల్లి వలే మారింది.విఐపిలతో వచ్చే వారు కూడా టిక్కెట్లు కొనాలనే నిబంధనలతో గందరగోళంగా మారింది. ఎవరైనా ప్రశ్నిస్తే ఏ రాజకీయ నాయకుని వత్తిడిని ఎదుర్కొవాల్సి వస్తుందో అని భయపడుతున్నారు.దేవాదాయ శాఖ ఉత్తర్వులు ఇచ్చినా సిబ్బందిలో ధైర్యం చాలటం లేదు. ఇక భక్తుల మొర ముక్కంటీశునికే ఎరుక. సాక్షాత్తు పిఆర్ఓ కార్యాలయం వద్దనే దళారులు తిష్ట వేసి' సుదర్శనం సత్వర దర్శనం అంటూ' పార్టీలను ఫిక్స్ చేసుకొని రేటు ఖరారు చేసుకుంటున్నారు.ఇక తమదైన శైలిలో దర్శనం చేయించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు.గతంలో పిఆర్ఓ వ్యవస్థ ఉండేది. నేడు ఆలయం అంతా పిఆర్ఓలే. విఐపిలే.

**బస్సుదిగుతూనే ప్యాకేజీలు': మోస పోతున్న భక్తులు:** భక్తులు భక్తి భావంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తే ఇక్కడ నిలువుదోపిడికి గురౌతున్నట్లు వాపోతున్నారు. బస్సు దిగినా, కారులో వచ్చినా లాడ్జిలతో పాటు ప్యాకేజీల సంప్రదాయం చోటు చేసుకుంది. గదితో పాటు సుదర్శనం అంటూ మభ్యపెడుతున్నారు. పట్టణంలోని లాడ్జిల్లో హెచ్చుశాతం ఒక వ్యక్తి పర్యవేక్షణలోనే సాగుతుంది. ఆయన ఆటోల వారితో ఒప్పందాలు. తమ లాడ్జిలకే వచ్చిన వారిని తీసుకొస్తే మీకు సగం మాకు సగం' అంటూ ఒప్పందం చేసుకొని గదులు చూపకుండానే ఆటోల వారు భక్తుల్ని మభ్యపెడుతున్నారు. వారికి చెప్పు మాట ఒక్కటే ఇక్కడ గదుల కొరత తొందరగా తీసుకోండి లేకుంటే గదులు దొరకవు.అంటూ భయపెట్టి ఒప్పిస్తున్నారు. లాడ్జిల యజమాని వద్ద తమ వాతా తీసుకుంటున్నారు. ఇక వారి తిప్పలు వారివే.

ఇక ఈ లాడ్జిల నిర్వాహకులు పోలీసు బాసులకు గుట్టు చప్పుడు లేకుండా వారికి కావాల్సిన నజరానాలు అందిస్తున్నారు కాబట్టి వారు ఏం జరిగినా పట్టించుకోరు. చెన్నై నుంచి వచ్చే బస్సులు, రైల్వేస్టేషన్లో రైళ్ళు వచ్చినపుడు ఆటోల వారి హంగామా చూడతరమా? అన్నట్లు మారింది.ఇవన్ని పోలీసులకు తెలుసు కానీ మాకేం సంబంధం అన్నట్లు వ్యవహారిస్తున్నారు.

కారణం ఆటోల వారి నుంచి మామూళ్ళు.ఇలా శివయ్య సేవలకు వచ్చే భక్తులు నొచ్చుకునే విధంగా వ్యవస్థ మారింది.ఇప్పటికైనా అధికారులు స్పందించి సరిదిద్దే ప్రయత్నం చేయాలని పలువురు పరిశీలకులు కోరుతున్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త రావూరి అర్జునరావు కన్నుమూత

## పలువురు ప్రముఖుల నివాళి

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు,నాస్తిక ఉద్యమనేత,సంఘసంస్కర్త రావూరి అర్జునరావు(105)మరణం పట్ల పలువురు ప్రముఖులు నివాళిని అర్పించారు.సోమవారం ఆయన భౌతిక కాయాన్ని ఆప్తులు,బంధువుల,అభిమానుల సందర్శనార్థం విజయవాడ నాస్తిక కేంద్రంలో ఉంచారు.అర్జునరావు దళితులతో సహా అన్ని వర్గాల్లో సామాజిక చైతన్యాన్ని తీసుకుని రావడానికి కృషిచేసారు.అంటరాని తనం, మూఢాచారాలపై ఉద్యమించారు. గాందేయవాది.నాస్తిక ఉద్యమ నాయకుడు గోపరాజు రామచంద్రరావు(గోరా) కుమార్తె మనోరమను వివాహం చేసుకున్నారు.మహాత్మాగాంధీకి ఈ వివాహనికి సంబంధించి గోరా 1946 ప్రాంతంలోనే వివరించారు.ఆయన వద్ద ఆశ్రమంలో పనిచేసిన అర్జునరావుల మనోరమల వివాహానికి మహాత్ముడు అంగీకరించి,రెండేళ్ళు పెళ్ళికి ఆగాలని ఆదేశించారు.1948 మార్చి 13న సమక్షంలో మనోరమ-అర్జునరావుల వివాహం గాంధీ ఆశ్రమంలో టక్కర్‌బాబా.ప్రభాకర్‌జీ ఆధ్వర్యంలో జరిగింది.వివాహం నాటికి గాంధీ భౌతికంలేరు.కృష్ణాజిల్లా వానపాముల ప్రాంతానికి చెందిన అర్జునరావు దళిత వర్గాలకు చెందిన వ్యక్తి.వ్యవస్థ అనేది మానవీయ పునాదులపై ఉండాలని ఆయన అభిప్రాయపడేవారు.కులాలు,మతాలకతీతంగా,మూఢాచారాలకు దూరంగా ఉండాలని ఆశించారు.ఆ క్రమంలోనే ఆయన స్వాతంత్ర సమరయోధులు,నాస్తిక ఉద్యమనేత గోరాకు సన్నిహితులుగా మారారు గాంధీ ప్రభావం అపారంగా ఉండటంతో ఆయన ఆశ్రమాల్లో అర్జునరావు పనిచేసేవారు.అర్జునరావు గాంధీతో అత్యంత సాన్నిహిత్యంగా ఉండేవారు.గాంధీతోను,ఉద్యమాల్లోను అర్జునరావును దగ్గరగా చూడటంతో ఆయనను అల్లుడిని చేసుకోవాలని గోరా భావించారు.అర్జునరావు ఈ విషయం మనోరమతో ప్రస్తావించి.ఆమె కుడా అంగీకరించడంతో గాంధీ దృష్టిలో పెట్టారు.అర్జున్‌రావు,మనోరమల వివాహం అప్పట్లో సంచలనంగా మారింది.బ్రాహ్మణుడైన గోరా తన కుమార్తెను హరిజనుడికి ఇచ్చి.గాంధీ అనుమతితో వివాహం చేయడాన్ని అప్పటి సంప్రదాయక వాదులు వ్యతిరేకించినా.యువతకు ఈ వివాహం మార్గదర్శకంగా నిలిచిందని అప్పటి పత్రికలు సంపాదకీయాలు రాసాయి.సామాజిక పరివర్తన,కులరహిత వ్యవస్థ కోసం ఆయన పరిశ్రమిస్తూ వచ్చారు.మరణించేంత వరకు ఆయన"మార్పు" స్వచ్ఛంద సంస్థ ద్వారా కృషి చేస్తున్నారు.అర్జునరావు శనివారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత హైదారబాద్‌లోని తమ ద్వితీయ కుమారుని ఇంట మరణించినట్లు సమాచారం.ఆయనకు సామాజిక వేత్త,డాక్టర్ సమరం బావమరిది.అర్జునరావు అంత్యక్రియలు విజయవాడలోనే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసున్నారు.



# నర్సింగ్ విద్యార్థినికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విద్యాదాతగా ప్రశంసలందుకుంటున్నారు. నాకు చదువుపై శ్రద్ధ ఉంది,కానీ ఆర్థికంగా చదువుకోలేక పోతున్నానని ఆయన దృష్టికి తీసుకొస్తే వెంటనే స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధరెడడ్డి బహాదూరుపేట దళిత వాడల్లో పర్యటించారు.ఈ నేపథ్యంలో ఓ విద్యార్థి తాను నర్సింగ్ చేయాలను కుంంటున్నాను. కానీ ఆర్థిక స్థోమత లేదని చెప్పటంతో ఆ విద్యార్థికి సోమవారం తన కార్యాలయానికి పిలిపించి రూ.లక్ష నగదును ఇచ్చి బాగా చదువుకొని రాణించాలని కుటుంబం పరిస్థితి దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకొని కుటుంబాన్ని ఆదుకోవాలని ఆశీర్వదించారు.



**300 మంది విద్యార్థులకు చదువు:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చదువుకొనుటకు శ్రద్ధ ఉండి ఆర్థిక స్థోమత లేకుండా ఉన్న వారికి ఆర్థిక చేయూత ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో తాను ఉన్నత చదువు చదువుకోలేదని, తనకు ఆంగ్ల భాష రాదు కాబట్టి తన నియోజకవర్గంలో పేద వారు కార్పొరేట్ చదువులతో రాణించాలనే లక్ష్యంతో చేయూత నిస్తున్నారు.ఈ నేపథ్యంలో తన సొంత సొత్తులు తో 300 మంది విద్యార్థులకు చదువు చెప్పిస్తున్నారు.అంతేకాక పలువురు డాక్టర్లకు కార్పొరేట్ కళాశాలలో సీట్లు ఇప్పిస్తున్నారు. ఇక ఉచితంగా పలువురికి ఆదుకుంటున్నారు.ఇక విద్యార్థికి సీటు వచ్చి వెళ్ళటానికి ఆర్థికస్తోమత లేదని వాపోగా ఆ విద్యార్థికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందించారు.ఇలా తనకు చదువుకొను అవకాశం లేదు కాబట్టి అన్ని దానాల కన్నా విద్యాదానం శాశ్వతమని భావించి ఆర్థిక చేయూత ఇస్తున్నారు.

# ఘనంగా వంగవీటి రంగా వర్ధంతి కార్యక్రమాలు

## నివాళులర్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

### – రంగా వర్ధంతి సందర్భంగా వైఎస్సార్సీ, టిడిపి, జనసేన, కాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్నదానాలు

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో దివంగత వంగవీటి మోహనరంగా(రంగా) 33వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.అధికార వైకాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ,జనసేన, కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీగా ఈ వేడుకలను నిర్వహించాయి. కొన్ని చోట్ల అన్ని పార్టీల్లోని రంగా అభిమానులు కలిసి కార్యక్రమాలను నిర్వహిస్తే, మరి కొన్ని చోట్ల ఏ పార్టీకి ఆ పార్టీ రంగా వర్ధంతి కార్యక్రమాలను వేరే వ్వేరుగా నిర్వహించారు.రంగా వర్ధంతి సందర్భంగా పలు చోట్ల అన్నదానాలు,రక్తదానం శిబిరాలు,సీఎం జగన్ వంగవీటి రంగాకు ప్రత్యేకంగా నివాళిని అర్పించారు.ఆయన రాష్ట్రంలో నిర్వహించిన ధీరోదాత్త పాత్రను గురించి శ్లాఘించారు.విజయవాడలోని వరగవీటి మోహనరంగా విగ్రహానికి వంగవీటి మోహనరంగా కుమారుడు మాజీ ఎంఎల్ఏ వంగవీటి రాధా పూలమాలలు వేసి నివాళులర్పించారు.టీడీపీ నేతలు ఒకప్పటికి రంగా అనుచరుడు బొండా ఉమామహేశ్వరరావు,బుద్దా వెంకన్న తదితరులు రంగా నివాళులర్పించారు.కాంగ్రెస్ నాయకులు నరహరశెట్టి నరసింహరావు.వి.గుర్నాధం ,జనసేన నాయకులు పోతిన మహేష్ తదితరులు రంగా విగ్రహాని నివాళులర్పించారు.ఆంధ్రరత్న భవనంలో కాంగ్రెస్ నేత లింగంశెట్టి ఈశ్వరరావు ఆధ్వర్యంలో రంగా వర్ధంతి జరిగింది.నున్నలో జరిగిన కార్యక్రమంలో వంగవీటి రాధాతో పాటు అధికారపార్టీ ఎంఎల్ఏ కొడాలి నాని,టీడీపీకి చెందిన పెనమలూరు మాజీ ఎంఎల్ఏ బొడే ప్రసాద్ పాల్గొన్నారు.మంత్రులు జోగి రమేష్, బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్,ఆర్కేరోజా,కొట్టి సత్యనారాయణ,మాజీ మంత్రి పేర్నినాని,ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, నందిగామ ఎంఎల్ఏ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌సి అరుణ్‌కుమార్.అవనిగడ్డ ఎంఎల్ఏ సింహాద్రి రమేష్ వంగా వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పాలొన్నారు.గుడివాడలో టీడీపీ నాయకులు రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రంగా వర్ధంతి జరిగింది.ఈ సందర్భంలో వైకాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలనుంచి ఆయనకు ప్రతిఘటన ఎదురైంది.అయితే తరువాత పరిస్దితి సద్దుమణిగింది.ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరరావు కొద్ది సేపు ఆందోళన చేసారు.ఈ పట్టణంలో మాజీమంత్రి కొడాలి నాని ఆధ్వర్యంలో గుడివాడలో రంగా వర్ధంతి ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నాని కీలక వ్యాఖ్యలు చేసారు.రంగాను చంపిన వారు ఇప్పుడు టీడీపీలో ఉన్నారన్నారు.నున్నలో జరిగిన కార్యక్రమంలో వంగవీటి రాధాతో కలిసి కొడాలి నాని రంగా వర్ధంతిలో పాల్గొన్నారు.జనసేన,కాపునాడు నేతలు పలు చోట్ల రంగా వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఉమ్మడి గోదావరి జిల్లాలు,విశాఖ,గుంటూరు,బాపట్ల,ప్రకాశం జిల్లాలో రంగా వర్ధంతి ఘనంగా జరిగింది.గతంలో ఎన్నడు లేనట్లుగా అనేక ప్రాంతాల్లో పోటాపోటీగా ఈ ఏడాది రంగా వర్ధంతిని వైకాంగ్రెస్,టీడీపీ,జనసేన,కాంగ్రెస్ పార్టీలు నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల్లో భారతీయ జనతాపార్టీకి చెందిన నేతలు రంగా వర్ధంతిని నిర్వహించారు.

# జాతీయ రహదారి నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు గుర్తింపు : హైవే ఎఇ చక్రవర్తి

**రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజుజిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం నుండి రాజవొమ్మంగి మండలం శివారు వరకూ 71 కి.మీ పరిధిలో జరుగుతున్న 516 ఈ జాతీయ రహదారి పనులుల్లో గతంలో సర్వే రాళ్ళను వేయడం జరిగిందని హైవే ఏఇ చక్రవర్తి అన్నారు. ప్రస్తుతంన 1932 సం.లో ఫీల్డ్‌మెజర్‌మెంట్ బుక్ (ఎఫ్.యం.బి) ప్రకారం రోడ్డు నిర్మాణ పనులకు అడ్డులేకుండా అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలకు మార్కింగ్ మాత్రమే వేస్తున్నారని ఏఇ చక్రవర్తి వెల్లడించారు. సర్వే రాళ్ళు వేసిన ప్రాంతం వరకూ రోడ్డు పనులు జరుగుతాయని, అపోహాలు వద్దన్నారు. 71 కి.మీ. పరిధిలో 164 ఎకరాలు ప్రవేటు భూములు, 300 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నట్లుగా ఇప్పటికే రెవిన్యూ సర్వే అధికారులు గుర్తించారు. ఇప్పుడు మార్కింగ్ ఇస్తున్న ప్రాంతమే కాకుండా సర్వే రాళ్ళు వేసిన ప్రాంతంలో ఇళ్ళు నష్ట అంచనాకు ఆర్‌అండ్‌బి అధికారులు, బోర్లు, చేతిపంపులు వాటికి ఆర్‌డబ్ల్యుయస్‌శాఖ, ఫలసాయం ఇచ్చే చెట్లకు హార్టీకల్చర్‌శాఖ, ఇతర చెట్లుకు అటవీశాఖ, భూములు నష్ట అంచనాకు రెవిన్యూ శాఖ సమగ్రంగా నష్ట అంచనాను వేసి నివేదికను సబ్‌కలెక్టర్‌కు ఇస్తామన్నారు. రంపచోడవరం సబ్‌కలెక్టర్ వారి కార్యాలయంలో ఆస్థులు నష్టపోతున్నవారికి ప్రభుత్వం ద్వారా ఇచ్చే పరిహారాన్ని సబ్‌కలెక్టరు తెలుపుతారన్నారు. దీనిని అవార్డు ఎంక్వయిరీ అంటారన్నారు. అప్పుడు అన్ని వివరాలను పత్రికా ప్రకటన ఇస్తారని ఏఇ అన్నారు. 1932 సం. ప్రభుత్వ రహదారి భూముల లెక్కలు ప్రకారం ఇప్పటికే ఇళ్ళు, ఆలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పోలీస్ చెక్‌పోస్టు ఇలా ప్రతీ దానికి రెడ్‌మార్కుతో నమోదు చేస్తున్నారు. జాతీయ రహదారి 34 గ్రామాలు మధ్యలోంచి నిర్మాణపనులు జరగనున్నాయి. 71 కి.మీ పరిధిలో ఎక్కడా ఫ్లై ఓవర్ నిర్మాణం లేదన్నారు.



వట్టిగడ్డ గ్రామంలో జాతీయ రహదారి నిర్మాణానికి కొలతలు వేస్తున్న దృశ్యం

# సామాజిక న్యాయానికి ప్రతిరూపం వంగవీటి మోహనరంగా: మందకృష్ణ మాదిగ




**విజయవాడ డిసెంబర్ 26 ప్రభాతువార్త' :** సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నత వ్యక్తి, సామాజిక న్యాయానికి ప్రతిరూపం వంగవీటి మోహన్ రంగా అని ఏఐసిసి మెంబర్ కొలనుకొండ శివాజి ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు మందకృష్ణ మాదిగ కొనియాడారు. గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ రంగా హత్య ఆదిపత్య కులాలకు, బడుగు బలహీన వర్గాల మధ్య జరిగిన పోరుగా చిత్రీకరించారని అన్నారు. ఎటువంటి అధికార బేషజం లేకుండా అందరిని ప్రభావితం చేసిన రంగాని ప్రత్యర్ధి పార్టీలైనా సరే రంగా స్ఫూర్తి, ప్రబావం 34 సంవత్సరాలు కాదు 300 సంవత్సరాలైన నిలిచే ఉంటుందన్నారు.జాతీయ కాపు నాయకులు గోళ్ళ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాధా రంగా మిత్ర మండలి సముద్రం లాంటిదని, సక్రమంగా నడిస్తే అతిపెద్ద పార్టీ అవుతుందని, రంగా పేరు తలవకుండా ఏ రాజకీయ పార్టీ కూడా ముందుకు వెళ్లలేదని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను పరిపాలించేవారని, గొప్ప జాతీయ నాయకులు అయ్యేవారని అన్నారు. కార్యక్రమంలో కాపు నాయకులు, రాధా రంగా మిత్రమండలి నాయకులు పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలో వచ్చేటపుడు రంగాను అడుగడుగున ఆరాదించారని, కాపు కార్పోరేషన్ ద్వారా విదేశీ విద్యకు అందిస్తున్న పథకానికి రంగా పేరు పెట్టాలని, అలానే స్మృతి ఘాట్ ఏర్పాటు చేయడానికి స్థలం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బాడితి శంకర్, నీలం మల్లి, చెన్నుపాటి శ్రీను, ఖాదర్, కొప్పుల వెంకట్, అల్లపూర్ణ, విక్రమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరహరశెట్టి నరసింహారావు, గురునాధం, రంగా అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# వెంకన్న సేవలో విద్యాశంకరభారతిస్వామి

**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతి జగద్గురు అభినవోదంద విద్యాశంకర భారతి స్వామి శిష్యులతో కలసి సోమవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు.ఉదయం ఆలయం వద్ద టిటిడి ఇన్‌ఛార్జి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఇఓ వీరబ్రహ్మం ఆలయ అధికారులు మహద్వారం వద్ద స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి వెంకన్నను దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# ఓట్లు కోసమే టిడిపి బిసి జపం

## - ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో ఓట్లు కోసమే ఉత్తరాంధ్రలో టీడీపీ వెనుకబడిన వర్గాల జపం చేస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి మండిపడ్డారు. ట్విట్టర్ వేదికగా సోమవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. 2014లో కేంద్రమంత్రి వర్గంలో అవకాశం వచ్చినప్పుడు విజయనగరం రాజుని, సుజనా చౌదరిని, మంత్రుల్ని చేశారే తప్ప ఒక్క బీసీకి కూడా అవకాశం కల్పించలేదని గుర్తుచేశారు. బీసీలపై తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధి ఎలాంటిధో ఢిల్లీ వరకు తెలుసని అన్నారు. బీసీలపై చిత్తశుద్ధి అంటే వైఎస్సార్సీపీ దేనని అన్నారు. సొంత పార్టీకి విశ్వాసంగా లేని అధినేత దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబునాయుడు మాత్రమేనని అన్నారు. అయితే అతనిని పూర్తిగా నిందించలేమని ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ తుడిచిపెట్టుకుపోయిన తరువాత తెలంగాణలోని ఖమ్మం వంటి కొన్ని ప్రాంతాల్లో పార్టీని పునర్నిర్మించుకోవలసిన అవసరం అతనికి ఉందని అన్నారు. రానున్న 2023లో టెలీకాం, ఇతర సేవారంగాల్లో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. యువత ఈ అవకాశాలు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. 2022 కంటే 2023 ఉద్యోగలు కల్పించడంలో మెరుగ్గా ఉంటుందని అన్నారు.

# చంద్రబాబు ఫ్లెక్సీలు అడ్డుకుంటే మా సత్తా ఏమిటో చూపిస్తాం!

## హెచ్చరించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి

## కమిషనర్ ఇంటిని చుట్టుముట్టిన టిడిపి నేతలు

**నెల్లూరు (కావలి), డిసెంబరు 26 ప్రభాతవార్త** టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీల్ని అడ్డుకుంటే ఏరులై పారుతుందని, ఎవరు ఆపుతారో చూసుకుంటామని, తమ సత్తా ఏమిటో చూపిస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్, టిడిపి సీనియర్ నేత, కాపు ప్రముఖ నేత మలిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. సోమవారం కావలి పట్టణంలో నారా ఫ్లెక్సీలు కడుతుంటే మున్సిపల్ కమిషనర్ కట్టవద్దని హెచ్చరికలు చేశారన్న సమాచారాన్ని కార్యకర్తలు మలిశెట్టి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆగ్రహంతో టిడిపి నేతలతో కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వున్న మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి నివాసాన్ని మలిశెట్టి ముట్టడించారు. కమిషనర్ బయటకు రావాలని డిమాండ్ చేశారు. మలిశెట్టి మండిపడుతూ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్నావా, వైసిపి కార్యకర్తగా పనిచేస్తున్నావా అంటూ రెచ్చిపోయారు. ఫోన్లు చేస్తే ఎత్తవు, మున్సిపల్ కార్యాలయానికి వస్తే వుండవు ఇలా అయితే ఎలా అని ప్రశ్నించారు. తమ అధినేత చంద్రబాబు పర్యటన ఈ నెల 29వ తేది వుందని ఫ్లెక్సీలు కట్టుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఐదు రోజుల ముందు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఏమి అక్కరలేదని ఫ్లెక్సీలు కట్టుకోమని చెప్పిన ఈ కమిషనర్ ఈ రోజు అడ్డుపడుతారా అని మలిశెట్టి మండిపడ్డారు. సోమవారం స్పందన కార్యక్రమంలో వుండాల్సిన కమిషనర్ 12 గంటలకు ఇంట్లో వున్నారంటే ఈయన ఈ వైసిపి నాయకుడుగా పనిచేయడానికి నిదర్శనమన్నారు. జీతం ప్రభుత్వం ఇస్తుందా... కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఇస్తున్నాడా అంటూ నిలదీశారు. కావలి మున్సిపల్ కమిషనర్‌గా కోట్లలో సంపాదించావని త్వరలో అన్ని బయటపడతాయని హెచ్చరికలు చేశారు. నెలల తరబడి వైసిపి ఫ్లెక్సీలు పట్టణాన్ని ముంచి వేస్తుంటే ఈ కమిషనర్‌కు కనపడదా అంటూ దుయ్యబట్టారు. మా అధినాయకుడు వస్తుంటే వైసిపి ఫ్లెక్సీలు అడ్డం కట్టిస్తారా అంటూ మలిశెట్టి మండిపడ్డారు.కమిషనర్ నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనింది. నిమిష నిమిషానికి టిడిపి కార్యకర్తలు, మీడియా కమిషనర్ ఇంటి వద్దకు చేరుకున్నారు. పరిస్థితి చేయిజారుతుందన్న వాతావరణం నెలకొన్న తరుణంలో మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి నేను అలా అనలేదు ఫ్లెక్సీలు వేసుకోండి అని చెప్పడంతో సమస్య సమిసి పోయింది. టిడిపి అగ్రనేతలు కమిషనర్‌కు హెచ్చరికలు చేసినట్లు ప్రచారం జరుగు తోంది. చంద్రబాబు రాకతో కావలిలో టెన్షన్ వాతావరణం నెలకొనిందన్న ప్రచారం సాగుతోంది. కమిషనర్ ఇంటి ముట్టడి కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, నాయీ బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి బాలగురుస్వామి, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్,గొట్టిపాటి రాము, టిడిపి నేతలు పాల్గొన్నారు.



మానవ ప్రగతికి అడ్డుగోడలు తరతరాల మూఢాచారాలే.

-మిల్

# తెలుగు కాంతులు సభలకేనా ?

"ఏ జాతి తన భాష, సంస్కృతులను మరిచిపోతుందో ఆ భాష మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్న మహాత్ముని మాటలు అక్షర సత్యాలని ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి జస్టిస్ ఇ.వి.శేషసాయి అభిప్రాయపడ్డారు. విజయవాడలో రెండురోజులపాటు జరిగిన ఐదవప్రపంచ తెలుగురచయితల మహాసభలు ముగింపు సందర్భంగా ఆయన ఆవేదన, ఆందోళన పూరితమైన ప్రసంగం చేసారు. కళలు, కళా రూపాలు, సాహిత్యం అన్నవి భాషారూపాలలో ఉంటాయని ఒక్కసారి భాష అంతరించిపోతే అవన్నీ కనుమరుగైపోతాయని చివరకు తెలుగువాళ్లమని చెప్పుకునే పరిస్థితి ఉండదని న్యాయమూర్తి ఆందోళన వ్యక్తంచేసారు. ఎంతో ఘనంగా రెండురోజులపాటు నిర్వహించిన ఈ సభల్లో పద్దెనిమిది తీర్మానాలు ఆమోదించారు. మాతృభాషను కాపాడుకునేందుకు నిరంతరం అప్రమత్తంగా వుండాలని సభలో పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఇప్పుడే కాదు తెలుగుకు సంబంధించి సమావేశాలు ఏ స్థాయిలో ఎక్కడ జరిగినా తెలుగును కాపాడుకోవలసిన ఆవశ్యకతను గురించి చర్చోపచర్చలు జరుగుతూనే వున్నాయి. తీర్మానాలు చేస్తూనే వున్నారు. ప్రపంచస్థాయిలో జరిగే సమావేశాలు ఎంతో అట్టహాసంగా జరుగుతున్నాయి. వాస్తవంగా భాష ఔన్నత్యం కోసం ఒక మహాసభను జరిపి ప్రపంచంలో నలుమూలల్లో వున్న తెలుగు అభిమానులను ఒక దగ్గరకు చేర్చి తెలుగుభాషా విశిష్టతను గురించి జాతికి చాటాలనే సంకల్పానికి 1975లోనే అంకురార్పణ జరిగింది. అయితే ప్రపంచమే ఒక గ్లోబల్ విలేజ్‌గా మారింది. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు.. తెలుగంటూ పరిమితులు గీసుకుంటే ఎలా? అని ప్రశ్నించేవారు కూడా వున్నారు. అభివృద్ధివైపు పరుగులిడవచ్చు. అందుకు అను కూలమైన అవసరమైన భాషలను నేర్చుకోవచ్చు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడంలేదు. కానీ మాతృభాష పైన మమకారం, అభిమానం పెంచుకోవడం తప్పుకాదు. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. ఎన్నో నిబంధన లు విధించారు. అధికారా భాషాసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు రెండు రాష్ట్రాలు అయిన తరువాత రెండు అధికార భాషా సంఘాలు ఏర్పడ్డాయి. ఏదో నామమాత్రపు అధికారాలు తప్ప తెలుగు రాష్ట్రాల్లో కనీసం ప్రభుత్వ కార్యాలయాలు తెలుగును అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకొనే అధికారాలైనా కట్టబెట్టలేదు. పరిపాలనా విషయంలో తెలుగుకు తీరని అన్యాయం జరుగుతున్నది. వాస్తవానికి 1966 మే 14న తెలుగును అధికార భాషగా గుర్తించారు. ఇన్ని దశాబ్దాలైనా నేటికీ తెలుగు అధికార భాషగా అమలు కావడంలేదు. అందుకు త్రికరణ శుద్ధిగా ప్రయత్నం జరగడంలేదనేది వాస్తవం. ఇందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పోలీస్ అకాడమీ చేసిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అధిక శాతం నేరాల్లో నేరస్తులు శిక్ష నుంచి తప్పించుకోగలుగుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం అభియోగం పత్రం(చార్జిషీట్) పకడ్బందీగా దాఖలు చేయకపోవడమని బయట పడింది. ఆంగ్ల భాష అంతగా రాని టైపిస్టులు కింది స్థాయి ఉద్యోగులతో అభియోగ పత్రాలు తయారు చేయిస్తున్నారు. అయితే చెప్పదలచుకున్నదంతా బాధితులు పూర్తిగా చెప్పలేకపోతున్నారు. బాధితులు చెప్పున్న విషయాలు ఆంగ్లంలోకి తర్జుమా చేయడంలో పోలీసు ఉద్యోగులు విఫలమవుతున్నారు. ముఖ్యాంశాలెన్నో చార్జిషీటులో చోటు చేసుకోవడం లేదు. బాధితుల్లో అధిక శాతం ఆంగ్ల పరిజ్ఞానం లేకపోవడంతో మధ్యవర్తులు కంగారు పడుతున్నారు. ఇప్పుడు తాజాగా కంప్యూటర్లు రావడం మరింత సులువుగా మారిపోయింది. హత్య కేసులకు ఒక నమూనా, దొంగతనాలకు ఒక నమూనా.. ఇలా కొన్ని నమూనాలను తయారు చేసుకొని ఆయా కేసులు వచ్చినప్పుడు పేర్లు మాత్రం మార్చి చార్జిషీటు తయారు చేస్తున్నారు. కోర్టుముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరిగినదానికి చార్జిషీటులో వున్నదానికి తేడా వుండడంతో బాధితులు, సాక్షులు తడబడుతున్నారు. అలా ఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ఒక్క పోలీసు శాఖ అనే కాదు, ప్రభుత్వపరంగా విడుదలవుతున్న ఉత్తర్వులన్నీ ఆంగ్లంలోనే ఉంటున్నాయి. అవేవీ సామాన్యులకు అర్థంకావు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తే సామాన్యులకెంతో మేలు చేసినవాళ్లవుతారు. అంతేకాదు, నిత్యం ప్రజలతో కలిసి మెలిసి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాల్సిన అత్యంత కీలకమైన జిల్లా కలెక్టర్, ఎస్‌పి లాంటి పదవుల్లో తెలుగు రానివారితో నింపుతున్నారు. వీరికి తెలుగు రాదు, ఫిర్యాదుదారులకు ఆంగ్లం రాదు. వారు తమ బాధను ఎలా వ్యక్తంచేస్తారు? వీరికి ఎలా అర్థమవుతుంది? ఎలా పరిష్కరిస్తారు? నేతలు మనసుపెట్టి ఒక్కసారి ఆలోచించాలి. స్థానిక భాష కొంతవరకైనా వచ్చి వుండాలనే నిబంధన ఏమైందో అర్థంకాదు. 1816లో ఛార్లెస్ ప్రిన్స్ బ్రౌన్ మద్రాసు అడుగు పెట్టినప్పుడు తెలుగు భాష అంటూ ఒకటి వుందని కూడా ఆయనకు తెలియదు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని వారితో మమేకం కావాలనుకుంటే వారి భాష నేర్చుకుంటేనే తప్ప అది సాధ్యం కాదని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించింది. ఆ నిబంధన మేరకే బ్రౌన్ తెలుగు నేర్చుకోవడమే కాదు, ఏకంగా ఒక నిఘంటువునే తయారు చేసి తెలుగు ప్రజలకు, తెలుగుకు మరిచిపోలేని సేవలు అందించారు. ఇప్పటికైనా వాస్తవికతను పాలకులు దృష్టిలో పెట్టుకుని సామాన్యులకు ఉపయోగపడే విధంగా భాషను తీర్చిదిద్దాలి. తెలుగు అమలుకు త్రికరణశుద్ధిగా నడుం కట్టాలి. అప్పుడే ఈ సభలకు అర్థం, పరమార్థం ఉంటుంది.

అనివార్యమైన యుద్ధం అంటూ ఉండదు. యుద్ధం వచ్చిందంటే మానవ మేధస్సు విఫలమైందన్న మాట.



బోనార్ లా

దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు

### ముఖ్యమంత్రి చొరవ చూపాలి!

గత మూడున్నర సంవత్సరాలుగా రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు ముందుకు సాగని పరిస్థితి ఉంది. వర్షాలు సమృద్ధిగా కురిసినా,నీటిని పంటపొలాలకు మళ్లించడానికి జలాశయాలు,పంట కాలువలు లేక వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతోంది. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. వివిధ కారణాలతో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో ఉపాధి లేక గ్రామాలకు గ్రామాలువలసలుపోతున్నారు.రాష్ట్రవిభజన హామీల్లో భాగంగా రాయలసీమకు రావాల్సిన నిధులు కేంద్రం ఇవ్వడం లేదు. అభివృద్ధికానరాక ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ముఖ్యమంత్రి చొరవ తీసుకొని కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టివెనుకబడినరాయలసీమఅభివృద్ధికిప్రత్యేకదృష్టి పెట్టాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ర్యాగింగ్‌కు పాల్పడడం దురదృష్టకరం

రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ మళ్లీ వెలుగుచూడటం ఆందోళనకర విషయం. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కింది తరగతివారిని శారీరకంగా,మానసికంగా పైతరగతి విద్యార్థులు వేధిస్తూ పైశాచిక ఆనందం పొందడం దురదృష్టకరం. ఇలాంటి ఘటనలు శంకర్ పల్లి రాజేంద్రనగర్, బాసర ఆర్జీయూకేటీలో ఈ నెలలోనే మూడు చోటు చేసుకోవడం ర్యాగింగ్ తీవ్రత ఎలా ఉందో అద్దం పడుతోంది. దీన్ని కట్టుదిట్టం చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలు కఠినంగా అమలు చేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడినవిద్యార్థులను ఎక్కడా చదువుకోకుండా జీవితకాలం నిషేధం విధించాలి. ఏ విద్యాసంస్థల్లో చేర్చుకోకుండా ఆదేశాలివ్వాలి. అంతేకాకుండా విచారణ జరిపి జైలు శిక్ష, జరిమానా బేషరతుగా విధించాలి.

-టి. గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### కాలుష్యాన్ని అరికట్టాలి

తీర ప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటు చేస్తున్న పలు ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడం వల్ల మత్స్య సంపద నశించిపోతుంది. తద్వారా మత్స్యకారుల జీవనానికి విఘాతం ఏర్పడుతుంది. పట్టణాల్లో చెత్తాచెదారాన్ని,ప్లాస్టిక్ వ్యర్థాలను టన్నుల కొద్దీ ట్రాక్టర్ల ద్వారా తెచ్చి నిత్యం సముద్రాలలో పడివేయడంతో సముద్రజలాలు కాలుష్యం అవుతున్నాయి. నీటికాలుష్యం వల్ల ప్రజలు కూడా అస్వస్తతకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సముద్రజలాల కాలుష్యం అరికట్టాలి.

-ఎన్.శివరాం, నెల్లూరు

### రహదారి మీద ధాన్యం ఆరబోత

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఉన్న ప్రధాన రహదారులు, వివిధ పట్టణాలు, నగరాలు, మండలాలను కలిపే రహదారుల మీద వ్యవసాయ దారులు ధాన్యం ఆరబోసి, వాని పక్కన బండరాళ్లు పెడుతుండడంతో ఆయా మార్గాలగుండా ప్రయాణించేవారు ప్రమాదానికి గురిఅవుతూ, మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తాజాగా హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామం వద్ద రోడ్ మీద ధాన్యం ఆరబోయడంఅదేమార్గంలో కార్‌లో ప్రయాణిస్తూ నలుగురు మరణించిన ఘటన అందరినీ కలచి వేసింది. అలాగే ప్రతీరోజూ ఏదో ఒకచోటఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయి. రాత్రివేల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏ సీజన్‌లో వేసే పంటను ఆ సీజన్‌లో రోడ్ల మీద ఆరబోస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, పోలీసు శాఖ స్పందించి రైతులు ధాన్యాన్ని ఆరబోయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పాలకపక్షాలను విమర్శించడమే పని

పాలక పక్షాలు ఏం చేస్తున్నా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ప్రతినిత్యం అవి తు.చ తప్పకుండా పనిచేస్తున్నాయి. అయితే అధికార పార్టీని తిడుతూ కూర్చోవడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగదుపైగా వారికి రాజకీయ నాయకులపై చులకనభావం కలుగుతుంది.వారిని అస్యహించుకుంటారు. అయితే వారు ఏవీ పట్టించుకోరు.అధికార పక్షాన్ని విమర్శించటమే తమ పని అన్నట్టుగా ప్రవర్తిస్తారు. తమలో మార్పు తెచ్చుకునే ప్రయత్నంచేయరు. రాష్ట్రంలోను, దేశంలోను ఉన్న ప్రతిపక్షాల లక్ష్యం ఒక్కటే. అది పాలక పక్షాలను విమర్శించడమే.

-మిథునం, హైదరాబాద్

### ఆర్టీసీ బస్సుల్లో డిజిటల్ సేవలు

ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఆర్టీసీ డిజిటల్ బాటపట్టింది. ఇప్పటివరకు ప్రయాణికులు ప్రయాణసమయంలో కండక్టర్‌కు నగదు చెల్లించి టికెట్ తీసుకోవాల్సి ఉండేది. చిల్లర సమస్యతో ప్రయాణికులు, కండక్టర్లు ఇబ్బందులు పడేవారు. పెద్ద నోటు ఇస్తే కండక్టర్లు టిక్కెట్ వెనకాల చిల్లర రాసి తర్వాత ఇచ్చేవారు. చిల్లర తీసుకోవడం మరిచిపోయి వెళ్లడం జరిగేది. ఇప్పుడు డిజిటల్ చెల్లింపులకు అనుకూలంగా కండక్టర్లకు కొత్త టిమ్స్ అందచేశారు. జేబులో డబ్బులు లేకపోయినప్పటికీ మొబైల్, ఎటిఎం కార్డు, ఖాతాలో నగదు ఉండే చాలు. గూగుల్, ఫోన్‌పే, పేటిఎం ద్వారా డబ్బులు చెల్లించి టికెట్ పొందేవిధంగా కొత్తటిమ్స్ అందుబాటులోకి వచ్చాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ఆర్థిక అసమానతలు తొలగేదెప్పుడు?

**ఇన్నాళ్లూ ఎస్సీల వర్గీకరణ అధికారం రాష్ట్రాల పరిధిలోనిది కాదు అని దాటవేస్తూ వచ్చిన వారికి ఒక పరిష్కార మార్గంలా సుప్రీంకోర్టు ఆ అధికారం రాష్ట్రాలకు ఉంది అని స్పష్టం చేసింది. ఏ మార్పు చెందని సమాజం ఒక బండరాయి వంటిది. రాజకీయ పార్టీల్లో అందరి మద్దతు ఉన్నా వర్గీకరణ ఎందుకు కావడం లేదో, అది కోరుకునే సామాన్య ప్రజానీకానికి అర్థంకాదు. ఫలితం కోసం కళ్లుకాయలు కాసేలా చూసిన తర్వాత ఆకాంక్షల పట్ల అప్రమత్తం గా ఉండాల్సిన పాలక వర్గం నిర్లక్ష్య ధోరణే ప్రజలను చట్టసభల వైపు కాకుండా, కోర్టులవైపు చూసే దాకా చేసింది. కోట్ల రూపాయలు పెట్టి కొత్త పార్లమెంట్ భవనం కడుతున్నారు. కానీ పైసా ఖర్చు లేకుండా ఒక నూతన సమాజాన్ని దళిత గిరిజనుల్లో నిర్మించే వర్గీకరణను మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు.**



మన్నారం నాగరాజు

భారతదేశ ప్రజలమైన మేము అనే భావాక్యంతో మన రాజ్యాంగం ప్రారంభమవుతుంది. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేయడం, ప్రజాప్రతినిధులు, అధికారులు, న్యాయమూర్తులు, ప్రజానీకానికి జవాబుదారీవహించడం కీలకం. వీటికి చట్టబద్ధత కల్పించిందే రాజ్యాంగం. రాజ్యాంగ బద్ధత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. భారతదేశం ఒక సంపూర్ణ ప్రజాస్వామ్యదేశం.బానిస సమాజం,అర్థ బానిస సమాజం నుంచి రాజరికం దాకా వచ్చి ప్రస్తుతం ప్రజాస్వామ్యం వద్ద మనదేశం నిలిచింది. అందుకు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు సాగాయి. అన్నికులాలకు, సామాజికవర్గాలకు వారి జనాభా దామాషా వాటా దక్కాలి. అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి వెల్లివిరిస్తుంది. కానీ ఈ దేశంలో గత 75 సంవత్సరాలుగా నిచ్చెనమెట్ల కులవ్యవస్థ వల్ల దేశంలో దళితుల పరిస్థితి పురాణాల నుంచి ఆధునిక రోజుల వరకు హీనంగానే ఉన్నాయన్న చేదుగానైనా సమ్మతించాల్సిన అంశం. అణగారిన వర్గాల సామాజిక సమస్యల పరిష్కారానికి శతాబ్దాల తరబడి ఎంతో మంది పోరాడుతున్నారు. వర్గీకరణ కోసం అమరులు కూడా అయ్యారు. అందులో ఎవరి శక్తి మేరకు వారు కృషి చేశారనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో దేశానికి రాజ్యాధికారం, స్వాతంత్ర్యం సామాజిక సమానత్వం కూడా కావాలని భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ చేసిన పోరాటం అనిర్వచనీయం. ఆయన పోరాటం, బోధనలు ఇప్పటికీ ఎన్నో సామాజిక ఉద్యమాలను ప్రభావితం చేస్తున్నాయి. వాస్తవంగా దళితుల్లో కూడా ఆర్థిక అసమానతలు తీవ్రంగా ఏర్పడ్డాయంటే అతిశయోక్తికాదు. అందుకు పలు రాష్ట్రాల్లో దళిత ఉపకులాల వర్గీకరణ ఉద్యమాలే నిలువెత్తు నిదర్శనం. గతంలో 2016లో హైదరాబాద్ ధర్మయుద్ధం పేర పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభ పెద్దఎత్తున విజయవంతం కావడం శుభకరమైన విషయం. పాలకపక్షం, ప్రతిపక్ష, వామపక్షం అందరూ వర్గీకరణ అనుకూలం అంటూ ప్రకటనలు చేయడం ఆనందకరమైన విషయం.కాంగ్రెస్ హయాంలో 1975లో పంజాబ్ అప్పటి జైల్‌సింగ్, 1994లో హర్యానాలో భజన్లాల్ వర్గీకరణకు చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వర్గీకరణ అమలు చేశారు. అటు తర్వాత వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా కొంత మేర వర్గీకరణ చర్యలు చేపట్టారు. ఇటీవల ఏర్పడిన కొత్త రాష్ట్రం దాని పగ్గాలు స్వీకరించిన టిఆర్‌ఎస్ కూడా వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేసింది.అనుకూలం అని చెబుతున్నది. ఈ సమస్య అన్నివర్గాల ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నది. అయితే టిఆర్‌ఎస్ ప్రభుత్వం మరింత కృషి చేయాల్సిన అవసరం ఉంది. తీర్మానం చేసి చేతులు దులుపుకోకుండా కేంద్ర ప్రభుత్వం చెంతకు అఖిల పక్షాన్ని తీసుకెళ్లాల్సిన అనివార్యత కనిపిస్తోంది. వర్గీకరణ ఒక సుదీర్ఘ ఉద్యమం.రాజకీయ నాయకుల హామీలు, పాలకుల ప్రకటనలు కొద్దిసేపు పక్కన పెట్టి 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో అధికారికంగా నివేదించబడిన కొన్ని చారిత్రక నిజాలను తెలుసు




కుందాం. స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దంలోనే షెడ్యూల్డ్ కులాలు, తెగల రిజర్వేషన్లను సంఖ్యాపరంగా అధికంగా, రాజకీయంగా అవగాహన ఉన్న ఒకటి, రెండు కులాలు, తెగలు మాత్రమే ఆయా రాష్ట్రాల్లో అత్యధికంగా లబ్ధిపొందుతున్నాయనే వాస్తవాలు బయటికొచ్చాయి. అందుకే కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల జాబితా సవరణకు నాడు లోకూర్ కమిషన్ (1965)ను నియమించింది. ఆ కమిషన్ 1956-57, 1957-58 సంవత్సరాలకు, సంబంధించిన నివేదిక పరిశీలించిన మేర 1958-59 నివేదికలో తక్కువ వృద్ధి సాధించిన షెడ్యూల్డ్ కులాలు, తెగలకు ప్రాధాన్యం ఇవ్వాలని భావించారు. లోకూర్ కమిషన్ తన నివేదిక తయారు చేసే ముందు అనేకమంది ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలను కలిసింది. ఆ సందర్భంగా దళితుల్లో అందరికంటే ముందున్న కొన్ని కులాలను జాబితా నుండి తొలగించాలని ఆనాడే అభిప్రాయం వ్యక్తం అయింది. వారు ఆంధ్రాలో, మహారాష్ట్రలో, ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్, మధ్యప్రదేశ్‌ల్లో ఉన్నారు. కారణాలేమైనా నాడు ఆ తొలగింపులు జరగలేదు. పరిష్కరించబడని ఏ సమస్య అయినా నిరంతరం రగులుతూనే ఉంటుంది. పరిష్కారం వెతకాల్సిన అవసరం, సందర్భం ఇప్పుడు వచ్చింది. ఈ అసమానతలతోనే కాలం గడుస్తున్న క్రమంలో 1975లో మొట్టమొదటి సారి ఈ వర్గీకరణ పంజాబ్ రాష్ట్రంలో జరిగింది. అందుబాటులో ఉన్న ఎస్సీ రిజర్వేషన్లలో 50 శాతం వెనుకబడ్డ దళిత కులాలకు కేటాయించబడ్డాయి. 1986-87 సంవత్సర వార్షిక నివేదికలో 'అఖిల భారత స్థాయిలో రిజర్వ్ ఖాళీల భర్తీ, అసమానుల మధ్య పోటీలా తయారైంది. రాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి ఉంది. అభివృద్ధి చెందిన వారితో పోటీపడి ఈ అవకాశాలు పొందడంలో వెనుకబడ్డ వారు అసంతృప్తితో ఉన్నారు అని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దంలోనే బయట పడ్డ ఈ అసమానతలు గుర్తించినా ఏ మార్పుని కోరుకోని పాలకుల నిర్లక్ష్యం వల్లే ఇప్పటికీ ఆ అసంతృప్తి దళిత కులాలు, గిరిజనుల్లో నెలకొని ఉంది. 1994లో హర్యానాలో ఎస్సీ రిజర్వేషన్లు బ్లాక్ ఏ అండ్ బిగా విభజన చేశారు. ఇవన్నీ కూడా సమస్య తీవ్రత తగ్గించడానికి ఆయా రాష్ట్రాలు తమ పరిధిలో తీసుకున్న నిర్ణయాలు. వాటితో కొంతమేర ఫలితాలు దక్కాయి. కానీ ఆ ఫలితాలు ఇంకా శాశ్వతం కాలేదు. దక్షిణ భారతదేశంలో కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఈ వర్గీకరణ సమస్య ఉంది. తమిళనాడులో అరుంధతీయులకు మూడుశాతం ప్రత్యేకంగా రిజర్వేషన్లను ఇచ్చారు. అవి ఇప్పటికీ అమలవుతున్నాయి. దళిత ఉద్యమాలు సాగిన ప్రతి రాష్ట్రంలో ఈ అంశం చర్చకు వచ్చింది. ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో ఈ అంశంవారు పైవారిని అందుకోలేక ఇంకా వెనుకబడిపోతున్నారు. 'బలవంతుడి దగ్గర పండ్ల తట్టు పెడితే మిగతా వారి సంగతేంటి' అని ప్రశ్నించింది సుప్రీంకోర్టు. అయినా ఇంకా ఈ విషయం పరిష్కారానికి నోచుకోలేదు. ఇన్నాళ్లూ ఎస్సీల వర్గీకరణ అధికారం రాష్ట్రాల పరిధిలోనిది కాదు అని దాటవేస్తూ వచ్చిన వారికి ఒక పరిష్కార మార్గంలా సుప్రీంకోర్టు ఆ అధికారం రాష్ట్రాలకు ఉంది అని స్పష్టం చేసింది. ఏ మార్పు చెందని సమాజం ఒక బండరాయి వంటిది. రాజకీయ పార్టీల్లో అందరి మద్దతు ఉన్నా వర్గీకరణ ఎందుకు కావడం లేదో, అది కోరుకునే సామాన్య ప్రజానీకానికి అర్థంకాదు. ఫలితం కోసం కళ్లుకాయలు కాసేలా చూసిన తర్వాత ఆకాంక్షల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన పాలక వర్గం నిర్లక్ష్య ధోరణే ప్రజలను చట్టసభల వైపు కాకుండా, కోర్టులవైపు చూసే దాకా చేసింది. కోట్ల రూపాయలు పెట్టి కొత్త పార్లమెంట్ భవనం కడుతున్నారు. కానీ పైసా ఖర్చు లేకుండా ఒక నూతన సమాజాన్ని దళిత గిరిజనుల్లో నిర్మించే వర్గీకరణను మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు. ●

# మానవత్వానికి మాయని మచ్చ యాసిడ్‌దాడులు

ఐ.పి.రావు

గత రెండు దశాబ్దాలుగా భారతదేశంలో ఎక్కువగా మహిళలపై యాసిడ్ దాడులు పెరుగుతున్నాయి. పురుషాంకారానికి ప్రతీకగా యాసిడ్ దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలు బెడిసి కొట్టడంతో తట్టుకోలేక అసహనంగా, అనాలోచితంగా మానవుడు మృగంగా మారి క్షణికావేశంలో ఉద్దేశ్యపూర్వకంగానే ఇటువంటి దాడులకు ఒడిగట్టడం మానవ స్వభావానికి మాయని మచ్చలా ఉండిపోతుంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తాజా సమాచారం ప్రకారం 2016 నుంచి 2021 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 1686 యాసిడ్‌దాడులు జరిగినట్లు నివేదిక పేర్కొంది. అనగా ప్రతీ సంవత్సరం సగటున 250 నుంచి 300 యాసిడ్‌దాడులు జరుగుతున్నట్లు సమాచారం. గత సంవత్సరం 2021లో ప్రతీ నెలా సగటున 14 యాసిడ్‌దాడులు జరిగినట్టు నివేదిక పేర్కొంది. ఈ యాసిడ్‌దాడుల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ మొదటి స్థానంలో ఉన్నాయి. 2019లో 83శాతం యాసిడ్‌దాడులు జరగగా 54 కేసులు నిర్ధారణ అయింది. 2020లో 86 శాతం యాసిడ్ దాడులు జరగగా, 72 కేసులు నిర్ధారణ జరిగింది. ఇక గత సంవత్సరం 2021లో 89శాతం యాసిడ్ దాడులు జరగగా, కేవలం 20కేసులు నిర్ధారణ అయింది. తన ప్రేమను అంగీకరించలేదు అనే ఒకే ఒక కారణంతో ఆ అమ్మాయి జీవితాన్ని, అందాన్ని చెరిపివేయాలనే ఒకే ఒక దుర్మార్గపు ఆలోచనతో ఈ యాసిడ్ దాడులకు పాల్పడుతున్నారు. 2013 సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం యాసిడ్ అన్ని దుకాణాల్లో అమ్మరాదు. కానీ ఇటీవల ఆన్‌లైన్ ద్వారా కూడా యాసిడ్ అందుబాటులోకి వచ్చింది అని తెలుస్తోంది. నిఘా పెంచాలి. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో ద్వారకకు చెందిన 17 ఏళ్ల అమ్మాయిపై జరిగిన యాసిడ్ దాడి తాజా ఉదాహరణ. 2005లో యాసిడ్ దాడికి గురై తిరిగి ప్రాణాలతో బయటపడిన లక్ష్మి అగ్రవాల్ యాసిడ్ దాడుల బాధితుల హక్కుల కోసం పోరాడుతున్నది. ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా యువత మీద సోషల్ మీడియా, పలు సైట్లు చెడు సంస్కృతి, అలవాట్లను, హింసా ప్రవృత్తిని పెంచే విధంగా ప్రోత్సహిస్తున్నాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు ఎక్కువ సమయం కేటాయించాలి.వారుచూసే వెబ్‌సైట్లు, చేసే స్నేహాలపై దృష్టి సారించాలి. తల్లిదండ్రులు, టీచర్లు, స్నేహితులు వలే మంచి సలహాలు సూచనలు ఇవ్వాలి.ఈ రోజు కుటుంబ సభ్యులు ఒకేచోట ఉన్న సందర్భంలో కూడా ఎవరి సెల్ గోల్ వారిదే అన్నట్లుగా దూరం పెంచుకుంటున్న సంఘటనలు మనముందే




అనేకం. ఇటువంటి పరిస్థితులు చూస్తుంటే కుటుంబ సంబంధాలు, మానవసంబంధాలు కనుమరుగై, ఒంటరితనం పెరిగి అనేక మానసిక రుగ్మతలు పెరిగి,నానా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి.ముఖ్యంగా దేశంలో దాదాపు 40శాతం మందిప్రజానీకం మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారుఅని నివేదికలు చెబుతున్నాయి.అసహనం, హింసాప్రవృత్తి రోజురోజుకు పెరిగిపోతుంది.మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, సమాజాన్ని, ప్రభుత్వ విధానాలు, నిత్యావసర వస్తువుల ధరలు,నిరుద్యోగం వంటి విషయాలు గూర్చి విశ్లేషణ చేసే యువత కరవు అవుతుంది. రకరకాల మత్తులకు యువత బానిసలు అవుతున్నారు. దాదాపు ప్రతీ ఒక్కరూ ఇరవైనాలుగు గంటలూ సెల్‌తో సహజీవనం చేస్తున్నారుఅంటే అతిశయోక్తికాదేమో.చివరికి కుటుంబ వ్యవస్థకు పునాది అయిన 'వివాహం' వంటి సామాజిక బాధ్యతకు కూడా దూరంగా ఉండాలని నేటి యువత కోరుకుంటున్నట్లు కొన్ని సర్వేలు చెబుతున్నాయి.భవిష్యత్తులో సమాజ పరిణామంఎటు? వ్యక్తుల సమూహమే సమాజం. అటువంటి వ్యక్తులు ఒక క్రమ పద్ధతిలో జీవనవిధానం కొనసాగితేనే సమాజంలో కొన్ని వికృత చేష్టలకు చెక్‌పెట్టగలం.అదేవిధంగా ఆస్తి తగాదాలు, వివాహేతర సంబంధాలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతీఒక్కరూ నైతిక, సామాజిక, మానవ విలువలతో ఆదర్శంగా జీవించాలి. మన ప్రవర్తన మీదనే సమాజం ఆధారపడి ఉంటుంది అని గ్రహించాలి.అప్పుడు మాత్రమే యాసిడ్ దాడులు, అఘాయిత్యాలు, హత్యలు,ఆత్మహత్యలు,ఆక్రమణలు వంటి వాటిని అరికట్టగలం. అదే సమయంలో పాలకుల పనితీరు, స్వభావం కూడా ప్రజలపై ప్రభావం చూపుతుంది అనే విషయం నేటిపాలకులు ప్రభుత్వాలు గ్రహించాలి.చట్టాలు చేయడమే కాకుండా,వాటిని సక్రమంగా అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపాలి. రేప్ చేసిన వారు, యాసిడ్‌దాడులు చేసిన వారు, హత్యలు, మానభంగాలు చేసినవారు, అవినీతిపరులు బయట ప్రపంచంలో మామూలుగా తిరుగుతున్నవైనం మనం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. నేరారోపణ ఎదుర్కొంటున్నవారు జైలు నుండి బయటకు వస్తుంటే, భారీఎత్తున పూలదండలు,బాణాసంచా కాల్చి ఆహ్వానం పలుకుతూ ఉండుటదేనికి సంకేతం?పౌరసమాజమా ఆలోచనచేయాలి. సరైన శిక్షలు ఖరారు చేసి, వేగంగా అమలు చేస్తేనే సమాజాన్ని గాడిలో పెట్టేందుకు వీలుకలుగుతుంది. లేకపోతే నేరప్రవృత్తికి మనదేశం చిరునామాగా మారే అవకాశంఉంది.ధర్మానికి,న్యాయానికి, మానవ విలువలకు, నైతికప్రవర్తనకు మారుపేరుగా చెప్పుకునే మన దేశంలో, అసభ్యకరమైన ప్రవర్తనకు,హింసకు, అవినీతికి, ఆక్రమణలకు నేడు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్న ప్రస్తుత తరుణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు,పాలకులు, స్వచ్ఛంద సంస్థలు,న్యాయ,రక్షణ సంస్థలు తమ సమయాన్ని బాధ్యతలను అంకితభావంతో పారదర్శకంగా అందించుట ద్వారానే ఉత్తమ భారతసమాజాన్ని నిర్మించగలం.●

# బ్యాంకుల పనితీరు మెరుగుపడాలి!

డా.యం. సురేష్‌బాబు

సామాన్య ప్రజలకు రూపాయి రుణం ఇవ్వడానికి సవాలక్ష షరతులు విధించిన ప్రభుత్వ బ్యాంకులు, పేద రైతులు తీసుకున్న రుణానికి న్యాయంగా ఇవ్వాల్సిన రెండు శాతం ఇంట్రెస్ట్ సబ్వెన్షన్ అలాగే సంవత్సరంలో కట్టిన వారికి ఒక్కశాతం ప్రాంప్టరి పేమెంట్ ఇన్సెంటివ్ ఇవ్వని బ్యాంకులు ఏకంగా కార్పొరేట్ సంస్థలకు, బడా పారిశ్రామికవేత్తలకు 11.17 లక్షల కోట్ల రుణాలు రద్దుచేయడం చూస్తుంటే ప్రభుత్వాలు ఎవరి సంక్షేమం కోసం పనిచేస్తున్నాయో తెలియందికాదు.సాధారణ ప్రజలుబ్యాంకు రుణాలను సకాలంలో కట్టకపోతే నోటీసులు, వేలం,జప్తు, జరిమానాలతో తెగ హడావిడి చేస్తాయి. వారిని బ్లాక్ లిస్టులో పెట్టి మిగతా బ్యాంకులు, ప్రైవేట్‌వ్యక్తులు అప్పులు పుట్టకుండా చేస్తారు. కానీ లక్షల కోట్లు ఎగవేసినవారికి మాత్రం ఎటువంటి దండన లేదు. సరికదా వారి అప్పులు ఏకంగా రద్దు చేసి రుణగ్రహీతల జాబితా నుంచి తొలగిస్తుండడాన్ని ఏమనాలి? తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ రుణ ఎగవేతదారులకు సంబంధించిన రూ.11.17 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసినట్టు ప్రకటించడం విస్మయం గొలుపుతోంది. ఆదాయం విషయంలో ముందుండే మోడీ సర్కార్ ఇటువంటి నిర్ణయం తీసుకోవడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ప్రభుత్వరంగ బ్యాంకులు రూ.8,16,421 కోట్లు, కమర్షియల్ బ్యాంకులు 11,17,883 కోట్లు గత ఆరేళ్లలో రద్దుచేశాయి. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరంలోపు కేంద్రం వద్ద ఉన్న సమాచారం. గడిచిన ఆరేళ్లలో దేశంలో బ్యాంకులు రూ.11.17 లక్షల కోట్లరుణాలు రద్దు చేశాయని పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడించింది. అలాగే రూ.25 లక్షలకుపైగా రుణాల్ని రద్దు చేసిన రుణగ్రహీతల వివరాల్ని కూడా కేంద్రం వెల్లడించింది. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్ కారద్ ఈ విషయంపై లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం నిరర్ధక ఆస్తులు రద్దు చేయడం వంటి చర్యల ద్వారా రుణాల్ని రద్దు చేసినట్లు మంత్రి తెలిపారు. 2017 జూన్ 30నాటికి పాతిక లక్షలకుపైగా రుణాలు రద్దు అయిన వాళ్లు 8,045 మంది ఉండగా జూన్ 30,2022 నాటికి 12,439 మంది ఉన్నారు. ప్రైవేట్ బ్యాంకుల్లో జూన్ 30,2017 నాటికి రూ.25 లక్షల రుణాలు రద్దు చేసిన వారి సంఖ్య 1,616 మంది ఉండగా జూన్30,2022 నాటికి 2,447 మంది ఉన్నారు.బ్యాంకు మోసాలకు సంబంధించిన 515 మందిపై ఈడీ కేసులు నమోదు చేసింది. ఈ యేడాది డిసెంబర్ నాటికీ




ఈడీ జప్తు చేసిన ఆస్తుల విలువ రూ. 44,992 కోట్లుగాఉంది. దైనందిన జీవితంలో ఉదయం నుంచిరాత్రి వరకూ కొనుగోలు చేసే ప్రతీ వస్తువు నుంచి జిఎస్టీ వసూలు చేస్తున్నారు. పేద, ధనిక అన్న భేదం లేకుండా అవకాశం ఉన్నచోట ఆదాయాన్ని లాగేస్తున్నారు. అయితే ఇలా అధిక మొత్తంలో వస్తున్న ఆదాయం రుణ ఎగవేతదారులకు ఇస్తున్నారన్న ప్రశ్న ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎదురవుతోంది. సాధారణ ప్రజలకు బ్యాంకు సకాలంలో రుణాలు కట్టనప్పుడు బ్యాంకర్లు తెగ హడావుడి చేస్తారు. సామాన్యుల విషయంలో సవాలక్ష భయాలు పెట్టే బ్యాంకర్లు బడాబాబుల విషయంలో ఎందుకు చూపడం లేదన్న ప్రశ్నకు సమాధానం లేకుండాపోతుంది. రుణాలను రద్దు చేయడం ద్వారా, బ్యాంకు తన పుస్తకాలపై నిరర్థక ఆస్తుల స్థాయిని తగ్గించవచ్చు. అదనపు ప్రయోజనం ఏమిటంటే అలా రద్దు చేయబడిన మొత్తం బ్యాంకు పన్ను బాధ్యతను తగ్గిస్తుంది. రుణగ్రహీత రుణం తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయిన తర్వాత రికవరీకి చాలా తక్కువ అవకాశం ఉన్న తర్వాత బ్యాంకు రుణాన్ని రద్దు చేస్తుంది. రుణదాత డిఫాల్ట్ చేసిన రుణాన్ని లేదా ఎన్పిఏ ఆస్తులవైపు నుంచి తరలించి, ఆ మొత్తాన్ని నష్టంగానివేదిస్తారు. రైట్-ఆఫ్ తర్వాత బ్యాంకులువివిధ ఎంపికలను ఉపయోగించి రుణాన్ని తిరిగిపొందేందుకు తమప్రయత్నాలను కొనసాగించాలి.వారుకూడా బందోబస్తు ఏర్పాటుచేయాలి. లాభంనుండి రాసినమొత్తం తగ్గించబడుతున్నందున పన్నుబాధ్యత కూడా తగ్గుతుంది. ఏదిఏమైనప్పటికీ రైట్-ఆఫ్ లోన్‌ల నుండి రికవరీ అవకాశాలు చాలాతక్కువగా ఉంటుంది. ఆర్‌టిఐ ప్రత్యుత్తరం చూపినట్లుగా ఈ డిఫాల్టర్లకు బ్యాంకులు రుణాలు ఇచ్చిన ఆస్తులు లేదా తాకట్టు గురించి ప్రశ్నలు లేవనెత్తుతుంది. అయితే ప్రభుత్వం తప్పు బ్యాంకర్లపైకి నెడుతున్నది. ఈపరిస్థితికి బ్యాంకర్ల ఉదాసీనతే దీనికి కారణం అనిచెబుతున్నారు.ఎవరో అప్పులుచేయడమేమిటి? వారు అప్పుకట్టపోతే రద్దు చేయడం ఏమిటి? ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న ఆదాయం మాటేమిటి అన్న ప్రశ్నలకు తిరుగుడు సమాధానాలు చెబుతున్నారు.ఆదాయం విషయంలో మొండిగా వ్యవహరించే మోడీ సర్కారు అప్పులు ఇచ్చే విషయంలో మాత్రం శ్రద్ధ కనబరచకపోవడం ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికే ఆర్థిక తిరోగమన దిశలో దేశం ఉన్న దృష్ట్యా ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మొండి బకాయిలను, కేటాయింపులు జరిపిన నిరర్థక రుణాలను నాలుగేళ్ల తర్వాత బ్యాంకు వాటి ఖాతాపుస్తకాల్లో నుంచి రైటాఫ్‌చేస్తాయని రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధా నంగా ఆర్థిక మంత్రి చెప్పారు. రుణాలు రైటాఫ్ జరిగినా, సంబంధిత రుణగ్రస్తులు రుణాలు చెల్లించాల్సిందేనని, రికవరీ ప్రక్రియను బ్యాంకులు కొనసాగిస్తాయని వివరించారు. ●

# దేశంలో పెరుగుతున్న ఊపిరితిత్తుల కేన్సర్!

**రెండేళ్లలో 5.2శాతం పెరిగిన రోగులు**



**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** భారత్‌లో ఊపిరితిత్తుల్లో కేన్సర్‌సోకిన రోగులసంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దక్షిణాదిరాష్ట్రాల్లో కేవలం ఒక్క తెలంగాణలోనే తక్కువ కేన్సర్‌కేసులునమోదయ్యాయి. పార్లమెంటులో కేంద్ర వైద్యఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాలప్రకారంచూస్తే 2020లో 98,278 కేసులునమోదయ్యాయి. అదే 2022లో 1,03,371 కేన్సర్‌కేసులు నమోదయినట్లు తేలింది. మహిళలు, పురుషుల్లో ఈ ఏడాది ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 2,10,958 కేసులను గుర్తించినట్లు కేంద్రం పార్లమెంటులో వెల్లడించింది. లక్షద్వీప్ మినహా మరెక్కడా కేసులు తగ్గుతున్నట్లులేదని ఆరోగ్యశాఖ వివరించింది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్; బీహార్ రాష్ట్రాల్లో అత్యధికశాతం ఊపిరితిత్తుల కేన్సర్‌కేసులు నమోదయ్యాయి. ఎక్కువగా 40 నుంచి 64 ఏళ్ల మధ్య వయసువారిలోనే ఈ కేన్సర్ లక్షణాలు కనిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా గడిచిన రెండేళ్లలో చూస్తే ఐదుశాతం పెరిగినట్లు కేంద్రం వెల్లడించింది. ముందుసంవత్సరంకంటే 34వేలకేసులు పెరిగినట్లు తేలింది. దక్షిణాదిరాష్ట్రాల్లో ఎక్కువగా తమిళనాడులో ఉన్నాయి. ఆ తర్వాత కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళల్లో ఉన్నాయి. ఐసిఎంఆర్ జాతీయ క్యేన్సర్ రిజిస్ట్రీస్కీం కింద ఈ వివరాలను సేకరించింది. ఉత్తరప్రదేశ్ తర్వాత మహారాష్ట్రలో 1,21,717 కేసులు వచ్చాయి. ఆతర్వాత పశ్చిమబెంగాల్‌లో 1,13,851కేసులు ఉన్నాయి. బీహార్‌లో 1,09,274 కేసులు వెలుగుచూసినట్లు తేలింది. తమిళనాడులో 95,536, కర్ణాటకలో 90,349, ఆంధ్రప్రదేశ్‌లో 73,536, కేరళలో 59,143 కేసులు వచ్చాయి. 2019నుంచి ఈ రాష్ట్రాల్లో ఊపిరితిత్తులకేన్సర్ పెరుగుతూ వస్తోంది. దక్షిణాదిరాష్ట్రాలన్నింటిలోను తెలంగాణలో తక్కువ కేసులు వచ్చాయి. 2019లో తెలంగాణలో 46,464 కేసులు వచ్చాయి. 2020లో 47,620 కేసులు పెరిగాయి.

2021లో 48,775 కేసులున్నట్లు కేంద్రం పార్లమెంటులోప్రకటించింది. పురుషుల్లో 40 ఏళ్ల దాటినతర్వాత ఊపిరితిత్తుల క్యేన్సర్ అనేది సర్వసాధారణంగా వస్తోందని మహిళల్లో అయితే బ్రెస్ట్ క్యేన్సర్ ఎక్కువ సోకు తున్నట్లు ఐసిఎంఆర్ వెల్లడించింది.

# గడ్డకట్టే చలిలోనూ టీషర్ట్‌తోనే రాహుల్ యాత్ర!



**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో సోమవారం ఆయన యాత్రసందర్భంగా ఢిల్లీలో ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. ప్రస్తుతం హర్యానానుంచి ఢిల్లీచేరుకున్న యాత్రకు తొమ్మిదిరోజుల బ్రేక్ ఇచ్చారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ, మాజీ ప్రధానులు జవహర్‌లాల్‌నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, అటల్‌బిహారీ వాజ్‌పేయి సమాధులను సందర్శించిన రాహుల్ వారికి నివాళులర్పించారు. ఎముకలు కొరికే చలిలోనూ టీషర్ట్ ధరించి పాదరక్షలు లేకుండా ఒట్టి కాళ్లతోనే ఆయన సమాధుల వద్దకువెళ్లడంపై వెల్లువెత్తిన సందేహాలను ఆయన నివృత్తిచేసారు. అలాగే అధికార బిజెపి విమర్శలు ఛలోక్తులుసైతం దెబ్బకొట్టారు. రైతులు, కార్మికులు, పేద పిల్లలను ఇలా ఎందుకు అడగలేదు. చలినుంచి రక్షించే వెచ్చటి బట్టలు, ప్రాథమిక వస్తువులు కూడా కొనలేనివారిగురించి ఎప్పుడైనా ఆలోచించారా రాహుల్‌నే ఎందుకు ప్రశ్నించారు. సుమారు 2800 కిలోమీటర్లు నడిచానని, ఏమంత పెద్ద విషయం కాదని, వాస్తవానికి వ్యవసాయంచేసే రైతులు, కూలీలు,పరిశ్రమల్లోపనిచేసే కార్మికులు రోజూ చాలాదూరం నడుస్తారని, కష్టపడతారని చెప్పారు. ఈ యాత్రలో అన్నివర్గాలప్రజలను కలుసుకున్నానని రాహుల్ బదులిచ్చారు. బిజెపి ఆర్ఎస్ఎస్‌లు దేశం భయాన్ని వ్యాప్తి చేస్తున్నాయని, కానీ నాకు యాత్రప్రారంభించినపుడూ ప్రజల్లో ద్వేషం ఉంటుందని భయపడ్డానని, టివి చూసినపుడు కేవలం హిందూ ముస్లిం అనేదే కనిపిస్తోందని వినిపిస్తోందని, కానీ దేశప్రజల్లో అలాంటి విద్వేషాలు లేవని ఆయన అన్నారు. గడ్డకట్టే చలిలోనూ రాహుల్‌కేవలం టీషర్ట్ మాత్రమేధరించి బయటకు వస్తున్నారు. 52ఏళ్లవయసులో కూడా రాహుల్ 25 ఏళ్ల యుకుడిలా ఉత్సాహంగా నడుస్తున్నారని పార్టీనేతలు ఆయన్ను ప్రశంసించారు.

## బీహార్ మాజీ సిఎం లాలూకు సిబిఐ షాక్

**రైల్వే కుంభకోణం కేసులో మళ్లీ దర్యాప్తు**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్‌కు సిబిఐ మరోసారి షాకిచ్చింది. పాత కేసునొకదానిని తిరగతోడింది. యుపిఎ 1 హయాంలో లాలూ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో రైల్వే ప్రాజెక్టుల కేటాయింపుల్లో అవినీతి జరిగిందన్న ఆరోపణలున్నాయి. ఈ అంశంలో సిబిఐ 2018లో దర్యాప్తు ప్రారంభించింది. 2021లో దర్యాప్తును ముగించింది. ఈ కేసులో లాలూతోపాటు ఆయన కుమారుడు తేజస్వీయాదవ్, కుమార్తెలు చందాయాదవ్, రాగిణియాదవ్ నిందితులుగా ఉన్నారు. ఇటీవల బీహార్ సిఎం నితీశ్‌కుమార్‌కు చెందిన జెడియుతో ఆర్‌జెడి పొత్తు పెట్టుకున్నందునే ఈ కేసును సిబిఐ తిరగతోడిందన్న విమర్శలొ స్తున్నాయి. ఈ ఏడాది ఆగస్టులో బిజెపితో బంధం తెంచుకున్న నితీశ్. ఆర్‌జెడి, కాంగ్రెస్ కూటమితో కలిసి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. తేజస్వీయాదవ్‌ను ఉప ముఖ్యమంత్రిగా నియమించారు. లాలూ ఇప్పటికే దాణా కుంభకోణం కేసులో శిక్ష అనుభవిస్తున్నారు. అయితే, అనారోగ్య కారణాలతో ఆయన బెయిల్‌పై బయట ఉన్నారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కోసం సింగపూర్ వెళ్లారు. అక్కడ ఆయన కుమార్తె కిడ్నీ దానం చేయడంతో శస్త్ర చికిత్స జరిగింది.

## మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాలకు పరిశీలకులను నియమించిన కాంగ్రెస్ పార్టీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** వచ్చే యేడాది మొదట్లో మేఘాలయా, త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పరిశీల కులను కాంగ్రెస్ పార్టీ సోమవారం నియమించింది. ఈ మూడు రాష్ట్రాలకు సీనియర్ పరిశీలకుడిగా పార్టీ ఎంపి ముకుల్‌వాస్నిక్‌ను నియమించింది. ఒక్కోరాష్ట్రానికి ఇద్దరు పరిశీలకులను పార్టీ నియమించింది. 2023లో మూడు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం సీనియర్ పరిశీలకుడు, పరిశీలకులను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నియమించారని, వీరి నియామకం వెంటనే అమలులోకి వస్తుందని పార్టీ ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఈ మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం సీనియర్ పరిశీలకుడిగా రాజ్యసభ ఎంపి ముకుల్ వాస్నిక్‌ను పార్టీ నియమించగా, మేఘాలయలో ఎన్నికల పరిశీలకులుగా కేరళకు చెందిన పార్టీ ఎంపి బెన్నీ మెహ్‌నాన్, మాజీ ఎంపి జెడి శీలంను నియమించింది. అలాగే ఇద్దరు ఎంపిలను నాగాలాండ్ రాష్ట్రానికి పరిశీలకులుగా గోవామాజీ ముఖ్యమంత్రి ఫ్రాన్సిస్కో సర్దిన్హా, కె.జయకుమార్ నియమించగా, త్రిపుర అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ ఎంపి అబ్దుల్ ఖలేఖా, కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ శాఖకు చెందిన నాయకుడు అర్విందర్‌సింగ్ లవ్లీలను పరిశీలకులుగా నియమించింది. వచ్చే యేడాది మొదట్లో ఈ మూడు ఈశాన్య రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయని, ఆయా రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ కృతనిశ్చయంతో ఉన్నది.



## పంజాబ్ సరిహద్దుల్లో పాక్‌డ్రోన్ కూల్చివేత

**అమృత్‌సర్, డిసెంబరు 26:** పంజాబ్ సరిహద్దుల్లో పాకిస్థాన్‌నుంచి వచ్చిన డ్రోన్‌ను భద్రతా బలగాలు కూల్చివేసాయి. మానవరహిత ఈ వాహనం రావడాన్ని గుర్తించిన భద్రతా బలగాలు వెంటనే కాల్పులుజరిపి కూల్చివేసారు. పంజాబ్ పాకిస్థాన్‌లమధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల్లోకి ఇటీవలికాలంలో స్మగ్లింగ్ భారీ ఎత్తున పెరుగుతున్న సంగతి తెలిసిందే. అలాగే ఉగ్రవాదులు భారత్‌లో ఉగ్రపేరేపిత చర్యలకోసం తరచూ ఆయుధాలు, డ్రగ్స్‌ను కూడా జారవిడుస్తుండటం వారి చర్యలను ఎప్పటికప్పుడు భద్రతా దళాలు ప్రత్యేకించి బిఎస్ఎఫ్ సిబ్బంది కట్టడిచేయడం జరుగుతోంది. ముందురోజురాత్రి 7.40గంటలకు ఈ వాహనాన్ని గుర్తించిన సిబ్బంది వెంటనే కాల్పులుజరిపి కూల్చివేసారు. అమృత్‌సర్ సమీపంలోని రాజాతల్‌గ్రామం పరిధిలో ఈ క్వాడ్‌కాప్టర్‌ను పట్టుకున్నారు. సరిహద్దుకంచెకు సమీపంలోని ఒక పొలంనుంచి స్వాధీనంచేసుకున్నారు. గతవారంలోనే పంజాబ్ సరిహద్దుల్లో కనీసం మూడు పాకిస్థానీ డ్రోన్లను భద్రతా బలగాలు కూల్చివేసాయి.

# సంకుచిత ధోరణులు వీడాలి

**గురుగోబింద్‌సింగ్ సాహసాలు స్ఫూర్తిదాయకం**

**వీర్‌బల్ దివస్‌లో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** సంకుచితతత్వం, ధోరణులనుంచి బయటపడాలని, కాలమానంతో పరుగులు తీస్తూ దేశాన్ని కొత్త విజయశిఖరాలవైపు తీసుకువెళ్లాలని ప్రధానిమోడీ విజ్ఞప్తి చేసారు. దేశం ఇపుడు అమృత్‌కాల్‌లో కొనసాగుతోందని, ఇందుకు అనుగుణంగా అన్నివర్గాల ప్రజలు ఉన్నతశిఖరాలకు చేరుకునేదిశగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. వీర్‌బల్ దివస్ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ మాట్లాడుతూ ఒకవైపు ఉగ్రవాదం, మరోవైపు ఆధ్యాత్మికత, ఒకవైపు మతపరమైన హింస, మరోవైపు ఉదారవాదం, ఓవైపు లక్షలాది బలగాలు ఉన్నా మరోవైపు సహసాంతో చలించని వీర్‌షాహిబ్‌జాదేలున్నారని మోడీ పేర్కొన్నారు. వీర్‌బల్ దివస్ సందర్భంగా మతవిశ్వాసాన్ని కాపాడుతూ తమ ప్రాణాలను అర్పించిన గురుగోవింద్‌సింగ్ కుమారులు జోరావర్‌సింగ్; ఫతేసింగ్‌లకు ఆయన సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మోడీ మాట్లాడుతూ దేశం ప్రస్తుతం అమృతకాల్‌లో నడుస్తోందని దేశ ప్రజలంతా అభివృద్ధివైపు ముందుకు సాగాలని మోడకోరారు. ముఘల్‌చక్రవర్తులకాలంలో ఔరంగజేబు ఆతని ప్రజలు కత్తి ఆధారంగా గురుగోవింద్‌సింగ్ పిల్లలను మతం మార్చాలని చూసారని, అందుకే ఆతడు ఇద్దరు అమాయక పిల్లలను చంపాలనినిర్ణయించుకున్నాడని మోడీ వెల్లడించారు. ఔరంగజేబు భీభత్సానికి వ్యతిరేకంగా భారత్ దేశాన్ని మార్చాలనే గోవింద్ సింగ్‌ప్రణాళికలు ఆనాడు ఎంత సంక్లిష్టపరిస్థితులను ఎదుర్కొన్నారో దోహదం చేస్తాయన్నారు. ఇలాంటి పరిణామాలకే ఆనాడు గోవింగ్‌సింగ్ పర్వతంలా నిలిచారని ప్రశంసించారు. జనవరి తొమ్మిదిన గురుగోవింద్‌సింగ్ ఝయంతి సందర్భంగా డిసెంబరు 26న వీర్‌బల్‌దివస్‌గా పాటిస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. చరిత్రపేరుతోప్రజల్లో న్యూనతాభావాన్ని పెంపొందించే సంస్కరణలు ఇపుడు బోధిస్తున్నారని, వీటికివ్యతిరేకంగా అమృత్‌కాల్‌లో ముం దుకుసాగాలని, భవిష్యత్తులో భారత్‌ను విజయపథంలోకి తీసుకెళ్లాలని ప్రధాని అన్నారు. పంజాబ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు హాజరైన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పఠించిన షాబాద్ కీర్తనను ప్రధాని మోడీ ఆలకించారు.



## సెర్బియాలో అమ్మోనియా లీక్

**51 మందిపై ప్రభావం**

**బెల్‌గ్రేడ్, డిసెంబరు 26:** సెర్బియాలోని ఆగ్నేయ ప్రాంతంలో అమ్మోనియాను తీసుకువెళుతున్న గూడ్స్‌రైలు పట్టాలు తప్పడంతో ఈ లీక్‌వల్ల 51 మంది విషవాయువులు పీల్చి ఆసుపత్రులకు చేరారు. సెర్బియాలోని పిరాట్‌నగర మేయర్ వ్లాడాన్ వాసిక్ మాట్లాడుతూ అమ్మోనియా లీక్‌వల్ల 51 మంది విష యవాయువులు పీల్చి అస్వస్తులైనట్లు తెలిపారు. సమీపంలోనే ఉన్న నిస్ నగరానికి ఏడుగురు క్షతగాత్రులను తీసుకువెళ్లారు. ముందురోజు సాయం త్రం ఈ రైలు పట్టాలు తప్పింది. అమ్మోనియా లీక్‌కావడంతో భారీ ఎత్తున గ్యాస్ వాతావరణంలోకి ప్రవేశించిందని అంతర్గత మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఆగ్నేయప్రాంతంలో సుమారు 60 వేల మందికి ఈ లీక్ ప్రభావం ఉటుందని వారందరినీ ఇళ్లలోనే ఉండాలని హెచ్చరించినట్లు తెలిపారు. పొరుగుననే ఉన్న బల్గేరియానుంచి 20 బోగీలున్న రవాణా రైలు విషపూరిత ప్రమాదకర రసాయనాలను కూడా రవాణాచేస్తోంది. అయితే ఈ పట్టాలు తప్పినసంఘటనలో ఇప్పటివరకూ ఎలాంటిప్రాణహాని లేదని అధికారులు ప్రకటించారు.

## బిజెపిలో ప్రకంపనలు సృష్టిస్తున్న రాహుల్ ప్రసంగాలు

**తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్**



**చెన్నై, డిసెంబరు 26:** కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై ప్రశంసల వర్షం కురిపించారు తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్. భారత్ జోడో యాత్రలో రాహుల్ స్పీచ్‌లు చూసి కొందరు భయంతో వణికిపోతున్నారని అన్నారు. ఆయన ప్రసంగాలు చూస్తుంటే జవహర్‌లాల్ నెహ్రూ గుర్తుకు వస్తున్నారని కొనియాడారు. నెహ్రూ,గాంధీల వారసలు మాట్లాడుతుంటే గాడ్సే భక్తులకు మండుతోందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ తన స్పీచ్‌లలో ఎన్నికలపరమైన రాజకీయాల గురించి, సిద్ధాంతపరమైన రాజకీయాల గురించి ప్రస్తావిస్తున్నారనని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ ప్రసంగాలు చూసి కొన్ని పార్టీలు భయడపతున్నాయన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ నిజమైన ప్రజాస్వామ్యవాది అని స్టాలిన్ అన్నారు. కానీ ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని విస్మరిస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ సంస్థలను అమ్మేస్తోందని, పార్లమెంటులో ప్రతిపక్షాలు మాట్లాడటానికి కూడా అనుమతించకుండా గొంతు నొక్కుతోందని మండిపడ్డారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే భారత్, చైనా బలగాల ఘర్షణ విషయంపై చర్చ జరపాలని ప్రతి పక్షాలు పట్టుబట్టగా బిజెపి నిరాకరించింది. సభ్యులుసభలో ఆందోలనలు చేయడంతో రోజూ వాయిదాల పర్వాన్నే కొనసాగించింది. ఈ నేపథ్యంలోనే శీతాకాలసమావేశాలను ఆరురోజులు ముందుగానే ముగించింది.

## రోడ్ల దుస్థితిపై చెప్పుల్లేకుండా మంత్రినిరసన

**కేంద్ర మంత్రి సమక్షంలో చివరకు చెప్పులు ధరించిన ఎంపి మంత్రి**


**భోపాల్,డిసెంబరు 26:** మధ్యప్రదేశ్‌లో తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని నిరసన వెళ్లగక్కిన రాష్ట్ర మంత్రి ప్రద్యుమాన్‌సింగ్ రోడ్లు మెరుగుపడేంతవరకూ చెప్పులు ధరించేదిలేదని నిరసన కొనసాగించారు. పర్యటించిన ప్రతిసారి తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని ప్రజల నుంచి లెక్కలేనన్ని ఫిర్యాదులు అందుతున్నాయని, తన నియోజకవర్గంలో రోడ్లు మెరుగయ్యేంతవరకూ చెప్పులు ధరించనని ప్రకటించారు. గత అక్టోబరు 20న ప్రద్యుమాన్‌సింగ్ తన నియోజకవర్గం పర్యటనలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని గుర్తించారు. రోడ్లదుస్థితిపై ప్రజలనుంచి కూడా భారీగానే ఫిర్యాదులు అందాయి. వాటిని మరమ్మతుచేయిస్తానని ఇచ్చిన హామీకి అనుగుణంగానే మరమ్మతులు పూర్తిచేసారు. నిధులిచ్చిన ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్యసింధియా, నరేంద్రసింగ్ తోమర్‌లకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈక్రమంలో గ్వాలియర్‌పర్యటనకు వచ్చిన జ్యోతిరాదిత్య ఆమంత్రిని బుజ్జగించి సర్దిచెప్పి తన సమక్షంలోనే చెప్పులు ధరించేలా చేసారు.

## మారియట్ హోటల్‌కు ఎవ్వరూ వెళ్లవద్దు: అమెరికా,బ్రిటన్‌పౌరులకు హెచ్చరికలు




**ఇస్లామాబాద్, డిసెంబరు 26:** పాక్ రాజధానినగరంలో ఉన్న మారియట్ హోటల్‌పై ఉగ్రదాడి జరిగే అవకావాలు ఎక్కువ ఉన్నాయని చెపుతూ ఎవ్వరూ కూడా ఆ ప్రాంతంలోనికి వెళ్లవద్దని అమెరికా హెచ్చరికలుజారీచేసింది. బ్రిటన్, అమెరికాలకు చెందిన పౌరులు ఈ హోటల్‌లోమకాం చేయడం లేదా సందర్శించడం వంటివి చేయవద్దని హెచ్చరిం చింది. ఇస్లామాబాద్‌లోని అమెరికా దౌత్యకార్యాలయం ఈమేరకు హెచ్చరికలుజారీచేసింది. నిషేధిత పిటిటి ఉగ్రవాదసంస్థ దాడులుచేసే అవకాశం ఉందని అందువల్ల ఈ హోటల్ పరిసరాల్లోకి కూడా వెళ్లవద్దని సూచించింది. అలాగే హోటల్‌లో ఉన్న అమెరికన్లు కూడా ఎవ్వరూ బయటికి వెళ్లవద్దని అప్రమత్తంచేసింది. అమెరికా ఎంబసీ సిబ్బందికూడా ఎవ్వరూ మారియట్ హోటల్‌ఖువెళ్లవద్దని నిఘా వర్గాల హెచ్చరికలమేరకు హోటల్‌పై మరోసారి దాడులుచేసే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అత్యవసరం కాని, అనధికారిక పర్యటనలు కూడా ఈ హాలిడే సీజన్‌లో పాకిస్థాన్‌కు వెళ్లవద్దనికూడా సూచించింది. గుర్తింపుకార్డులు తీసుకెళ్లాలని, భద్రతా విభాగం విజ్ఞప్తులు పూర్తిగా పాటించాలనిసూచించింది. అమెరికా, బ్రిటన్ దౌత్యకార్యాలయాల సిబ్బంది విడిగా పాటించాల్సిందేనని హెచ్చరించింది. పాక్‌లో ఇపుడు అమెరికా,బ్రిటన్‌పైరుల కిడ్నాప్, దాడులు మతపరమైన హింసకు దారితీసే అవకాశం ఉందని దేశవ్యాప్తంగా ఈ దాడులకు ప్లాన్‌చేస్తున్నట్లు సమాచారం ఉందని హెచ్చరించింది. ఇస్లామాబాద్, రావల్పిండి, లాహోర్, కరాచిల్లో విదేశీయులు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేకించి అమెరికా, బ్రిటన్ పర్యాటకులనే టార్గెట్‌చేసే ప్రమాదం ఉందని తెలిపింది. క్రిస్మస్ కావడం ఈ పండుగ దినాల్లో మారియట్ హోటల్‌ను టార్గెట్‌చేయవచ్చని అమెరికా ప్రభుత్వం భావిస్తోంది. అందువల్లనే ఈ ప్రాంతానికి వెళ్ల వద్దని బ్రిటన్‌పౌరులు కూడా ఈ సూచనలు పాటించాలని సూచించింది. పాక్‌లో నిషేధిత పిటిటి ఉగ్రవాద సంస్థ ఆత్మాహుతి దాడులు, బాంబుదాడులకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే.

## వివాదాస్పద ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలి



**మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాక్రే**

**నాగ్‌పూర్, డిసెంబర్ 26:** కర్నాటక, మహారాష్ట్ర సరిహద్దులోని వివాదాస్పద ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని మహారాష్ట్ర మజీ సిఎం ఉద్ధవ్‌థాక్రే డిమాండ్ చేశారు. సోమవారం మహారాష్ట్ర శాసనమండలిలో మాట్లాడ్తూ ఈ డిమాండ్ చేశారు. ఇది కేవలం భాష, సరిహద్దు వివాదం మాత్రమే కాదని, మానవత్వానికి సంబంధించిన అంశమని ఆయన అన్నారు. కర్నాటక సరిహద్దున మరాఠీ మాట్లాడేవారు ఎన్నో తరాలుగా నివసిస్తు న్నారని, వారి భాష ,జీవన విధానం మరాటీయేనని ఉద్ధవ్ అన్నారు. ఈ అంశం సుప్రీంకోర్టులో ఉన్నందున కర్నాటక ఆక్రమిత మహారాష్ట్ర ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. శాశ్వత పరిష్కారం లభించే వరకూ కేంద్రం గార్డియన్‌గా వ్యవహరించాలని ఉద్ధవ్ కోరారు. ఈ వివాదంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఇప్పటివరకు ఒక్క ప్రకటనా చేయలేదని ఉద్ధవ్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టంచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్నాటకతో సరిహద్దు వివాదంపై మహారాష్ట్ర అసెంబ్లీ, శాసనమండలిలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడీ చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఈ అంశంపై కర్ణా టక అసెంబ్లీ తీర్మానం చేసిందని, మహారాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చేయలేకపోతోందని ఎన్‌సిపి నేత అజిత్ పవార్ ప్రశ్నించారు. కర్నాటక ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు మహారాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయన్నారు..

## దాడులు ప్రతిఘటించేందుకు ఇంట్లో కత్తులు సిద్ధంచేసుకోండి



**బిజెపి ఎంపి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్**

**శివమొగ్గ, డిసెంబరు 26:** హిందువులపై జరిగే దాడులకు రక్షణగా సిద్ధంగా ఉండాలని బిజెపి ఎంపి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. హిందూ కార్యకర్తలను హత్యలుచేయడంపై ఆమె తీవ్రస్థాయిలో స్పందించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ స్థానంనుంచి ఎంపిగా ఎన్నికైన ఆమె మాట్లాడుతూ హిం దూత్వవాదులు కనీసం వారిఇళ్లల్లో పదునైన కత్తులు సిద్ధంగా ఉంచుకో వాలని, ప్రతి ఒక్కరు ఆత్మరక్షణ చేసుకోవాల్సిందేనని పేర్కొన్నారు. జీహాద్‌పేరిట ఇపుడు లవ్‌జీహాద్ పెచ్చుమీరుతోందని, మనం కూడా దేవుణ్ణి ఆరాధిస్తామని ఒకసన్యాసి నిరంతరం తాను దేవుడిని ఆరాధిస్తూనే ఉంటాడని ఆమె వెల్లడించింది. లవ్‌జీహాద్‌కు పాల్పడేవారికి అదేరీతిలో జవాబు చెప్పాలని, మీ బాలికలను రక్షించుకోవాలని, సరైన విలువలు వారికి బోధించాలని సూచించారు. హర్షలాంటి హిందూత్వవాదులను శివమొగ్గలో హత్యచేయడంపై ఆమె స్పందిస్తూ హిందూత్వవాదులు ఇకపై తమ ఇళ్లల్లో ఆత్మరక్షణకోసం పదునైన కత్తులు సిద్ధంచేసుకోవాలని సూచించారు. కనీసం కూరగాయలు కోసే కత్తులైనా సిద్ధంగా ఉంచుకోవాలని ఎప్పుడు ఏపరిస్థితులు ఉత్పన్నం అవుతాయో తెలియదని, ప్రతి ఒక్కరికి ఆత్మరక్షణహక్కులు న్నాయని ఆమె వెల్లడించారు. మీ ఇళ్లల్లో దేవుళ్లకు పూజలు చేయాలని, ధర్మ, శాస్త్రాలగురించి మీపిల్లలకు బోధించాలని దీనితో మనపిల్లలు మన సంస్కృతి విలువలు తెలుసుకుంటారని ఆమె పేర్కొన్నారు. పిల్లల్ని మిషనరీ సంస్థల్లో చదివించవద్దని, అలాచేస్తే తల్లితండ్రులను అవసానదశలో వృద్ధాశ్రమాలకు పంపిస్తారని, స్వార్థం పెరిగిపోతుందని వ్యాఖ్యలు చేసారు.

## బీహార్‌లో నలుగురు విదేశీయులకు కరోనా

**పాట్నా,డిసెంబర్ 26:** బీహార్‌లో నలుగురు విదేశీయులకు కరోనా సోకినట్లు తేలింది. గయ విమానాశ్రయంలో నిర్వహించిన ఆర్‌టిపిసిఆర్ పరీక్షల్లో వారికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. బౌద్ధ గురువు దలైలామా నెలరోజులపాటు బోధ్‌గయలో ఉండనుండటంతో ఆయణ్ని కలిసేందుకు విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆ ప్రాంతానికి వస్తున్నారు. ఈ క్రమంలో ఆ రాష్ట్ర వైద్యశాఖ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. గయ ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్ లాంటి కీలకప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఆదివారం జలుబు, దగ్గుతో బాధపడుతున్న 33మందిని పరీక్షించగా నలుగురికి పాజిటివ్ తేలింది.వారు ఇంగ్లాండ్, మయన్మార్ వాసులనిప్రాథమికసమాచారం.అందులో ముగ్గురిని గయలో ఐసోలేషన్‌లో ఉంచారు. మరో వ్యక్తిఢిల్లీకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. దాంతో, ఆ రాష్ట్ర అధికారులు అప్రమ త్తమయ్యారు.

## చైనా నుంచి బెంగళూరు వచ్చిన వ్యక్తికి కరోనా..

**బెంగళూర్, డిసెంబర్ 26:**ఆదివారం చైనా నుంచి బెంగళూర్‌లోని కెంపెగౌడ విమానాశ్ర యానికి చేరుకున్న వ్యక్తికి కరోనా పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆ వ్యక్తిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ఐసోలేషన్‌లో ఉంచినట్లు వైద్యాధికా రులు తెలిపారు. బాధితుని కొవిడ్ నమూనాను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపారు. చైనాలో కరోనా విజృంభిస్తున్న విషయం తెలిసిందే. దాంతో, అక్కడి నుంచిభారత్‌కు వచ్చినవారిలో ఎవరికైనా పాజిటివ్ తేలితే, వైరస్ ఏవేరియంట్‌దో గుర్తించేం దుకు జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపిస్తున్నారు. చైనా ప్రభావంతో ఇప్పటికే బ్రెజిల్, అమెరికా, జపాన్, దక్షిణకొరియాల్లో కరోనాకేసులుపెరుగుతున్నాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 194, మృతులు జీరో

**దేశంలో మొత్తం బాధితులు 4,46,77,302**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 194 కేసులు నమోదయ్యాయి. మృతి లేదు. ఇప్ప టివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,77,302కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,43,179 మంది కోలుకోగా 3428మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,695కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,36,511కిచేరగా, 79,87,948మంది వరకు కోలుకున్నారు. 1,48,415 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,28,053కి చేరింది. అందులో 67,55,106మంది కోలుకున్నారు. 71,550 మందిమరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,798కి చేరింది. అందులో 40,30,270 మంది కోలుకున్నారు. 40,307 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,358కి చేరింది.అందులో 35,56.262 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## 66.19 కోట్లకు పెరిగిన ప్రపంచదేశాల వైరస్ బాధితులు

**66.86 లక్షలకు చేరిన మరణాలు**



**జెనీవా, డిసెంబరు 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూపోతున్నాయి. రోజురోజుకూ చిన్నదేశాల్లో మరింతగా కలవరం పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి 66.19 కోట్లమందికికరోనాసోకి 66.86 లక్షలమంది చనిపోయారు. మరో 38,699 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.44 కోట్లకుపగ్గైఆ నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.24 కోట్లమందికికరోనాసోకి 19.78 లక్షలమంది చనిపోయారు. మరో 7867 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 23.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.86 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.10 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 15.76 లక్షలమందిచనిపోయారు. మరో 9240 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.82 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.55 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.09 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 19.30 కోట్లకుపైగా నమో దుకాగా మరో 1.10 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తు న్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.65 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.40 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.40 కోట్లకుపైగా నమో దుకాగా మరో 12.15 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితు లుంటే వారిలో 2,58,322 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్ల కుపైగా నమోదయ్యాయి.మరో 4.44,110మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం1.35 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 23,196 మందిచనిపోయారు. రికవరీలు 1.32 కోట్లకు పైగా నమోదుకాగా మరో 3,30,887 మందిపరిస్థితి విషమంగా ఉంది.

# వైఎస్సార్సీ పాలనలో అడ్డూ, ఆపులేకుండా సాగుతున్న భూకబ్జాలు

## - దశాబ్దాలనుంచి రైతుల సాగులో ఉన్నభూమి దేవాదాయ భూముల జాబితాలో చేరడమేంటి?

**మంగళగిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** వైకాపా పాలనలో అడ్డూ ఆపులేకుండా భూకబ్జాలు సాగుతున్నాయని ఏపి తెదేపా అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దశాబ్దాలకు పైగా 250 మంది రైతులు సాగుచేసుకుంటున్న 260ఎకరాల భూమి జగన్‌రెడ్డి జమానాలోనే దేవాదాయ శాఖ పరిధిలోనికి ఎలా వెళుతుందని ఎద్దేవ చేశారు. వైసీపీ ప్రభుత్వ భూదోపిడికి యడ్లపాడు మండలం చంఘీజ్‌ఖాన్ పేట గ్రామరైతులు బలైపోయారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూ కబ్జాల్లో మునిగితేలుతున్న అధికార పార్టీనేతల ఆగడాలకు అడ్డు ఆపు లేకుండా పోతుందని విమర్శించారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు నిత్యం మూడు కబ్జాలు, ఆరుదోపిడిలతో జగన్‌రెడ్డి పాలన సాగుతుందని ఆరోపించారు. దశాబ్దాల నుంచి రైతుల సాగులో ఉన్న భూములు జగన్ ప్రభుత్వంలో దేవాదాయ శాఖ భూములుగా మారిన ఘటన ఆరోగ్యశాఖమంత్రి ఇలాఖాలో జరిగిందని విమర్శించారు. స్వాతంత్ర్యానికి పూర్వం 1946నుంచి యడ్లపాడు మండలం కొండవీడు గ్రామ శివారు, చంఘీజ్‌ఖాన్ పేటకు చెందిన రైతుల స్వాధీనంలో ఉనన 260ఎకరాలకు పైగా భూమి ఒక్క కలంపోటుతో రాత్రికిరాత్రి దేవాదాయశాఖ పరం కావడం గమనార్హం అన్నారు. రైతులకు ఇచ్చిన భూమి తిరిగి తమకు చెందాలని జమీందార్ వారసులు కొందరు కోర్టులను ఆశ్రయించినా వారికి నిరాశే ఎదురైందని తెలిపారు. రైతులు దావా ఐఎ 30/1961 నరసరావుపేట రెవన్యూ డివిజనల్ అధికారిపై వేయగా, ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం సదరు భూమి సాగు చేసుకుంటున్న రైతులకే చెందుతుందని చెప్పిందని న్యాయస్థానం తీర్పును అనుసరించి, తర్వాత సదరు భూములపై రైతుల పేర్లతో రైత్వారీ పట్టాలు కూడా నాటి అధికారులు మంజూరు చేశారని తెలిపారు. రైత్వారీ పట్టాలతోపాటు ఆర్ఎస్ఆర్‌నందు ఫామ్ 8, ఇనాం బి రిజిస్టర్లలోకూడా భూముల్ని రైతుల పేర్లతోనే నమోదుచేశారని చెప్పారు. ఆయా భూములపై కన్నేసిన స్థానిక వైసీపీ నేతలు కొందరు అధికారులతో చేతులు కలిపి,

కొట్టేయడానికి పథకం వేశారని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. తన నియోజకవర్గంలో జరుగుతున్న భూదోపిడి గురించి ఆరోగ్యశాఖ మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. దశాబ్దాల నుంచి భూములు సాగుచేసుకుంటూ, తమ కుటుంబాలను పోషించుకకుంటున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని అచ్చెన్నాయుడు వివరించారు.



## పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్, టిక్కెట్‌పై కేటాయించిన సమయానికి

# తిరుమలకు రావాలి

## -భక్తులకు సకల సౌకర్యాలు కల్పన దిశగా టిటిడి



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జనవరి 2వతేదీ నుంచి 11వరకు పదిరోజులపాటు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి దర్శన టిక్కెట్లు, టోకెన్‌లు కలిగిన భక్తులు నిర్ధేశిత రోజు, సమయానికి తిరుమలకు చేరుకోవాలని టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ కోరారు. ఎలాంటి టోకెన్ లేకున్నా దర్శనానికి అనుమతించడం జరగదన్నారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి భక్తులకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారిని జనవరి 1వతేదీ మధ్యాహ్నం ప్రారంభిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఇఒ తెలిపారు. తిరుపతిలో టోకెన్లు జారీచేసే తొమ్మిదికేంద్రాలను సోమవారం మధ్యాహ్నం ఇన్‌ఛార్జి ఇఒ సింఘాల్ తిరుపతి జెఇఒ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహాకిశోర్‌తో కలసి తిరుమల, తిరుపతిలో భక్తులకు కల్పించే సౌకర్యాలపై నిశితంగా గమనించారు. గతంలో సర్వదర్శనంలో వైకుంఠ ఏకాదశిరోజు భక్తులు అశేషసంఖ్యలో తిరుమలకు చేరుకోవడం, ఇబ్బందులు పడటం విదితమే. ఈ ఏడాది భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడంతోబాటు ముందుగానే వైకంఠ ద్వార దర్శనాలకు టిక్కెట్, టోకెన్లు జారీ చేయడం జరిగిందన్నారు. సమయానికి భక్తులు తిరుమలకు చేరుకుని ప్రశాంతంగా, సాఫీగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాలని కోరారు. జనవరి 2వ తేదీ నుంచి 11వరకు పదిరోజులు వైకుంఠ ద్వారాలు తెరచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించాలని నిర్ణయించారు.

ఇందులో సమయనిర్ధేశిత సర్వదర్శనం 50వేలు టిక్కెట్లు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 25వేలు, వెనుకబడిన ప్రాంతాల భక్తులు, విఐపిలకు కలిపి మరో 5వేల టిక్కెట్లు జారీచేయనున్నారు.

# కమాండ్ కంట్రోల్ చైర్మన్‌గా మహేందర్‌రెడ్డి!

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్ర సర్కారు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ స్టేట్ పోలీసు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చైర్మన్‌గా డిజిపి మహేందర్‌రెడ్డిని నియమించనున్నారు. మహేందర్‌రెడ్డి ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ చేయనుండడం తెలిసిందే. పదవీవిరమణ తరువాత ఆయనను ఈ పోస్టులో నియమించేందుకు సర్కారు నిర్ణయిం చినట్లుగా తెలిసింది. కమాండ్ కంట్రోల్ చైర్మన్‌గా ఆయన ఇదే అంతస్తులో ఏడవ ఫ్లోర్‌లో ఏర్పాటుకానున్న కార్యాలయంలో బాధ్యతలు చేబట్టనున్నట్లు సమాచారం. కాగా ఆయన ఆధీనంలో పోలీసు శాఖకు సంబంధించిన టెక్నా లజీ విభాగం, సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనిచేయనుందని సమాచారం.

# చిన్న కులాలకు న్యాయం చేస్తోన్న మోడీ ప్రభుత్వం

- ఎస్టీలకు రిజర్వేషన్ పెంపు పేరుతో మోసగిస్తున్న సిఎం కెసిఆర్
- పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం చిన్న కులాలకు న్యాయం చేస్తున్నదని, కానీ రాష్ట్రంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం ఎస్టీలకు రిజర్వేషన్ పెంపు విషయంలో మోసం చేస్తున్నాడని పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజ్యసభ సభ్యునిగా కొత్త అనుభూతి వచ్చిందన్నారు. ప్రతిపక్షాలు అంతరాయం పెట్టిన అర్థవంతమైన చర్చలు జరిగాయన్నారు. అసెంబ్లీతో పోలిస్తే పార్లమెంటు భేషజాలు లేకుండా అన్ని పార్టీల సభ్యులకు అవకాశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర పథకాల పేరు మార్పు, నిధుల మళ్లింపు విష యాలు కూడా ప్రస్తావించి అవకాశం వచ్చిందన్నారు. రాజ్యసభలో తెలంగాణ, అటు ఆంధ్రా గొంతుగా మారడం అదృష్టం అన్నారు.

విద్యుత్ డిస్కం సమస్యలు అన్నారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం అవ్వడం, హెచ్ఎంటి లాంటి భూములు అన్యాక్రాంత ప్రస్తావిం చాను. ఆవాస్ యోజన పథకాలు నిధులు మళ్లింపు అన్నారు. 15 ప్రశ్నలకు లిఖిత పూర్వకంగా సమాధానం వచ్చిందన్నారు. వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా, మాదాసి కురుమ ఎస్సీ హోదా అంశాలు అన్నారు. మోడి ప్రభుత్వం మాత్రం చిన్న కులాలకు న్యాయం చేస్తుందన్నారు. ఎస్టీలకు సిఎం కెసిఆర్ మోసం చేశారన్నారు. పనికి ఆహార పథకంలో పనులు కాంట్రాక్టర్లకు ఇచ్చి నిధుల దుర్వినియోగం చేయడాన్ని పార్లమెంటు సాక్షిగా చెప్పే అవకాశం వచ్చిందన్నారు. రైతులకు అత్యంత ద్రోహం చేస్తుంది కెసిఆర్ సర్కార్ అన్నారు. తెలంగాణలో ఫసల్ భీమా తెలంగాణలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. రైతులకు మేలు జరిగితే కెసిఆర్‌ని మరిచిపోతారన్నారు. ఆయుష్మాన్ భారత్‌ను అమలు చేయకపోవడంతో వేల కుటుంబాలు కరోనా సమయంలో నష్టపోయారన్నారు. బిజెపి, ప్రజల ఒత్తిడి మేరకు అమలు చేస్తున్నామని చెప్పినా సరైన గైడ్ లైన్స్ ఇవ్వలేదన్నారు. యూపిలో ఐదు సంవత్సరాలలో 50 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని, డబుల్ బెడ్ రూంలు ఎంత మందికి ఇచ్చారని ప్రశ్నించారు. కేంద్రం ఎస్సీ విద్యార్థులకు రూ.250కోట్ల స్కాలర్‌షిప్ ఇస్తే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా కెసిఆర్ దళిత విద్యార్థులకు అందకుండా చేశారన్నారు. గవర్నమెంట్ హాస్టల్‌లో ఫుడ్‌పెట్టక విషపూరితం చేసింది కెసిఆర్ సర్కార్ అన్నారు. రాంజీ గోండ్ మ్యూజియం కోసం రూ.15కోట్లు 2019లో ఇస్తే ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. సైనిక స్కూల్ కోసం వరంగల్‌లో స్థలం ఇవ్వకుండా ఆపేశారన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు కోసం తెలంగాణ నిధులు ఇవ్వక భూసేకరణ ఆగిపోతుందన్నారు. ఉపాధి నిధులు కేంద్రం ఇస్తే ఉపాధి, కూలీ అవకాశం ఇవ్వకుండా రూ.150 కోట్లు కాంట్రాక్టర్లకు దారి మళ్లించారన్నారు. దేశంలో పేదల కోసం ఉచిత బియ్యం మరో రెండేళ్లు కేంద్రం ఇస్తుందన్నారు. రాజకీయ, కుటుంబ లబ్ది పొంది తెలంగాణ ప్రజలకు కెసిఆర్ సర్కార్ ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. రాష్ట్రం వాటా ఇవ్వకపోగా కేంద్రం మీద నెపం నెడుతున్నారన్నారు. ఐదు లక్షల కోట్ల అప్పులు ఏం చేశారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేక అబాసు పాలైందన్నారు.



# టిటిడికి తమిళ భక్తురాలు ఆస్తి విరాళం

**తిరుమల,డిసెంబర్ 26ప్రభాత వార్త ప్రతినిధి:** తమిళనాడు తిరువళ్ళూరు జిల్లా పల్లిపట్టు తాలూకా కొడివలస గ్రామానికి చెందిన మహిళ భక్తురాలు 70లక్షలు రూపాయలు విలువైన ఆస్తిని టిటిడికి విరాళంగా అందజేశారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సోమవారం ఉదయం కొడివలస గ్రామానికి చెందిన రిటైర్డ్ నర్సు ఎన్‌కె నమోవతి కొత్తగా నిర్మించిన రెండు అంతస్థుల భవనాన్ని విరాళంగా ఇచ్చారు. సోమవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఎస్టేట్ అధికారి మల్లికార్జునకు ఇంటి పత్రాలు, తాళాలను అందజేశారు.

# ఐటి కారిడార్‌లో అదుపుతప్పిన టిప్పర్ బీభత్సం

## స్విగ్గీ డెలివరీ బాయ్ మృతి.. మరో ఐదుగురికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఐటి కారిడార్‌లో అర్థరాత్రి అదుపు తప్పిన ఓ టిప్పర్ విధ్వంసం సృష్టించింది. విప్రో చౌరస్తా వద్ద మితిమీరిన వేగంతో వచ్చిన టిప్పర్ అదుపుతప్పి సిగ్నల్ వద్ద ఆగిఉన్న మూడు కార్లు, మూడు ద్విచక్ర వాహనాల మీదకు దూసుకు వెళ్లింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహ నంపై ఉన్న ఓ స్విగ్గి డెలివరీ బాయ్ మృతి చెందగా, మరో ఐదుగురికి తీవ్రగాయాల య్యాయి. ఇందులో ముగ్గురి పరి స్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదంలో కార్లు, ద్విచక్రవాహనాలు నుజ్జునుజ్జ య్యాయి. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గచ్చిబౌలి త్రిపుల్‌ఐటి వైపు నుంచి ఐటి కారిడార్ విప్రో సర్కిల్‌వైపు ఆదివారం అర్థరాత్రి ఓ టిప్పర్ (టిఎస్15యుఎ 1569) లారీ బండరాళ్ల లోడుతో దూసుకువచ్చింది. ఖాజామెట్‌లో బండరాళ్లను లోడ్ చేసుకొని వట్టినాగుపల్లి క్రషర్‌కు వెళ్లే క్రమంలో త్రిపుల్‌ఐటి చౌరస్తా నుంచి ఐఎస్‌బి మీదుగా విప్రో చౌరస్తాకు వచ్చింది. బీహార్‌కు చెందిన డ్రైవర్ షేక్ ఖాసీం (38) మూడు రోజుల క్రితం నగరానికి వచ్చి క్రషర్‌లో టిప్పర్ డ్రైవర్‌గా పనిలో చేరాడు. కాగా మైక్రోసాఫ్ట్ దాటాక పూర్తి దిగుడుగా ఉన్న రహదారిని గుర్తించకుండా మితిమీరిన వేగంతో టిప్పర్‌ను నడిపాడు. విప్రో చౌరస్తా వద్ద రహదారి దిగుడుగా ఉండడంతో టిప్పర్ నియంత్రణ కోల్పోయాడు. అక్కడ రెడ్ సిగ్నల్ పడడంతో వేచి అక్కడ వేచి ఉన్న మూడు కార్లు, మూడు ద్విచక్రవాహనాలను ఢీకొట్టాడు. అయినా టిప్పర్ అదుపులోకి రాకపోగా, ఎదురుగా క్యూసిటీ నుంచి నానక్‌రాంగూడ వైపు వెళ్తున్న మరో టిప్పర్‌ను ఢీకొట్టి ఆగి పోయింది. ఈ తీవ్ర ప్రమాదంలో టిప్పర్ కిందపడి కార్లు, ద్విచక్రవాహనాలు నుజ్జునుజ్జ య్యాయి. ఓ ద్విచక్రవాహనం మీద ఉన్న స్విగ్గి డెలివరీ బాయ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. నాంపల్లికి చెందిన షేక్ నజీర్‌హుస్సేన్(30) 8 నెలలుగా స్విగ్గిలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి పిజ్జా డెలివరీ ఉండడంతో విప్రో జంక్షన్ వద్దకు వచ్చి రెడ్‌సిగ్నల్ పడడంతో వాహనాన్ని నిలిపి ఉంచగా, టిప్పర్ అదుపుతప్పి ఢీకొట్టడంతో మృతి చెందాడు. మరో ద్విచక్రవాహనం మీద ఉన్న ఎంజి ఐటిలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి రజాక్ తీవ్రంగా గాయపడ్డాడు. వీరి పక్కనే మరో ద్విచక్రవాహనం మీదున్న యూసుఫ్‌గూడకు చెందిన సురేంద్రదాస్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు.



షేక్ నజీర్‌హుస్సేన్(ఫైల్)

స్విగ్గిలో పనిచేస్తున్న సురేంద్రదాస్ స్నేహితుడిని వదిలిపెట్టేందుకు వచ్చి ప్రమాదానికి గురయ్యాడు. వీరితో టిప్పర్ డ్రైవర్ షేక్‌ఖాసీం పక్కన కూర్చున్న క్రషర్ సూపర్‌వైజర్ కలీం సైతం తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, ఈ ఘటనలో కార్లు తీవ్రంగా దెబ్బతిన్నా, అందులోని వారికి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని గాయపడిన వారిని పలు ఆసుపత్రులకు తరలించారు. నజీర్ హుస్సేన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలిం చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బిఆర్ఎస్ జడ్పీటిసి దారుణహత్య

## హత్య వెనుక పలు అనుమానాలు

## 24 గంటల్లో పూర్తి వివరాలు వెల్లడిస్తాం : పోలీస్ కమిషనర్ శ్వేత

**చేర్యాల, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండలంలోని గుర్జకుంట గ్రామానికి చెందిన శెట్టె మల్లేశం (43) చేర్యాల మండలం జడ్పీటీసిని ఉదయం గుర్తుతెలియని దుండగులు దాడిచేసి హతమార్చారు. పోలీస్ కమిషనర్ ఎస్ శ్వేత, ఎసిపి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. తన గ్రామం గుర్జకుంట నుండి జనగామ- సిద్దిపేట హైవేరోడ్డు వరకు రోజు మా దిరిగానే సోమవారం ఉదయం వాకింగ్ చేస్తున్న క్రమంలో గుర్తుతెలి యని దుండగులు తనపై దాడి చేయ డంతో తీవ్రగాయాలతో పడిపోగా విష యం తెలుసుకున్న కుటుంబసభ్యులు 108 ద్వారా సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయాలు తగలడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడని తెలిపారు. ఈ కేసులో ప్రత్యేకటీంను ఏర్పాటుచేసి పరిశోధన ప్రారంభించడం జరిగిందని 24 గంటలలోపు నిందితులను పట్టుకుని హత్యకు గల కారణాలను ఛేదించి వివరాలు తెలియజేస్తామని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇదిలా ఉండగా ఊర్లో జరపాల్సిన పెద్ద పండగపై ఇరు వర్గాల ఘర్షణే అందులో ఏడుగురి ప్రమేయం ఉందని అందుకే ఇంతటి సంఘటనకు ఒడిగట్టారని, మరికొందరు ఊర్లో భూతగాదాలు ఉన్నాయని దాంట్లో తాను జోక్యం చేసుకున్నాడని మరికొందరు ఆరోపిస్తున్నారు. పోలీసుల ముందు ఒక వ్యక్తి మాత్రం తానే స్వయంగా దాడిచేసి లొంగిపోయినట్లు విశ్వసనీయ సమాచారం.

### తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి హరీశ్‌రావు



స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేర్యాల మండల జడ్పీటీసి శెట్టె మల్లేశం మృతి పట్ల మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేవారు. నిత్యం ప్రజాసేవలో ఉండే మంచి నాయకుడు మల్లేశం అని ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తంచేసి, కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘటనపై పూర్తి విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీస్ కమిషనర్‌కు తెలియజేశారు. ఆదివారం తన స్నేహితులతో పూర్వ విద్యార్థుల సమ్మే ళనంలో పాల్గొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని అనందంగా గడిపిన ఆయన సోమవారం ఉదయం మరణించాడనే వార్తతో పలువురు స్నేహితులు ఆయన మృతి పట్ల కన్నీరు మున్నీరయ్యారు.

### నలుగురు ఎమ్మెల్యేల ఫాంహౌజ్ కేసు విచారణ

# హైకోర్టు ధర్మాసనం సిబిఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నాం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నలుగురు ఎమ్మెల్యేల ఫాంహౌజ్ కేసుల విచారణకు హైకోర్టు ధర్మాసనం సిబిఐకి అప్పగిండాన్ని స్వాగతిస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ కేసులో వాస్తవాలన్ని బయటకు రావాలని బిజెపి కోరుకుంటుందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాస్తవాలను దాచి పెట్టి అసత్య ప్రచారంతో బిజపి బదనాం చేసే కుట్రకు తెరదీసిందన్నారు. ఫాంహౌజ్ కేసులో కర్త, కర్మ, క్రీయ ముమ్మాటికి ముఖ్యమంత్రి కెసిఆర్, కథ, స్క్రీన్ ప్లే, డైరక్షన్‌కు ప్రగతిభవన్ అడ్డాగా మారిందన్నారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించేందుకు కెసిఆర్ ప్రభుత్వం ఆడుతున్న డ్రామాపై ప్రజల్లో చర్చ జరుగుతుందన్నారు. నేరస్తులను కాపాడటానికి సిట్ విచారణ సాగుతున్నట్లుగా కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇప్పటి వరకు అనేక కేసులపై సిట్ విచారణ జరిపినా కనీసం కొండను తవ్వి ఎలుకనుకూడా పట్టలేకపోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు. అభివృద్ధి గురించి మాట్లాడే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రికి లేదన్నారు. లిక్కర్, డ్రగ్స్, అవినీతి కేసుల్లో నిండా కూరుకుపోయిన తన కుటుంబాన్ని కాపాడుకునేందుకు ప్రజల దృష్టిని మళ్లించడానికి కెసిఆర్ అల్లి కట్టుకథ ఫాంహౌజ్ కేసు అన్నారు. ఫాంహౌజ్ కేసులో దోషులెవరో గుర్తించడానికి సిబిఐ విచారణ అవసరమని ప్రజలు కోరుతున్నారన్నారు. సిబిఐ విచారణతో వాస్తవాలన్నీ వెలుగులోకి వస్తాయని బిజెపి భావిస్తుందన్నారు.

# నాకు న్యాయం చేయండి

## రాష్ట్రపతికి పుల్లారెడ్డి స్వీట్స్ యజమాని కోడలు ప్రజ్ఞారెడ్డి లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** "దయచేసి నాకు.. నా కూతురికి న్యాయం చేయండి" అని కోరుతూ పుల్లారెడ్డి స్వీట్స్ యజమాని జి.రాఘవరెడ్డి కోడలు ప్రజ్ఞారెడ్డి రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు లేఖ రాశారు. శీతాకాల విడిది కోసం రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతి ముర్ము ఈ నెల 29న నారాయణమ్మ కాలేజీని సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రజ్ఞారెడ్డి రాసిన లేఖ సంచలనంగా మారింది. నారాయణమ్మ కాలేజీని నిర్వహిస్తున్న జి.రాఘవరెడ్డి ఆయన భార్య భారతిరెడ్డి వారి కుమార్తె శ్రీవిద్యరెడ్డి రెండేళ్లుగా తనని, తన కూతురుని వేధిస్తున్నారని ప్రజ్ఞారెడ్డి రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. తనను, తన కూతురిని చంపేందుకు యత్నించారని.. వరకట్నం కోసం తనని హించించారని ఆవేదన చెందారు. తనను, తన 8 ఏళ్ల కూతురుని ఇంటి నుంచి బయటకు రాకుండా రాత్రికిరాత్రే గదిబయట గోడ కట్టారని ఆరోపించారు. ఇవన్నీ నేను చేస్తున్న ఆరోపణలు కాదు, మీడియాలో అందరూ చూశారని పేర్కొన్నారు. కోర్టు కూడా వారిపై ఆగ్రహం వ్యక్తంచేసి గది బయట గోడ కూల్చివేయమని ఆదేశించిందని దీంతో అధికారులు వచ్చి ఆ గోడను తొలగించారని లేఖలో పేర్కొన్నారు. అలాగే తనకు, తన కూతురు న్యాయమైన హక్కులను కాలరాస్తూ బెదిరిస్తున్నారని, అత్త భారతిరెడ్డిపై ఇప్పటికే హైదరాబాద్‌లో భూకబ్జా కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఒక మహిళగా మీరు నా బాధ అర్థం చేసుకుని న్యాయం చేస్తారని ఎదురుచూస్తున్నానని లేఖలో పేర్కొన్నారు.

# బిజెపి కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దు: ఎంపి బండి సంజయ్

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** బిజెపి కార్యకర్త సహనాన్ని చేతగానితనంగా భావించవద్దని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ అన్నారు. సెల్ ఎన్నికల ఫలితాల్లో అధికార పార్టీ అక్రమాలపై ప్రశ్నించిన సిరిసిల్ల బిజెపి నాయకులపై పోలీసులు లాఠీచార్జ చేయడాన్ని ఖండించారు. ఆందోళన చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేశ్, ఎంపిపి బండ మల్లేశం, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యారం వెంకటేష్‌తో సహా పలువురు అదుపులోకి తీసుకుని పోలీసు వాహనాల్లో తరలించడం దారుణం అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ, పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. సెస్ ఫలితాల్లో అధికార పార్టీ అక్రమాలను ప్రశ్నిస్తే లాఠీచార్జ్ చేసి అరెస్టు చేస్తారా? అన్నారు. తక్షణమే భేషతరుగా బిజెపి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోలీసులు, ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు.

## యువతి ప్రాణాలను నిలిపిన పర్సు!

బస్సులో పర్సు మరిచిపోయిన ప్రయాణికురాలు

సకాలంలో స్పందించిన కండక్టర్‌కు

ఆర్టీసి ఎండి సజ్జనార్ అభినందన

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ప్రాంతం.. ఓ యువతి ఆర్టీసి బస్సు ఎక్కి సికింద్రాబాద్ జెబిఎస్‌లో దిగింది. ప్రయాణికులందరూ దిగిపోయాక.. బస్సులో ఓ పర్సు ఉండటాన్ని కండక్టర్ రవీందర్ గమనించారు. అది ఎవరిదో తెలుసుకోవడానికి పర్సును తెరిచి చూస్తే... అందులో రూ.403తో ఒలేఖ దొరికింది. తనకు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని ..అందుకే చనిపోవాలను కుంటున్నానని ఆ లేఖలో రాసి ఉంది. దీంతో ఆ కండక్టర్.. యువతి పర్సులో ఆధార్‌కార్డు ఉండటంతో వెంటనే యువతి విషయాన్ని ఆయన ట్విటర్ ద్వారా ఆర్టీసి ఎండీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లారు. సుసైడ్ లేఖ, ఆధార్‌కార్డు పోటోలను షేర్ చేశారు. దీంతో ఎండీ తక్షణం స్పందించి.. ఆ యువతిని గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆర్టీసి ఎస్పై దయానంద్ మారేడ్‌పల్లి పోలీసుల సహాయంతో ఎట్టకేలకు ఆమెను గుర్తించి కుటుంబికులకు అప్పగించారు. ఈ సందర్భంగా సకాలంలో స్పందించి యువతి ప్రాణాలను కాపాడిన సిబ్బందితోపాటు కండక్టర్ రవీందర్‌ను చైర్మన్ బాజిరెడ్డిగోవర్ధన్, ఎండి సజ్జనార్ అభినందిస్తూ ట్వీట్ చేశారు.

## పెద్దల కమీషన్ల కోసమే తప్ప పథకాలలో చిత్తశుద్ధిలేదు



పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రైతులకు 24గంటల కరెంటు 15 గంటలు అయిందని, పెద్ద కమీషన్ల కోసమే తప్ప పథకాలలో చిత్తశుద్ధి లేని ఫలితం ఇది అని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. భగీరథ కార్మికులకు జీతాలు ఇవ్వలేక కుంటుపడు తుందన్నారు. కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలన దుష్ఫలితాలు ఒక్కొక్కటిగా బట్ట బయలు అవుతున్నాయని అన్నారు. ఈమేరకు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు.

## మళ్లీ పాల ధర పెంచిన మదర్ డెయిరీ

నేటి నుండి రూ.2 పెంపు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాల ధరను లీటరుకు 2 రూపాయల చొప్పున పెంచాలని మదర్ డెయిరీ నిర్ణయించింది. ఈ పెంచిన ధరలు మంగళవారం నుండి అమల్లోకి రానున్నాయి. ప్రముఖ పాల సరఫరాదారుల్లో ఒకటైన మదర్ డెయిరీ ఈ ఏడాది పాల ధరలను పెంచడం ఇది ఐదోసారి. మదర్ డెయిరీ ఫుల్ క్రీమ్ పాల ధరను లీటరుకు 2 రూపాయల చొప్పున పెంచడంతో అది 66 రూపాయలకు చేరింది. టోన్డ్ మిల్క్ రేటు లీటరుకు 51 రూపాయల నుండి 53 రూపాయలకు, డబుల్ టోన్డ్ మిల్క్ లీటరుకు 45 రూపాయల నుండి 47 రూపాయలకు చేరింది. ఆవు పాలు, టోకెన్ (బల్క్ వెండెడ్) పాల వేరియర్‌ల ధరను మాత్రం పెంచకూడదని మదర్ డెయిరీ నిర్ణయించింది. కాగా పాడి రైతుల నుండి కంపెనీకి ముడి పా సేకరణ వ్యయం పెరగడమే ధర పెంపునకు కారణమని మదర్ డెయిరీ యజమాన్యం ప్రకటించింది. ముడి పాల సేకరణ ధరలు గత ఏడాది కంటే దాదాపు 24 శాతం పెరిగాయని పేర్కొంది. పెరిగిన ధరలు ఈ నెల 27వ తేదీ నుండి అమల్లోకి రానున్నట్లు తెలిపింది.

## హైదరాబాద్‌లో డిఆర్‌ఐ దాడులు..

## రూ. 49.77 కోట్ల మెపిడ్రోన్ జప్తు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రసాయన పరిశ్రమలో గుట్టుగా తయారవు తున్న ప్రమాదకర రసాయన మాదకద్రవ్యం మెపిడ్రోన్ గుట్టును డిఆర్‌ఐ అధికారులు రట్టు చేశారు. శివార్లలోని జిన్నారం పారిశ్రామికవాడలో గల రసాయన ల్యాబ్‌లో వీటిని తయారు చేస్తున్నట్లు సమాచారం అందుకున్న డిఆర్‌ఐ అధికారులు ఈ నెల 21వ తేదీన దాడిచేసి 49.77 కోట్ల రూపాయల విలువ చేసే 4.885 కిలోల మెపిడ్రోన్ మాత్రలను జప్తు చేశారు. ఈ సందర్భంగా ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. కాగా ఈ కేసులో కీలక నిందితుడిని యుపిలోని గోరక్‌పూర్‌లో అరెస్టు చేశారు. ఇతగాడు 60 లక్షల రూపాయలతో పారిపోతుండగా పట్టుకున్నారు. నిందితులను సోమవారం హైదరాబాద్‌లో రిమాండుకు తరలించారు. పట్టుబడ్డ వారంతా ఇంతకు ముందు పలుమార్లు ఇదే తరహా మాదకద్రవ్యాలను తయారు చేస్తూ దొరికిపోయిన వారేనని తేలింది.

## లిక్కర్ అమ్మకాల్లో రికార్డు బ్రేక్

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో లిక్కర్ అమ్మకాల్లో రికార్డు బ్రేక్ సృష్టించింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత తొమ్మిది నెలల కాలంలో 25,147 కోట్ల రూపాయలకు పైగా మద్యం అమ్మకాలు జరిగాయి. గత ఏడాది ఇదే కాలనికి రాష్ట్రం మొత్తం మీద 21,763 కోట్ల రూపాయల చొప్పున లిక్కర్ అమ్మకాల ద్వారా సమకూరింది. ఈ లెక్కన గత ఏడాది కంటే ఈ సరి 30 శాతం మేర ఆదాయం పెరిగి అదనంగా 3,384 కోట్ల రూపాయలు సమకూరాయి. అత్యధికంగా రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లాలో 5,841 కోట్ల రూపాయలు మద్యం అమ్మకాలు జరగ్గా, 2,720 కోట్ల రూపాయలతో హైదరాబాద్ జిల్లా రెండో స్థానంలోను, 2,552 కోట్ల రూపాయలతో నల్లగొండ మూడో స్థానంలో నిలిచింది.



అభ్యర్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## పోలీస్ రిక్రూట్‌మెంట్ విధానంలో గందరగోళం

**సిఎం దృష్టికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు: ఎంపి ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఇటీవల జరుగుతున్న పోలీస్ రిక్రూట్‌మెంటన గందరగోళంగా ఉందని గతంలో 3.8మీటర్లు ఉన్న లాంగ్‌జంప్‌ను 4మీటర్లకు పెంచడంతో అభ్యర్థులు తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొంటున్నారని కావున గతంలో మాదిరిగానే లాంగ్‌జంప్‌ను నిర్వహించాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం విద్యానగర్‌లో పలువురు కానిస్టేబుల్ అభ్యర్థులతో కలిసి అభ్యర్థులకు న్యాయం చేయాలని ర్యాలీ నిర్వహించించారు. అనంతరం బిసి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో జరుగుతున్న అవకతవకలపై అభ్యర్థులను చేస్తున్న ఆందోళనలు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిఎం దృష్టికి వెళ్లకుండా అడ్డుకుంటుందన్నారు. రన్నింగ్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు మెయిన్ ఎగ్జామ్స్ రాయడానికి అవకాశం కల్పించాలన్నారు. అలాగే హైకోర్టు తీర్పు ప్రకారం ఏడు మల్టిపుల్ ప్రశ్నలకు ఏడు మార్కులు కలపాలని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ చొరవ తీసుకుని పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో జరుగుతున్న పరిస్థితులపై సమీక్షించి అభ్యర్థులను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

గంజాయి చాకెట్లు అమ్ముతున్న

# అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్ అరెస్టు

**మగ్గం వర్క్ మాటున స్మగ్లింగ్**

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల స్మగ్లర్ల ఆగడాలు ఆగడం లేదు. ఇప్పటికే అనేక మంది దేశ, విదేశాలకు చెందిన బడా స్మగ్లర్ల ను పోలీసులు అరెస్టు చేసినా, కొత్తవారు ఈ గోల్‌మాల్ వ్యాపారాలను ఆపడం లేదు. తాజాగా మగ్గం వర్క్ మాటున గంజాయి చాకెట్లను విక్రయిస్తున్న ఓ అంతరాష్ట్ర స్మగ్లర్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఇతని వద్ద నుంచి 31 కిలోల గంజాయి చాకెట్ల (164 ప్యాకెట్లు)ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టా స్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు సోమవారం మీడియాకు వెల్లడించారు. బిహార్‌లోని సీతామార్హి జిల్లాకు చెందిన మహ మ్మద్ జాఫర్ ఉల్ హక్ (41) పొట్టకూటి కోసం 2015లో హైదరాబాద్‌కు వలసవచ్చి మెహదీపట్నంలోని ఆసిఫ్‌నగర్‌లో గల జేబాబాగ్ ప్రాంతంలో భార్య నలుగురు పిల్లలతో వుంటున్నాడు. తన కుటుంబ పోషణ కోస ం మహిళల జాకెట్లను మగ్గం వర్క్ ద్వారా ఉత్తమంగా తయారు చేసేవాడు. ఇదే క్రమంలో ఈ వ్యాపారం ముసుగులో బిహార్ నుంచి రెండు నెలలకు ఒసారి గంజా యి చాకెట్లను తక్కువ ధరకు ఖరీదు చేసి వాటిని హైదరాబాద్ లో తనకు తెలిసిన వారికి ఒక్కో చాక్లెట్‌ను 20 రూపాయల నుంచి 50 రూపాయలకు అమ్మసాగాడు. కాగా ఇతగాడి గురించి పక్కా సమాచారం సేకరించిన పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా నేతృత్వంలోని పోలీసు బృందం సోమవారం నాడు జేబాబా గ్‌లోని అతని స్థావరంపై దాడిచేసింది. ఈ సందర్భంగా జాఫర్ ఉల్ హాక్ వద్ద 31 కిలోల గంజాయి చాకెట్లు పట్టుబడ్డాయి. ఈ సరుకు ఇటీవలే బిహార్ నుంచి తెప్పిం చినట్లు తేలింది. నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద వున్న గంజాయి చాకెట్లను జప్తు చేశారు. నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం ఆసిఫ్‌నగర్ పోలీసులకు అప్పగించారు.



గంజాయి చాకెట్లతో దొరికిపోయిన అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్

## సంక్రాంతికి రానుపోను టికెట్‌పై 10 శాతం ఆర్టీసి రాయితీ

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** సంక్రాంతికి ఇతర ప్రాంతాలకు వెళ్లివచ్చే ప్రయాణీకులు రానుపోను ఒకేసారి టికెట్లు బుక్ చేసుకుంటే తిరుగు ప్రయాణంపై 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) ప్రకటిం చింది. ఈ మేరకు దీనికి సంబంధించి సోమవారం సంస్థ ఛైర్మన్ బి గోవర్ధన్ ఒక ప్రకనటలో డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని, గరుడ ప్లస్ బస్సుల్లో అడ్వాన్స్ రిజర్వేషన్ బుకింగ్‌కు ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ఈ రాయితీ జనవరి నెలాఖరు వరకూ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ప్రయాణీకులపై భారాన్ని తగ్గించేందుకే ఈ రాయితీ నిర్ణయాన్ని తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 12

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 26:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 12కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,307 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3912 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,39,789 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,131మంది కోలుకోగా (99.50 శాతం)సోమవారం ఆరుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 65కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 12 మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# పత్తి మాయాజాలం.. పడిపోతున్న ధరలు

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి కొనుగోళ్ల విషయంలో మాయాజాలం జరుగుతోంది. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలను తగ్గించివేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పత్తి రైతులు నష్టపోతున్నారు. సీజన్ ప్రారంభంలో క్వింటాలుకు 10 వేల రూపాయలకు పైగా ధర పలికిన పత్తి ప్రస్తుతం క్వింటాలుకు 2,500 రూపాయలకు పైగా ధర తగ్గింది. వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని రాష్ట్ర సర్కార్ అంచనా వేసినా, క్షేత్ర స్థాయిలో దాదాపు 50 లక్షల ఎకరాల వరకే సాగైంది. దీనికి తగినట్లుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీన వర్షాలు, వరదల కారణంగా దాదాపు 4 లక్షల ఎకరాల్లో పత్తి చేన్లు జాలువారి దెబ్బతిన్నాయి. అంతేకాకుండా వేర్లు కుళ్లిపోవడంతో వివిధ తెగుళ్లు సోకి చెట్లు ఆశించిన స్థాయిలో ఎదగ లేదు. కాయలు పట్టకపోవడం, పట్టిన కాయలు పెరగకపోవడం, రాలిపోవడం వంటి సమస్యలతో దిగుబడి సగానికి తగ్గిపోయింది. దీంతో ఎకరానికి కనీసం 14 నుండి 15 క్వింటాళ్లు రావాల్సిన పత్తి 7 నుండి 8 క్వింటాళ్లకు మించి రాలేదని రైతులు చెబుతున్నారు. కాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి

**సిండికేట్‌తో నష్టపోతున్న రైతులు**

పెద్దఎత్తున డిమాండ్ ఉంది. 165 కిలోలు ఉండే బేలు ధర 63 వేల రూపాయలకు పైగా పలుకుతోంది. సాధారణంగా ఒక క్వింటాలులో దాదాపు 34 శాతం పత్తి, 64 శాతం సీడ్, 2 శాతం వేస్టేజి ఉంటుంది. ఈ లెక్కన కిలో 381 రూపాయి చొప్పున 34 కిలోల దూదికి దాదాపు 13 వేల రూపాయలు, సీడ్ క్వింటాలు 3,700 రూపాయలుగా ఉంది. అయితే వ్యాపారులు మాత్రం సిండికేట్‌గా మారి అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ తగ్గుతోందని ప్రచారం చేస్తూ రైతులను మోసం చేస్తుండడం విశేషం. పత్తికి కనీస మద్దతు ధర క్వింటాలు 6,380 రూపాయలుగా ఉంది. రాష్ట్రంలో తొలుత వ్యాపారులు క్వింటాకు 9 వేల నుండి 10 వేల రూపాయల వరకూ ధరలు చెల్లించి రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేశారు. అయితే రానురాను పత్తి ఎక్కువగా మార్కెట్‌లకు తీసుకొస్తుండడంతో వ్యాపారులు దందాకు తెర లేపినట్లు రైతులు వాపోతున్నారు. పత్తి బేలు ధర స్థిరంగా 63 వేల రూపాయలకు పైగానే పలుకుతున్నా వ్యాపారులు మాత్రం రోజు రోజుకూ ధర తగ్గిస్తూ రైతులను దగా చేస్తున్నారు. సగటున 7 వేల రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తి చేలకు ఎకరానికి 35 నుండి 50 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టగా దిగుబడి తగ్గగా అదే సమయంలో వ్యాపారులు సిండికేట్ కావడంతో భారీగా నష్టపోతున్నట్లు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

## అదనపు కట్నం కోసం కానిస్టేబుల్ వేధింపులు



- ఎకరం పొలం అమ్మి వైభవంగా పెళ్లి చేసిన అక్క, బావ
- 40 రోజులకే మరో ఎకరం కావాలంటూ భార్యకు వేధింపులు
- పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చినా మారని తీరు
- నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ నిర్వాకం
- న్యాయం కోసం మొయినాబాద్ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

**మొయినాబాద్, డిసెంబరు 26, ప్రభా తవార్త :** అదనపు కట్నం కోసం భార్యను వేధింపులకు గురిచేస్తున్న ఓ కానిస్టేబుల్ నిర్వాకం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. మొయినాబాద్ మండలానికి బతుకుదేరువుకని కడప జిల్లాలో కాశినాయన మండలం, కొండ్రాజుపల్లి నుండి బాధితురాలు అక్కాబావలు సుబ్బమ్మ, శివప్రసాద్, సునీత, తండ్రి సిద్దయ్య (మతిస్థిమితం తప్పిన) చెల్లిని, తండ్రిని తీసుకొని మొయినాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారు. ఆరు నెలల క్రితం మహేశ్వరం అమిర్‌పేట్‌లో స్దిరపడిన కానిస్టేబుల్ జె.సిద్దులుతో వివాహం జరిగింది. నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో సిద్దులు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఆరు నెలల క్రితం అక్క సుబ్బమ్మ, బావ శివప్రసాద్ కలిసి సునీతకు సిద్దులుతో వివాహం జరిపించారు. పెళ్లి కోసం ఎకరం భూమి అమ్మి వైభవంగా వివాహం చేశారు. అయితే పెళ్లయి 40 రోజులకే సిద్దులు ఇంకో ఎకరం భూమి కట్నం కింద కావాలని భార్యను నిత్యం వేధింపులకు గురిచేస్తున్నాడు. ఆ క్రమంలో భాగంగానే భార్య సునీతను బయటకు గెంటివేసాడు. భర్తతో ఉండాలని ఎన్నో ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకపోయింది. పెద్దలతో మాట్లాడించి మరో ఎకరం భూమి ఇస్తామని చెప్పారు. ఆ తర్వాత భార్యను తీసుకెళ్లినా సిద్దులు వేధింపులు మానలేదు. దాంతో ఇక భరించలేక తనను భర్త సిద్దులు మానసికంగా అనుమానంతో వేధింపులకు గురిచేస్తున్నాడని బాధితురాలు ఆదివారం మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదుచేసి సిద్దులుకు ఫోన్ చేస్తే తిరిగి భార్య సునీతకు ఫోన్‌చేసి నువ్వు ఎవరెవరితో నాకు ఫోన్ చేయించొద్దు, నువ్వు ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో నేను కోర్టులో చూసుకుంటా అంటూ భార్యను నానా దుర్భాషలాడు. అయితే పోలీసులు సిద్దులును పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చినా అతని తీరు మాత్రం మారలేదు. భార్యను వరకట్నం కోసం వేధింపులకు గురిచేస్తూనే ఉన్నాడు. దాంతో బాధితురాలు.. తనకు న్యాయం చేయాలంటూ మొయినాబాద్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి భర్త సిద్దులుపై పోలీసులు కేసు నమోదుచేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు, బ్యాగులు

ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ హర్షం

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులకు పాఠశాల విద్య శాఖ తరపున షూస్, బ్యాగులు, టై, బెల్ట్, ఐడీ కార్డులు ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయమని ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్‌సీఎస్‌టీటీఎఫ్) ప్రక టించింది. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న, ప్రధాన కార్యదర్శి మేడి చరణ్‌దాస్ డిమాండ్ చేశారు.

జీవో 317 అమలు కారణంగా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయా లన్నారు. 13 జిల్లాల స్పౌజ్ టీచర్లకు తగున్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

పాఠశాలల్లో ఉపా ధ్యాయుల కొరతను అధిగమించేందుకు ఉపాధ్యాయ నియామకాలకు నోటిఫికేషన్‌ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను కూడా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.

## ఫిబ్రవరి 23 నుంచి ఎఐఎఫ్‌బి జాతీయ మహాసభలు

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ

రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వి.ఆర్.వి ప్రసాద్

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** వచ్చే యేడాది 2023 ఫిబ్రవరి 23నుంచి 26 వరకు నిర్వహించే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) పార్టీ 19వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వి.ఆర్.వి ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ పంజాగుట్టలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ 83వ వసంతాల వేడుకలను తెలంగాణలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ జాతీయ మహాసభలకు వివిధ రాష్ట్రాలతోపాటు ఐదు దేశాల నుంచి ఆహ్వానితులు హాజరవుతారని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ కాంగ్రెస్ పార్టీ విధానాలు, వర్గ రాజకీయలకు నిరసనగా 1940 జూన్ 18నుంచి 22వరకు నాగపూర్‌లో జాతీయ మహాసభలు నిర్వహించి భారత ప్రజలకు సర్వాధికారాలు అనే నినాదంతో ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌ను రాజకీయ పార్టీగా ప్రకటించారని తెలిపారు.

## తెలంగాణ వచ్చాక మైనార్టీలకు రుణాలు ఇవ్వడం లేదు

**మైనార్టీ వెల్ఫేర్ పథకానికి రూ.1,500 కోట్లు ఇవ్వండి**

**సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** తెలంగాణ వచ్చిన తరువాత మైనార్టీలకు రుణా లు ఇవ్వడంలేదని, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో చిరు వ్యాపారులకు రుణాలు ఇచ్చామని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మైనార్టీ రుణాలకు సంబంధించి సిఎం కెసిఆర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం మైనార్టీ కార్పోరేషన్‌కు రూ.120కోట్లు కేటాయించిందని, ఇవి ఏమాత్రం సరిపోవన్నారు. ఇవి కేవలం 1200 మందికి మాత్రమే సరిపోతాయన్నారు రాష్ట్రంలో మైనార్టీ యువత లక్షలలో ఉన్నారని ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చేది రూ.120కోట్ల కొంత మందికే సరిపోతాయన్నారు. మైనార్టీ కార్పోరేషన్‌కు కనీం రూ.1500 కోట్లు కేటాయించాలని, అదేవిధంగా దరఖాస్తు గడువును జనవరి 5వ తేది వరకు విధించారని, మరో నెల రోజులు గడువు పెంచాలన్నారు. కెసిఆర్ పార్టీ పేరు నుంచి టిని తొలగించి తెలంగాణాను అవమానించారన్నారు. కెసిఆర్‌కు ఏపికి వెళుతున్నాడు కాబట్టే చంద్రబాబు తెలంగాణకు వచ్చాడన్నారు. సైలెంట్‌గా ఉన్న బాబు తెలంగాణకు రావడానికి కెసిఆర్ అవకాశం ఇచ్చారన్నారు. కెసిఆర్ ఏపిలో అట్రాక్ చేయలేదు,కానీ బాబు తెలంగాణాను అట్రాక్ట్ చేయగలరు. పార్టీ పేరునుంచి తెలంగాణ తొలగించడంతోనే కెసిఆర్ బలం పోయిందన్నారు. కెసిఆర్ ఎక్కడో ఓ మూలన సమైక్య భావన ఉందన్నారు. తెలంగాణ వాదాన్ని కెసిఆర్ చంపేశారని అన్నారు. తెలంగాణ వాదాన్ని కెసిఆర్ చంపేశారని, రాజకీయ బతుకునిచ్చిన చెట్టునే కెసిఆర్ నరికివేశారన్నారు చంద్రబాబు ఇక కెసిఆర్‌తో ఆడుకుంటాడని అన్నారు. కూటములు, పొత్తులపై ముందు ముందు తెలుస్తుందన్నారు. తెలంగాణలో ఇక సీరియస్ పాలిట్రిక్స్ నడుస్తాయన్నారు. మహారాష్ట్ర, కర్నాటకకకు బిఆర్‌ఎస్ వెళితే టిడిపి కూడా వెళుతుందన్నారు. బిఆర్‌ఎస్‌తో కెసిఆర్ సక్సెస్ అయ్యేది ఉండదన్నారు.

## ఐసిడిఎస్ పోస్టుల అక్రమాలపై హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలోని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గ్రేడ్-2 పోస్టుల నియామకాల్లో అక్రమాలు జరిగాయని హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గ్రేడ్-2కు చెందిన అభ్యర్థులు ఈ పిటీషన్‌ను దాఖలు చేశారు. వెయిటేజ్ మార్కుల విధానంలో రోస్టర్ విధానం పాటించ లేదని అభ్యర్థులు ఈ పిటీషన్‌లో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, ఐసీడీఎస్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖను పిటీషనర్లుప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను జనవరి 23వ తేదీకి వాయిదావేస్తూ నిర్ణయం తీసుకుంది.

# ఫాసిజానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలి

- బిజెపి పాలనలో కొనసాగుతున్న మతోన్మాదం
- సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవంలో సురవరం

**హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** దేశంలో ఫాసిజంతో పాలన కొనసాగిస్తున్న మతోన్మాద బిజెపిని ఓడించాలంటే కమ్యూనిస్టులు, వామపక్ష పునరేకీకరణ, విశాలమైన ప్రజాతంత్ర ఐక్యత అవసరమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అన్నారు. సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూంభవన్‌లో ఏర్పాటు చేసిన వ్యవస్థాపక దినోత్సవ సభలో సురవరం ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో 'కమ్యూనిస్టు పార్టీ ప్రాధాన్యత- అవసరం' అనే అంశంపై సురవరం ప్రసంగించగా.. 'రాజ్యాంగ రక్షణ ఫెడరల్ వ్యవస్థ పరిరక్షణ' అనే అంశంపై మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వర్ ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి అజీజ్ పాష, జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్ నాయకులు ఇటి నర్సింహా, ఎన్ బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు. శక్తివంతమైన ప్రజాఉద్యమాన్ని నిర్మించి ప్రజాతంత్ర, లౌకిక పార్టీలతో విశాలమైన ఐక్యతకు సిపిఐ, సిపిఎం కలయిక దోహదపడుతుందన్నారు. సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి యేటా ప్రజా సమస్యలపై కొత్త పోరాటాలకు రూపకల్పన చేయాలని ప్రతినబూనాలని పిలుపునిచ్చారు.

**ప్రజాస్వామ్య ముసుగులో కార్పొరేట్ పాలన: చాడ వెంకటరెడ్డి**

**హుస్నాబాద్ :** నేడు దేశంలో ప్రజాస్వామ్య ముసుగులో కార్పొరేట్ వ్యవస్థ పాలన సాగిస్తోం దని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న ఎంపిలు, ఎమ్మెల్యేలంతా కార్పొరేట్ దిగ్గజాలు, కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులేనని విమర్శించారు. ప్రజా సేవ చేసేవారే కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం కమ్యూనిస్టులు విడిపోయి, చీలిపోయి ఉద్యమ ప్రభావం తగ్గడమేనన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టులు ఏకమై మందుకెల్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రజల వద్దకు ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుకోబోతున్నామన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి




## మరికొన్ని గంటల్లో టైటిల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి , దర్శకుడు బాబీ కొల్లి మూవీ వాల్తేరు వీరయ్య. ఈచిత్రంలో మాస్ మహారాజా రవితేజ కూడ నటిస్తున్నారు. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలకు అనూహ్య స్పందన వచ్చింది.. ఇపుడు ఈనెల 26న ఈచిత్రం టైటిల్ సాంగ్‌ను విడుదల చేయనున్నారు. ఈమేరకు మేకర్స్ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో మెగాస్టార్ సూపర్‌లుక్‌లో ఆకుట్టుకుంటున్నారు. చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. వచ్చేఏడాది జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.

## సీనియర్ నటుడు చలపతిరావు కన్నుమూత



టాలీవుడ్‌లో వరుస విషాదాలు కలచివేస్తున్నాయి..తాజాగా చలనచిత్ర పరిశ్రమకు చెందిన సీనియర్ నటుడు చలపతిరావు (79) శనివారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు.. విలన్ పాత్రలతోపాటు అద్భుత హాస్యం పండించగల చతురుడు ఆయన దాదాపు 600 సినిమాల్లో నటించారు. విభిన్న పాత్రల్లో అలరించారు.. చలపతిరావు 1990నలో విలన్‌గా రాణింఆచరు. ఇటీవల పలు బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో పలు సహాయక పాత్రల్లో మెప్పించారు.. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఆయన పరిశ్రమలో నటుడిగా ఎదిగారు. ఆయన స్వస్థలం కృష్ణాజిల్లాలోని బలిపర్రు.. కాగా చలపతిరావు కుమారుడు రవిబాబు టాలీవుడ్‌లో నటుడు, దర్శకుడు, నిర్మాతగా ఉన్నారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని రవిబాబు నివాసంలో చలపతిరావుభౌతిక కాయ్యాన్ని పలువురుచిత్ర ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. చలపతిరావు కుమార్తె అమెరికాలో ఉంటున్నారు .అమెకు ఇక్కడకు చేరుకోగానే చలపతిరావు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## చైతూ 'కస్టడీ' అప్‌డేట్స్



అక్కినేని హీరో నాగచైతన్య తదుపరి చిత్రం 'కస్టడీ' ద్విభాషా చిత్రంగా రూపొందు తోంది. యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి మానాడు ఫేం వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తు న్నారు. వచ్చే ఏడాది




జనవరి 1న సినిమా కు సంబంధించిన బ్లాస్టింగ్ అప్‌డేట్‌ను విడుదల చేయను న్నట్టు మేకర్స్ తెలిపారు. నెటిజన్లు అంతా టీజర్ గురించేనని భావిస్తు న్నారు. అదే నిజమా? కాదా? అనే తెలియాలంటే వేచిచూడాల్సిందే ఈ పోలీసు డ్రామాలోన చైతూ సరసన హీరోయిన్‌గా కృతిశెట్టి నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రానికి ఇళయరాజా యువన్ శంకర్ రాజా సంగీత దర్శకులుగా వ్యవహరిస్తున్నారు.

## ఫ్యాన్స్‌కోసం వీడియో సెల్ఫీ

కోలీవుడ్ స్టార్‌హీరో ఇళయదళపతి విజయ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ వరిసుపై ఆయన ఫ్యాన్స్‌తో పాటు ఆడియెన్స్ అందరిలో భారీ అంచనాలు ఉన్నాయి.. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. తమన్ సంగీతం అందిస్తున్నారు.. వరిసు మూవీ ఆడియో లాంచ్ చెన్నైలో అద్భుతంగా



నిర్వహించారు.. ఈ వేడుకకు సింపుల్ కాస్ట్యూమ్స్‌తో వచ్చిన హీరో విజయ్, తన అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. వారందరితో కలిసి ఒక సెల్ఫీ దిగారు. ఇక విజయన వీడియో తీస్తున్నంతసేపు అభిమానుల హర్షధ్వానాలు మార్మోగుతున్నాయి.. ఆ వీడియోలు తన ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. విజయన ప్రస్తుతం ఆ సెల్ఫీ వీడియో ట్విట్టర్‌లో విపరీతంగా వైరల్ అవుతూ ఏకంగా 125 కె కు పైగా లైక్స్ దక్కించుకుని దూసుకెళుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈచిత్రం రిలీజ్ కానుంది.. ఈచిత్రాన్ని తెలుగులో వారసుడు పేరుతో విడుదల కానుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పుఐ దిల్‌రాజు నిర్మిస్తుండగా, శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్, జయసుధ, శ్రీకాంత్, ప్రభు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

## ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేస్తారు: అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ ప్రధానపాత్రలో నటించిన సినిమా బటర్‌ఫ్లై.. ఈసినిమాలో భూమికా చావ్లా, రావు రమేష్, నిహాల్ కోదాటి కీలకపాత్రలో నటిస్తున్నారు. జెన్‌నెక్ట్ మూవీస్ పతాకంపై రవిప్రకాష్ బోడపాటి , ప్రసాద్ తిరువల్లూరి, ప్రదీప్ నల్లిమిల్లి నిర్మించారు.. ఘంటా సతీష్‌బాబు దర్శకుడు.. తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈనెల 29న



డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదలకానుంది. ఈసందర్భంగా ఆదివారం యూనిట్ మీడియాతో మాట్లా డింది.. అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, గత ఏడాడి డిసెంబర్‌లో సినిమా షూటింగ్ స్టార్ట్‌చేశామని సరిగ్గా నెలరోజుల్లో పూర్తిచేశామన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కోసం ఏడాది టైం తీసుకుని క్వాలిటీగా చేశారన్నారు. ఈచిత్రంలో గీత అనే పాత్రలో నటించానని అన్నారు. చాలా ఎమోషనల్‌గా ఉంటుందన్నారు. గీత క్యారెక్టర్‌లో నటించటం చాలెంజింగ్‌గా అన్పించిందన్నారు. ఈ ఏడాది సెకండాఫ్ తనకు చాలా బాగా కలిసి వచ్చిందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అర్విజ్, నిర్మాత ప్రసాద్, దర్శకుడు ఘంటా సతీష్‌బాబు, హీరో నిహాల్ మాట్లాడారు.

## అందాల సోయగం



అందాల భామ శ్రీలీల తన రెండోసినిమా మాస్‌మహారాజా రవితేజ 'ధమాకా'లో ఆఫర్ దక్కించుకుంది. తాజాగా విడుదలైన ఈచిత్రం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుది. అంతేకాదు శ్రీలీలకు మంచి పేరుతెచ్చింది.. ఈచిత్రం లో ఆమె మైండ్ బ్లోయింగ్ అం దాలు, చురుకుదనం, నటనా నైపణ్యం ఇలా విధాలు గా ప్రశంసలు దక్కించుకుంది.. ఆమె నటనకు థియేటర్లలో ప్రేక్షకులు మైమరచిపోతు న్నారని అంటున్నారు. దీంతో ఈనెలాఖరులోనే ఆమెకు దాదాపు నాలుగు ఆఫర్లు రాస్తున్నాయనే టాక్ విన్పి స్తోంది.. ప్రస్తుతం ఆమె అనగనగా ఒక రోజు, జూని యర్..వంటి రెండు తెలుగు చిత్రాల్లో నటిస్తోంది.

## ఈ జీవితానికి నువ్వే నా కానుక..

టాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్‌సింగ్.. తాజాగా ఆమె స్నేహితుడు జాకీ భగాన్నీ పుట్టిన రోజు సందర్భంగా పలువురు సెలబ్రిటీలు పార్టీకి హాజరయ్యారు. ఇదే పార్టీలో రకుల్ వైట్ అండ్ సిల్వర్ కలర్ షార్ట్ ఫ్రాక్‌లో మెరుపులు చిందించింది.. రాకు తాజా ఫొటోషూట్‌తోపాటు మరో అందమైన ఫోటోను సోషల్ మీడియాలో షేర్‌చేసింది.. ఈ ఫొటోలో రకుల్ ఫ్లోరల్ డిజైన్ ఫ్రాక్‌లో



కన్పించగా, వైట్ షర్ట్‌లో జాకీ లవర్‌బోయ్‌ని మరిపించాడు. శాంటా నాకు మంచి కానుక అందించింది. ఈ జీవితానికి నువ్వే నా కానుక.. హ్యాపీ బర్త్‌డేఉ మైడ లవ్..నా జీవితంలో ఆనం దం ప్రశాంతతను నింపిన నా చెలి కాడవు. నేను సైలెంట్ అవ్వటానికి కారకుడవు నువ్వు., ఎల్లప్పుడూ ఇలా చిరునవ్వుతో జీవన మాధుర్యాన్ని ఆస్వాదించేందుకు కారకుడవు.. అంటూ జాకీపై ప్రేమను కురిపిం చిందీ భామ..కాగా రకుల్ ప్రస్తుతం జాకీ భగ్నానీ నిర్మిస్తున్న వరుస చిత్రాల్లో హీరోయిన్‌గా నటించనుంది..

## క్రైమ్ థ్రిల్లర్‌గా 'జాన్ సే'



క్రతి ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా ఎస్.కిరణ్‌కుమార్ స్వీయ దర్శకత్వం లో జాన్‌సే చిత్రాన్ని రూపొంది స్తున్నారు. కథస్క్రీన్‌ప్లే కూడ కిరణ్ కుమార్ అందిస్తున్నారు.. ఈచిత్రం క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది.. వైఎస్ వైష్ణవి సమర్పిస్తున్న ఈ చిత్రంలో థ్రిల్లింగ్ అంశాలతోపాటు లవ్‌స్టోరీకూడ కీరోల్ ప్లే చేస్తోంది.. యువ జంట అంకిత్, తన్వి జంటగా నటిస్తున్నారు.. ఉత్కంఠ రేపే థ్రిల్లింగ్ అంశాలతో జాన్‌సే రూపొందుతోంది.. ఆద్యంతం ప్రేక్షకులను అలరించేలా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఈచిత్రం తప్పకుండా ప్రేక్షకులను ఆకట్టుకుం టుందని దర్శకుడు కిరణ్‌కుమార్ నమ్మకంగా చెప్పారు. ఈచిత్రం చిత్రీకరణను పూర్తిచేసు కుంది.. సచిన్ కమల్ సంగీతం అందిస్తు న్నారు.. జనవరి మొదటి వారంలో ఫస్ట్‌సాంగ్ ను విడుదల చేయనున్నారు. సమ్మర్ స్పెషల్‌గా ఈచిత్రం విడుదల కానుంది

## నైట్ పార్టీలో మెరుపు



ఇటీవల పలు ఈవెంట్లలో సెలబ్రిటీల సందడి తెలియంది కాదు.. ఎక్కడైె నా ఈవెంట్ జరుగుతూ ఉందంటే చాలు ర్యాంపు షోకి భామలు రెడీఅయి పోతున్నారు. తాజాగా అలాంటి ఘటన జరిగింది,. ఆమ ఎవరో కాదు ప్రముఖ హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్..ఈ భామ ఆ వేడుకలో తళుకు బెళుకులు హాట్ టాపిక్ గా మారాయి.. మిరుమిట్లు గొలిపే మెరూన్ అందాలతో అందరి లోనూ గుబులు పుట్టించింది.. ప్రగ్య కొత్త లుక్‌లో ఎంతో బ్యూటిఫుల్ గా కన్పించింది.. ఈ కార్యక్రమానికి సంబం ధించిన వీడియో లో ఈ భామ నడుము అందాలను ఆవిష్కరించటం ఫ్యాన్స్‌కు స్పెషల్ ట్రీట్‌గా నిలిచింది.. కాగా తన స్నేహి తురాలు, రకుల్ ప్రీత్‌సింగ్ ఫ్రెండ్ భగాన్నీ బర్త్‌డే వేడుకలో ప్రగ్యా ఈ సర్‌ప్రైజ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేను ఎపుడూ మంచి డ్రెస్సింగ్‌ను ఇష్టపడతాను.. నేను మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించాను.. ప్రిపేర్ అయ్యేప్రక్రియ మొత్తాన్ని ఆస్వాది స్తాను. అంటూ ఈ ఈవెంట్ షోస్టాపర్‌గా నిలిచిందీ భామ.

## మన మూలాలను మర్చిపోకూడదు: సరయు

యంగ్ హీరో నిఖిల్ నటించిన తాజా చిత్రం 18 పేజెస్.. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది..సూర్యప్రతాప్ పల్నాటి దర్శకత్వం వహించారు. సుకుమార్ రైటింగ్స్ నుంచి ఈచిత్రం వచ్చింది. తాజాగా విడుదలైన ఈచిత్రం సూపర్‌హిట్ టాక్ అందుకుంది.



ఈసందర్భంగా ఈచిత్రంలో నటించిన సరయు మీడియాతోమాట్లాడింది. ఆమె మాటల్లోనే.. ఈచిత్రం సక్సెస్‌ను చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నాను.. బాగి క్యారెక్టర్‌కు మంచి పేరు వచ్చింది. . వరుసగా ఫోన్‌కాల్స్ వస్తూనే ఉన్నాయి..ఈసినిమా జరిగి రెండేళ్లు అయ్యిది. ఇపుడు సినిమా రిలీజ్ అయ్యాక మంచి అప్లాజ్ వస్తోంది.. నా యూట్యూబ్ వీడియోస్ వలనే ఈ సినిమాలో అవకాశం వచ్చింది.. గీతా ఆర్ట్స్ నుంచి కాల్ వచ్చింది.. మొదట్లో నమ్మబుద్ధి కాలేదు. వెళ్లి అటెండ్ అయి ఆడిషన్ ఇచ్చాను సెలక్ట్ అయ్యాను.నిఖిల్‌తో వర్క్‌చేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.. నిఖిల్‌తో వర్క్‌చేయ టం చాలా హ్యాపీ అన్పించింది.. ఈసినిమాలో బాగి రోల్‌చెప్పినపుడు ఐ వజ్ సో ఎక్స యిటెడ్.. ఇది నాకు చాలెంజింగ్‌గా అన్పిం చింది.. నా వీడియోస్ కూడ అలాగే డిఫరెంట్‌గా ఉంటాయి. సూర్యప్రతాప్‌గారు గ్రేట్ డైరెక్టర్ ఆయనతో వర్క్‌చేయటం పెద్ద డైరెక్టర్‌తో వర్క్‌చేస్తున్నాం అనే ఫీలింగ్ వచ్చేది కాదు. ఆయనెపుడు సెట్‌లో జోక్స్‌వేస్తూ ఉండేవారు. మంచి కాన్సెప్ట్స్ వస్తూ యూట్యూబ్ కంటిన్యూ చేస్తాను.. మన మూలాలను మనం మర్చిపోకూడదు.. కాబట్టి మంచి కాన్సెప్ట్ వస్తే యూట్యూబ్ వీడియోస్‌ను కచ్చితంగా చేస్తా.

## 'రాజయోగం' నుంచి మరో సాంగ్

సాయి రోనక్, అంకిత సాహా, బిస్మి నాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా రాజయోగం.. ఈచిత్రాన్నిశ్రీ నవబాలా క్రియేషన్స్, వైష్ణవి నటరాజ్ ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్‌రావు నిర్మిస్తున్నారు. ఒక వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్ గణపతి రూపొందిస్తు న్నారు.. ఈసినిమా ఈనెల 30న విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈసినిమాలోని చూడు



చూడు పాటను శ్రీకాంత్ విడుదలచేశ్వారు.. ఈ పాటకు రెహమాన్ సాహిత్యం అందించారు. అరుణ్ మురళీధరన్ స్వరపరిచారు.. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుందన్నారు. గ్రాండ్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కించారని తెలుస్తోందన్నారు. పాటను రిలీజ్ చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. అజయ్ ఘోష్, ప్రవీణ్, గిరి, భద్రం, షకలక శంకర్ తదితరులు నటిస్తున్నారు.





# బంగారు పతకాలు సాధించి స్ట్రాంగ్ ఉమెన్‌గా..

పవర్ లిఫ్టింగ్ అంటే.. కండలు తిరిగిన మగవాళ్ల వ్యవహారం గానే ఇప్పటికీ చూస్తాం. 'ఇలాంటివి ఆడపిల్లలకు సరిపడవు' అనే మాటలే వింటాం. ఆ వివక్షనీ, వ్యతి రేకతని తోసి రజని నిరూపించు కుంటున్నారీ అమ్మాయిలు. అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించి స్ట్రాంగ్ ఉమెన్‌గా నిలిచారు విజయవాడకు చెందిన నీలం మణిశ్రావణి, తిరుపతి అక్కాచెల్లెళ్లు మౌనిక, రష్మితలు..

**మా అమ్మ పవర్ లిఫ్టరే! ...** అమ్మ ప్రోత్సాహంతో ఇందులో అడుగుపెట్టిన 18 ఏళ్ల మణిశ్రావణి న్యూజిలాండ్‌లో కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 'స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్‌'ని గెలుచుకుంది. ' మాది మధ్యతరగతి కుటుంబం. నాన్న వెంకట మోహనరావు పూజా సామగ్రి విక్రేత. అమ్మ నీలం భవాని ఏషియన్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ విజేత. తమ్ముడు దేవగణేష్ ఈతలో నేషనల్ మెడలిస్ట్. నా పట్టుదలని గమనించిన అమ్మపవర్ లిఫ్టింగ్‌లో రాణిస్తానని ప్రోత్సహించింది. మంచి గురువుల ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించింది. ఇప్పుడు కోచ్ సందీప్ శిక్షణ ఇస్తున్నారు. అమ్మకోసమే ఇందులోకి వచ్చినా సీనియర్ క్రీడాకారులు సాధించిన పతకాలు నాలో స్ఫూర్తి రగిలించాయి. రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లో రజతాన్ని గెలిచాక సాధించగలననే నమ్మకం వచ్చింది. హైదరాబాద్‌లో జాతీయ ఛాంపియన్‌షిప్‌లో స్క్వాడ్, బెంచ్ ప్రెస్, డెడ్ లిఫ్ట్‌లో మొత్తం 391.5 కేజీల బరువెత్తి ఓవరాల్ పసిడి పతకాన్ని గెలిచా. దాంతో కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌క అర్హత సాధించా. న్యూజిలాండ్‌లో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఓవరాల్ పసిడి పతకంతో పాటు 'స్ట్రాంగ్ ఉమెన్' టైటిల్‌నూ సాధించగలిగా. ప్రస్తుతం మొగల్రాజపురంలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఎస్‌సి రెండో సంవత్సరం చదువుతున్నాను. క్రీడల్లో నా తపనని గుర్తించిన మా కళాశాల ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించింది. మరోవైపు విమర్శలూ ఉండేవి. అమ్మాయిలకు ఇలాంటి క్రీడలు ఎందుకనే వారు. వాటిని నేనెప్పుడూ లక్ష్య పెట్టను. ఖేలో ఇండియా యూనివర్సిటీ పోటీలకు అర్హత సాధించడమే ప్రస్తుతం నా లక్ష్యం' అంటోంది మణిశ్రావణి.

**ఎంబిబిఎస్ చదువుతూ...** ఇంట్లో క్రీడాకారులెవరూ లేరు! చిన్నప్పటి నుంచీ ఆటల్లో రాణించిన అనుభవమూ లేదు. గురువు ప్రోత్సాహంతో ఎంబిబిఎస్ చదువుతూ పవర్‌లిఫ్టింగ్‌లో అడుగు పెట్టింది తిరుపతి అమ్మాయికృష్ణాపురం మౌనం.

'మాది మధ్యతరగతి కుటుంబం. నాన్న తితిదేలో డ్రైవర్. పద్మావతి వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ మూడో ఏడాదిలో ఉన్నా. చెల్లి రష్మిత పదో తరగతి. కొన్నాళ్ల క్రితం ఇద్దరం జిమ్‌కెళ్లడం మొదలుపెట్టాం. మేం చేస్తున్న పద్ధతి చేసిన కోచ్ పవర్ లిఫ్టింగ్‌లోకి వెళ్తే బాగా రాణిస్తారని సలహా ఇచ్చారు. చిన్నప్పుడు క్రికెట్ ఆడాలని ఉండేది. కానీ నెరవేరలేదు. అందుకే వెంటనే కోచ్ సలహా మేరకు నేను, చెల్లి పవర్‌లిఫ్టింగ్‌లో శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టాం. పొద్దునే కాలేజీకి వెళ్లే వరకూ, సాయంత్రం సాధన చేస్తా. చెల్లి ఉదయం మాత్రమే సాధన చేస్తుంది. అమ్మా నాన్నలతోపాటు కాలేజీ వాళ్లూ ప్రోత్సహిస్తున్నారు. సాధన మొదలు పెట్టిన కొద్ది కాలంలోనే రాజ మహేంద్రవరంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో నేను బంగారు పతకాన్ని.. చెల్లి సబ్ జూనియర్స్ లో రజతాన్ని గెలిచాం. దీంతో జాతీయ స్థాయిలో డబ్ల్యుపిసి ఆధ్వర్యంలో నోయిడాలో జరిగిన పోటీలలో పతకాలు సాధించా. వైద్య రంగంలో కొనసాగుతూనే పవర్ లిఫ్టింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించా. వైద్య రంగంలో కొనసాగుతూనే పవర్ లిఫ్టింగ్‌లో అంత ర్జాతీయ స్థాయిలో రాణించాలనేది నా లక్ష్యం. వైద్య విద్య అంటే క్షణం తీరిక ఉండదు. మరి పవర్ లిఫ్టింగ్‌లో రాణించడం కష్టం కదా అంటుం టారు చాలామంది. అది నిజమే. నేను రెంటినీ ఇష్టపడతాను. ఇష్టపడితే ఏదీ కష్టం కాదుగా.. అంటోంది మౌనిక. ❑

## చెలి చిట్కా



నోటిపూతతో బాధపడుతున్నప్పుడు.. దానిమ్మ గింజలకు కాస్త చక్కెర కలుపుకొని తింటూ, నోట్లో చప్పరిస్తూ ఉంటే ఆ సమస్య తగ్గుతుంది. ❑

# 12వ పాశురం

కనైత్తిళం కత్తెరుమై కన్టుక్కిరంగి
నినైత్తు ములైవళియే నిన్టుపాల్ శోర
ననైత్తిల్లమ్ శేఱాక్కుమ్ నచ్చెల్వన్ తంగాయ్!
పనిత్తలై వీళనిన్ వాశల్ కడైపత్తి
శినత్తినాల్ తెన్నిలంగై క్కోమానై చ్చెత్త
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీవయ్
తిఱవాయ్
ఇనిత్తానెళున్దిరాయ ఈదెన్న పేరుఱక్కమ్
అనైత్తిల్లత్తారు మఱిన్దేలో రెమ్బావాయ్॥



## తిరుప్పావై

**12వపాట**

పాలపొంగులకన్న జ్ఞానసంపద ఉన్న
అన్నాచెల్లెలివమ్మ అరుదెంచవమ్మ
పదితలల రాక్షసుని పరిమార్చినట్టి
పరమపురుషుని కథలు పాడుచున్నాము
గోపికల గుంపొచ్చి నీగుమ్మమున నిల్చి
పిలుచుచున్నారు మంచులో తలలు తడిసి
అన్ని ఇండ్లవారు, అడ్డగించినవారు
వచ్చి చేరిరి మన వ్రతము తెలిసి
మాటలాడవు ఇదియేమి మాయనిద్ర.

**భావం:** గేదెలు పాలు పితుకువాడు లేకపోవుటచేత లేగదూడలను తల చుకొని, దూడలు పాలుతాగుతున్నట్లు ఊహించుకుని, పొదుగుల నుండి పాలు కార్చుట చేత , ఇల్లంతా బురద అయినది. అటువంటి గేదెలు సంపద యున్న ఓ గోపకుడిని చెల్లెలు ఈరోజు గోపిక. "పై నుంచి మంచుకురుస్తున్నది. మీ ఇంటి ద్వారము పట్టుకొని నిలబడియున్నాము. దక్షణమునన్న లంకాధిపతియైన రావణుని చంపిన మనోభిరాముడగు శ్రీరాముని గానము చేయుచున్నాము. ఇకనైనా మాట్లాడవా? ఏమి ఈ గాఢనిద్ర? ఇకనైనా లేవవా? ఇదంతా ఊరువారు చూస్తున్నారు"అనుచు వెలుపలి గోపికలు లోపల ఉన్న ఈ గోపికను మేల్కొలుపుతున్నారు.

**ఫలం:** అష్టాక్షరీ మంత్రము చదివిన ఫలితం లభిస్తుంది.

# సాబుదానాథాలీ పీట్

సగ్గు బియ్యాన్ని శుభ్రంగా కడిగి రాత్రంతా నానబెట్టు కోవాలి. బంగాళ దుంపలను ఉడికించి, పొట్టుతీసి గుజ్జుగా చేసుకోవాలి. పల్లీలను వేయించి పొడి చేసుకోవాలి.



**కావలసినవి :** సగ్గు బియ్యం- ఒకటిన్నర కప్పు, బంగాళదుంపలు- రెండు, జీలకర్ర- అర టీస్పూన్, పల్లీలు- నాలుగు టేబుల్ స్పూన్లు, అల్లం-చిన్నముక్క, కొత్తిమీర- ఒక కట్ట, నిమ్మరసం-ఒకటీస్పూన్, పంచదార-ఒకటీస్పూన్, ఉప్పు- తగినంత, నూనె-తగినంత.

**తయారీ విధానం :** సగ్గుబియ్యాన్ని శుభ్రంగా కడిగి రాత్రంతా నానబెట్టుకోవాలి. బంగాళదుంపలను ఉడికించి, పొట్టుతీసి గుజ్జుగా చేసుకోవాలి. పల్లీలను వేయించి పొడి చేసుకోవాలి. ఉదయాన్నే సగ్గుబియ్యంలో నీళ్లన్నీ తీసివేసి బంగాళదుంపల గుజ్జు వేసి కలుపుకోవాలి. జీలకర్ర, పల్లీలపొడి, అల్ల, కొత్తిమీర, పంచదార, నిమ్మరసం, తగినంత ఉప్పువేసి మరోసారికలుపుకోవాలి. స్టవ్‌పై పాన్‌పెట్టి ఒక చెంచా నూనె వేసి పాన్‌పై సమంగా అంటేలా రాయాలి. అర చేతులకు కొద్దిగా నూనె రాసుకుని మిశ్రమాన్ని కొద్దిగా చేతుల్లోకి తీసుకుంటూ థాలీ పీట్‌లు ఒత్తుకోవాలి. వీటిని పాన్‌పై వేసి రెండు వేపులా కాల్చుకోవాలి. పాన్‌పెద్దగా ఉంటే ఒకేసారి రెండు మూడు థాలీ పీట్‌లు వేసి కాల్చుకోవచ్చు. చట్నీ లేదా టొమాటో కెచప్‌తో సర్వ్ చేసుకుంటే చాలా రుచిగా ఉంటాయి. ❑

# కనుబొమ్మల్లో చుండ్రు ఉందా?



చుండ్రు.. జుట్టు రాలిపోవడానికి గల ముఖ్య కారణాల్లో ఒకటి. అయితే కొంతమందిలో ఇది కేవలం కురులకు మాత్రమే పరిమితం కాదు.. ప్రత్యేకించి చలికాలంలో కొంతమంది కనుబొమ్మల్లో కూడా చుండ్రు సమస్యతో సతమతమవుతూ ఉంటారు. అయితే ఇంట్లో లభ్యమయ్యే పదార్థాలతోనే ఈ సమస్య నుంచి కొంతవరకు ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు.

**వేపనూనెతో...** వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉంటాయి. వివిధ రకాల చర్మ సమస్యలను నివారిస్తాయి. కొద్దిగా వేపనూనెను చుండ్రు ఉన్న ప్రదేశాల్లో అప్లై చేయడం ద్వారా సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు.



**బాదంనూనెతో...** పొడిచర్మతత్వం కారణంగా కనుబొమ్మల వద్ద ఇలాంటి సమస్యతో సతమతమవుతున్నవారు బాదం నూనెతో కాస్త ఉపశమనం పొందచ్చు. కొద్దిగా బాదంనూనె తీసుకొని గోరువెచ్చగా చేసి దాంతో కనుబొమ్మలకు రోజూ వృదువుగా మర్దన చేసుకోవడం ద్వారా మంచి ఫలితం కనిపిస్తుంది. మర్నాడు ఉదయాన్నే చల్లటి నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే సరి! అయితే ఈ చిట్కాను రోజూ రాత్రి నిద్రపోయే ముందు పాటించడం ద్వారా సత్వర ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది.

**నిమ్మరసంతో...** నిమ్మరసంలో కొద్దిగా నీళ్ల కలపాలి. ఆ తర్వాత చుండ్రు ఉన్న ప్రాంతంలో ఈ మిశ్రమాని కాటన్ బాల్స్‌తో కళ్లలో పడకుండా జాగ్రత్తగా అప్లై చేసుకోవాలి. తర్వాత 5 నిమిషాల పాటు ఆరనిచ్చి చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. నిమ్మలో ఉండే యాంటీఫంగల్ గుణాల కారణంగా ఈ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఇవి కూడా...** రాత్రంతా నానబెట్టిన మెంతులను మెత్తని పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమాన్ని కనుబొమ్మ లకు అప్లై చేయాలి. కాసేపు ఆరనిచ్చి తర్వాత వేడి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. కొద్దిగా కలబంద గుజ్జు తీసుకొని కనుబొమ్మలపై అప్లై చేసి మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకోవాలి.



**జాగ్రత్తలు..**

- కనుబొమ్మలకు ఏం అప్లై చేసినా అవి కళ్లలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- కనుబొమ్మల్లో చుండ్రు సమస్య ఉన్నప్పుడు మూకప్‌కి వీలైనంత దూరంగా ఉండడమే శ్రేయస్కరం.
- విటమిన్ సి అధికంగా ఉన్న పదార్థాలను డైట్‌లో భాగంగా చేసుకోవడంతోపాటు పౌష్టికాహారం తీసుకోవడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.
- . రోజూ వీలైనంత ఎక్కువ మొత్తంలో నీరు తాగాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటూ సహజసిద్ధమైన చిట్కాలు పాటించినప్పటికీ సమస్యలో ఎలాంటి మార్పు కనిపించక పోయినా లేదా సమస్య మరింత తీవ్రమైనట్లు అనిపించినా వెంటనే నిపుణులను సంప్రదించడం మంచిది. ❑

# చదవడంలో చేయూత..

కొంతమంది అమ్మలు పిల్లలను చదవమని చెప్పినప్పుడల్లా ఏదో ఒక కారణం చెప్పి తప్పించు కుంటారు. బల వంతంగా చదివించినా పరీక్ష రాయడానికి ఆసక్తి చూపించడు. అన్ని విషయాల్లోనూ ఉత్సాహంగా ఉండే పిల్లలు చదువు దగ్గరొకిచ్చే సరికి మొరాయించడానికి కారణాలనేకం అంటున్నారు నిపుణులు. వాటిని గుఇర్తంచి సరిచేయాలిన సూచిస్తున్నారు.



రోజూ ఫలానా సమయానికి పుస్తకాలు తీసి చదవాలనే ఆంక్షలు కొంతమంది పిల్లలకు నచ్చవు. వారికిష్టమైన సమయంలోనే చదవడానికి ఆసక్తి చూపిస్తారు. అదేంటో గుర్తించాలి. అలాగే నాకు ఇష్టమైన చోట కూర్చుని చదువుతా అంటే ఆమోదిం చాలి. నాలుగైదు రోజులు వాళ్లను పరిశీలిస్తే వారెంచుకున్న సమయంలో ఎలా చదువుతున్నారో తెలుస్తుంది. అనుకున్నట్లుగాన హోంవర్క్ పూర్తి చేస్తున్నట్లు గమనిస్తే దాన్నే కొనసాగించడం మంచిది. కొందరు పిల్లలు ఉదయం కాకుండా సాయంత్రం ఆడుకున్న తర్వాత పుస్తకాల ముందుకు రావడానికి ఇష్టపడతారు. ముదు చదువు, ఆ తర్వాతే ఆట అంటే వారికి ఏకాగ్రత ఉండదు. వారి మూడ్ బట్టి కొంత స్వేచ్ఛనిస్తూ మరొకవైపు చదువును అశ్రద్ధ చేయకుండా చూడగలగాలి.

**ఏ రోజుది ఆరోజే..** పాఠాలు పూర్తిచేయడంలో ఏ రోజుది అదరోజే అన్న ప్రణాళికను పిల్లలకు అలవాటు చేయాలి. సమయాన్ని వారిష్టానికి వదిలినా. . హోంవర్క్ చదవాల్సిన పాఠ్యాంశాలను పూర్తిచేయడానికి మాత్రం వాయిదా పద్ధతి కుదరదని నిచ్చచ్చిగా చెప్పాలి. ఎప్పటి పాఠం అప్పుడు చదివితే ఒత్తిడి ఉండదని చెప్పాలి. పరీక్షలకు రివిజన్ చేసుకొంటే చాలు, సులభంగా మంచి మార్కుల తెచ్చుకోవచ్చనది నేర్పించాలి.

**సాయం..** చదువు విషయంలో వారికేదైనా చేయూత అవసరమైతే అందించడానికి సిద్ధంగా ఉన్నామనేది పిల్లలకు అర్థమైతే చాలు. ఉదయం నిద్ర లేపడం నుంచి ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదువుకుంటున్నారో అడగి ఆ ప్రణాళికను ఆరి గదిల గోడపై స్టిక్ చేయడం వారికి అన్నింట్లో సాయంగా ఉంటేచాలు. ఇంట్లో అమ్మానాన్న చదవమన్నప్పుడల్లా వారి కోసమే చదువుతున్నామనే ఆలోచన రాకూడదు. తమ భవిష్యత్తు కోసం అమ్మానాన్నలు తమకు చదవడంలో చేయూతనిస్తున్నారనే ఆలోచన, అవగాహన పిల్లల్లో తెప్పించగలిగితే చాలు తల్లిదండ్రుల కోసం కాకుండా చదువు అనేది తమ బాధ్యత అనేది పిల్లలకు తెలుస్తుంది. ❑

# అమ్మాయిలూ పరుగెడదామా !

మహిళలు.. వ్యాయాయం అంటే మొదట నడకకే ప్రాధాన్యం ఇస్తారు. పరుగు పెట్ట మటే బోలెడు కారణాలు చెబుతారు. ఇందుకోసం గ్రౌండ్‌లోనే కాదు ఇంట్లో ఉన్న చోటే ఉండీ పరుగు తీయొచ్చు. దీనివల్ల బోలెడు ప్రయోజాలు అంటారు వ్యాయామ నిపుణులు.




- మొదట వేగంగా నడవండి. ఆపై పరుగు లాంటి నడకతో మొదలుపెట్టండి. రెండు రోజుల తర్వాత పరుగు వేగం అందుకుంటుంది. దీనివల్ల ఎక్కువ కెలొరీలు ఖర్చయి వేగంగా బరువు తగ్గుతారు. అంతే కాదు, కండరాలూ దృఢంగా మారతాయి.
- రక్తప్రసరణ సమస్యలు, అధికరక్తపోటు, గుండె సమస్యలూ అదుపులోకి వస్తాయి. శరీరం తీరైన ఆకృతి సంతరించుకుంటుంది. ఆరోగ్యకరమైన చర్మం సొంతమవుతుంది.
- కండరాలు దృఢంగా మారడంతోపాటూ, శరీరం కూడా తీరైన ఆకృతిలోకి వస్తుంది. పరుగు వల్ల మహిలల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు వచ్చే ప్రమాదం సగానికి తక్కువగా ఉంటుందని పరిశోధకులు చెబు తున్నాయి. ❑

# పెదవులు పగలకుండా..

- పెదవులపై తేనె రాసి. ఆపై వేజిలీన్ రాసి పదిహేను నిమిషాలు వదిలేయాలి. ఆ తర్వాత తడిబట్టతో తుడిస్తే పెదవులు మెరవడమే కాదు పగలకుండా ఉంటాయి.
- కీరా గుజ్జులో తేనె కలిపి పెదువలకు రాయాలి. పదినిమిషాలు తర్వాత నెమ్మదిగా తుడవాలి. ఇలా రెగ్యులర్ గా చేస్తే పెదవులపై తేమ ఎప్పుడూ ఉంటుంది.
- రాత్రి పడుకునే ముందు ఆలోవెరాజెల్‌ను పెదవులకు రాసుకోవాలి. వారానికి రెండు, మూడు సార్లు ఇలా చేస్తే పెదవులపై షైనింగ్ ఉంటుంది.
- ఎక్కువగా నీల్లు తాగితే పెదవులు పొడిబారవు.
- బయటకు వెళ్లేటప్పుడు కచ్చితంగా లిప్‌బామ్ రాయాలి.
- పదేపదే లిప్స్‌ను నాలుకతో తడపొద్దు. ఇలా చేస్తే పెదవులు తొందరగా పొడిబారతాయి. ❑



17 చుక్కలు
9 చుక్కల వరకు మధ్య





కె. ప్రియాంక
విశాఖపట్నం

## ముగ్గులకు ఆహ్వానం

**మా చిరునామా:**

ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# భారీ ప్రక్షాళనతో ఆరెంజ్ ఆర్మీ ఐపిఎల్‌కు రెడీ




**కోచ్చి:** ఐపిఎల్ 2022 సీజన్‌లో దారుణంగా విఫలం అయిన ఆరెంజ్ ఆర్మీ ఈసారి ప్రమాదకరమైన జట్టుగా మారుతోంది. జట్టుప్రక్షాలనకు దిగిన ఆరెంజ్ ఆర్మీ కేన్ విలియమ్సన్‌తో సహా 12 మందిని వదిలేసి పనికొచ్చేవారినే కొనసాగించింది. వారిపై కోట్లు కుమ్మరించింది. మయాంక్ అగర్వాల్; హారీబ్రూక్, హెన్రిచ్ క్లాసెన్‌లను కొనుగోలుచేసి బ్యాటింగ్ బలోపేతం చేసుకుంది. ఆదిల్‌రషీద్; మయాంక్ మార్కెండేలతో స్పిన్‌విభాగం పటిష్టం చేసుకుంది. ఓపెనింగ్‌ఝోడిగా మయాంక్ అగర్వాల్, అభిషేక్‌శర్మలను ఎంపికచేసింది. మయాంక్‌కోసం సన్‌రైజర్స్ 8.25కోట్లు ఖర్చు చేసింది. అభిషేక్‌శర్మతోకలిసి మయాంక్ అగర్వాల్ ఓపెనింగ్‌కు వస్తాడు.

ఇక మిడిలార్డర్‌లో రాహుల్‌త్రిపాఠి, మార్క్‌రమ్, హారీబ్రూక్‌లు రావచ్చని అంచనా. త్రిపాఠి గత సీజన్‌లో 14 మ్యాచ్‌ల్లో 413పరుగులుచేసాడు. నంబర్3 స్థానంలో దుమ్మురేపాడు. త్రిపాఠి తర్వాత ఎయిడెన్ మార్క్‌రమ్ రాణించాడు. తర్వాత 13.25 కోట్లభారీ ధరకు కొనుగోలుచేసిన హారీబ్రూక్‌ఐదోస్థానంలో బరిలోకిదిగే అవకాశం ఉంది. మిడిలార్డర్‌బ్యాటర్‌గా మంచి రికార్డుఉన్న హారీబ్రూక్ ఫినిషర్‌రోల్‌తో ఉంటాడని సన్‌రైజర్స్ భావిస్తోంది. ఇక దక్షిణాఫ్రికా బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ సన్‌రైజర్స్ వికెట్‌కీపర్‌గా ఉంటాడు. కీపింగ్‌తోపాటు జట్టుకు కావాల్సిన ఫినిషింగ్ టచ్ ఇస్తాడని ఆరెంజ్ యాజమాన్యం అంచనా. ఈ ఏడాది టి20ల్లో సూపర్‌ఫామ్‌తో ఉన్న క్లాసెన్ 155 స్ట్రైక్‌రేట్‌తో 238 పరుగులుచేసాడు. ఇక జట్టులో ఏకైక ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్‌సుందర్‌కు ఢోకాలేదు. బౌలింగ్, బ్యాటింగ్‌రెండింటా సత్తా చూపిస్తాడు. ఇక భువనేశ్వర్‌కుమార్ సన్‌రైజర్స్ బౌలింగ్ టీమ్‌లీడర్. తోడుగా ఉమ్రాన్ మాల్లిక్, యార్కర్లకింగ్ నటరాజన్‌పేస్ మద్దతుగా నిలుస్తారు. ఇక స్పెషలిస్టు స్పిన్నర్‌గా ఆదిల్ రషీద్ ఆడటం ఖాయం. టి20 ప్రపంచకప్‌లో రషీద్‌కీలక పాత్ర పోషించాడు.

ఈ ఏడాది 24 టి20ల్లో 7.50 ఎకానమీతో 23 వికెట్లుతీసాడు. ఇక సన్ రైజర్స్ తుదిజట్టులో మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్‌మార్క్‌రమ్, హారీ బ్రూక్, హెన్రీచ్ క్లాసెన్ వాషింగ్టన్‌సుందర్, భువనే శ్వర్‌కుమార్ ఆదిల్‌రషీద్, నటరాజన్, ఉమ్రాన్ మాలిక్‌లు ఉంటారని అంచనా. వీరితోపాటే మయాంక్ మార్కెండే, వివ్రాంత్‌వర్మ, సమర్థ్‌వ్యాస్, సన్వీర్‌సింగ్, ఉపేంద్ర యాదవ్; మయాంక్ దగర్, నితీష్‌కుమార్‌రెడ్డి, అకీల్ హోస్సేన్, అన్‌మోల్‌ప్రీత్ సింగ్‌లు కూడా జట్టులో కొనసాగుతారు.



## టెస్టుసిరీస్ తొలిమ్యాచ్‌లోనే ప్రపంచరికార్డ్

**కరాచి:** పాకిస్థాన్‌తో రెండుమ్యాచ్‌ల టెస్టుసిరీస్ ఆడుతున్న న్యూజిలాండ్ 145 ఏళ్లక్రికెట్‌చరిత్రలో రికార్డును నమోదుచేసింది. కరాచీ వేదికగా ప్రారంభించిన తొలిమ్యాచ్‌లో ప్రపంచరికార్డును నమోదు చేసింది. టాస్‌గెలిచిన ఆతిథ్యఊపాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా న్యూజిలాండ్‌కెప్టెన్ టిమ్‌సౌథీ బౌలింగ్ దాడిప్రారంభించాడు. ఈక్రమంలో నాలుగో ఓవర్‌లో బంతిని అజాజ్‌పటేల్‌చేతికి ఇవ్వగా స్పిన్‌తో తిప్పేసాడు. ఈ బాల్‌ను అంచనావేయడంలో పాక్ ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ ఏడుపరుగులకే విఫలం కాగా వికెట్‌కీపర్ టామ్‌బ్లండల్ ఆతడిని స్టంపౌట్‌చేసాడు.ఇక ఏడో ఓవర్‌మొదటి బంతికి బ్రాస్‌వెల్ బౌలింగ్ లోనూ వన్‌డౌన్ బ్యాటర్ షాన్‌మసూద్‌ను మూడు పరుగులకే ఇదేరీతిలో బ్లండల్ స్టంపౌట్‌చేసాడు. ఈ క్రమంలోనే ప్రపంచరికార్డు నమోదయింది. 145 ఏళ్లపురుషుల టెస్టుక్రికెట్ చరిత్రలో ఇలా తొలిరెండు వికెట్లు స్టంపౌట్‌ద్వారా లభించడం ఇదేమొదటిసారి కాగా ఓవరాల్‌గా రెండోసారి. 1976లో ఆస్ట్రేలియా వెస్టిండీస్ మహిళాజట్లమధ్య జమైకాలో జరిగిన టెస్టులో తొలిసారి ఈ ఫీట్‌నమోదయింది. ఈమ్యాచ్‌లో ఆసీస్ ఆఫ్‌స్పిన్నర్ మారీ కార్నిష్ నాలుగు వికెట్లు తీసాడు. టూయీ బ్రౌనీ, జాస్మిన్‌సామీ, గ్లోరియా గిల్‌లను ఔట్‌చేసారు. అందులోమూడు స్టంపౌట్‌లే ఉన్నాయి.

## టీమిండియాలో పెరిగిన రాజకీయాలు

### శార్దూల్ ఠాకూర్‌కు పెరిగిన నెటిజన్ల మద్దతు



**ముంబయి:** టీమిండియా తుది ఎంపికలో బిసిసిఐ సెక్రెటరీ జైషా జోక్యం పెరిగిపోయిందని, గుజరాత్ ఆటగాళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నారని సోషల్‌మీడియాలో నెటిజన్లు కోడైకూస్తున్నారు. బంగ్లాదేశ్‌తో ఆదివారంముగిసిన రెండో టెస్ట్‌లో కుల్దీప్‌యాదవ్‌ను పక్కనపెట్టి, జయదేవ్ ఉనద్కత్‌ను తీసుకోవడంతో ఈ వ్యవహారం మరింత రచ్చకెక్కింది. రెగ్యుల్‌పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్‌ను ఆడించకుండా గుజరాత్‌ప్లేయర్ జయదేవ్‌ను ఆడించాల్సిన అవసరం ఏముందని విమర్శలు వెల్లువెత్తాయి. జైషా ఆదేశాలతోనే ఈమార్పులుచేసారని తెలుస్తోందని వ్యాఖ్యలుచేస్తున్నారు. శార్దూల్‌ఠాకూర్‌కు మద్దతుగా టీమిండియాలో రాజకీయాలు పెరిగాయని ఫ్యాన్స్ ట్వీట్లుపెట్టారు.

శార్దూల్ జట్టులో ఉండాలని, గుజరాత్ రాజకీయాలకు బలవుతున్నాడని పేర్కొన్నారు. శార్దూల్ రంజీట్రోఫీలు ఆడుకోవడం ఉత్తమమని సూచించారు. అయితే ఈ ట్వీట్లను శార్దూల్ లైక్‌చేయడం వివాదాస్పదం అయింది. కుల్దీప్‌యాదవ్‌ను కాదని జయదేవ్ ఉనద్కత్‌ను ఎంచుకోవడంపై ఓవైపు చర్చజరుగుతుంటే శార్దూల్ పరంగాకూడా సోషల్‌మీడియాకు చేరడంతో టీమిండియాలో రాజకీయాలున్నాయన్న చర్చ ఊపందుకుంది. 2018లో ఆరంగేట్రంచేసిన శార్దూల్‌కేవలం 8 టెస్టులుమాత్రమే ఆడి 27 వికెట్లుతీసాడు. తర్వాత జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్ వంటి బౌలర్లరాకతో తుదిజట్టులోకి శార్దూల్ రాలేదు.తాజాగా బంగ్లాతో టెస్టుసిరీస్‌కు ఎంపిక అయినా ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు.

## మినీవేలంలో భారీ ధర పలికిన నెట్‌బౌలర్లు




**కోచ్చి:** ఐపిఎల్‌లో ఏజట్టుకూ ఆడకపోయినా నెట్‌బౌలర్లుగా కొన్ని ఫ్రాంచైజీల్లో చేరిన క్రికెటర్లు ఇపుడు మినీవేలంలో భారీ ధరకు అమ్ముడుపోయారు. జట్టులో నెట్‌బౌలర్‌గా కూడా కనీస గుర్తింపులేని భావించినవారు ఇపుడు భారీ ధరపలికారు. ఐపిఎల్ మినీవేలంలో ఇలాంటివారు ఎక్కువమందే ఉన్నారు. టి20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌పై హ్యాట్రిక్‌తీసుకుని అందరిదృష్టిని ఆకర్షిఇంచిన ఐర్లాండ్‌యువపేసర్ జోషువా లిటిల్‌ను గతంలో సిఎస్కే నెట్‌బౌలర్‌గా తీసుకుంది. సీజన్‌మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయాడు. ఈసారి గుజరాత్‌టైటాన్స్ ఏకంగా రూ.4.4 కోట్లకు కొనుగోలుచేసింది. అలాగే కుల్వంత్‌ఖేజ్రోలియా కూడా నిలిచాడేఉ. కెరీర్‌లో ఐదు ఊపిఎల్‌మ్యాచ్‌లు ఆడిన కుల్వంత్‌మూడు వికెట్లుతీసాడు. గతంలో ఆర్సీబి, ఢిల్లీకేపిటల్స్‌లో ఆడిన ఆతడు నెట్‌బౌలర్‌గా ఆర్సీబికి పనిచేసాడు. ఈసారి ఆతడిని కోల్‌కత్తానైట్‌రైడర్స్ కొనుగోలుచేసింది. ఐపిఎల్ పర్పుల్‌క్యాప్‌సాధించిన బౌలర్ మోహిత్‌శర్మ. పవర్‌ప్లేలో తనకు గుర్తింపు తెచ్చుకున్నాడు. గత ఏడాది ఎవ్వరూ కొనుగోలుచేయలేదు. దీనితో గుజరాత్ టైటాన్స్ నెట్‌బౌలర్‌గా తీసుకుంది. ఈసారి మినీవేలంలో 50 లక్షల బేస్‌దరకే టైటాన్స్ కొనుగోలుచేసింది. ఇక దేశవాళీల్లో అద్భుతంగా రాణించిన ముఖేష్‌కుమార్ మంచి పేసర్. చబెంగాల్‌క్రికెటర్‌గా ఆతడికి మినీవేలంలో గట్టిపోటీ వచ్చింది. ఢిల్లీకేపిటల్స్ ఆతడిని రూ.5.75 కోట్లకు కొనుగోలుచేసింది. గతంలో ఇదే ఫ్రాంచైజీలో ముఖేష్ నెట్‌బౌలర్‌గా పనిచేసాడు. ఈ ఏడాది అండర్19 ప్రపంచకప్‌సాధించిన భారత జట్టులో నిషాంత్ సింధు కూడా కీలకమే. ఎటమచేతివాటం స్పిన్నర్‌అయిన నిషాంత్ లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్‌కూడా. మినీవేలంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో పోరాడిన సిఎస్కే చివరకు రూ.60 లక్షలకు నిషాంత్‌ను కొనుగోలు చేసింది. గత సీజన్‌లో సిఎస్కేవద్దనే నెట్‌బౌలర్‌గా ఉన్న ఆతడిని రవీంద్రజడేజాకు బ్యాకప్‌గా తయారుచేయాలనేది సిఎస్కేప్లాన్‌గా ఉంది.

## న్యూజిలాండ్ సిరీస్‌కోసం పాక్‌జట్టు ప్రక్షాళన



**కరాచి:** సవ్దఏశంలో ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైన పాకిస్థాన్ మరోపోరుకు సిద్ధం అయింది. న్యూజిలాండ్‌తో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను ప్రారంభించింది. కరాచీ వేదికగా సోమవారం ప్రారంభం అయిన తొలి టెస్టు ద్వారా నాలుగేళ్ల విరామం తర్వాత సర్ఫరాజ్ అహ్మద్ మళ్లీ వచ్చాడు. మహ్మద్ రిజ్వాన్‌ను తప్పించిన మేనేజ్ మెంట్ ఆతడి స్థానంలో తుదిజట్టుకు సర్ఫరాజ్‌ను ఎంపికచేసింది. దక్షిణాఫ్రికాతో చివరిసారి ఆడిన సర్ఫరాజ్ నాలుగేళ్ల తర్వాత జట్టులోకి వచ్చాడు. అంతర్జాతీయ టెస్టుల్లో 2010లో ఎంట్రీ ఇచ్చిన 35 ఏళ్ల ఇవికెట్‌కీపర్ బ్యాటర్‌గా ఉన్న సర్ఫరాజ్‌కు పాక్‌గడ్డపై ఇదే తొలిటెస్టు.

ఇక 2018లో అరంగేట్రంచేసిన పేసర్ మిర్‌హంజాకూడా కివీస్‌తో సిరీస్‌లో పునరాగమనంచేసాడు. తొలుత జట్టుకు ఎంపికచేయలేదు. చివరినిమిషంలో పేసర్‌కు చోటు దక్కింది. ఛైర్మన్ రమీజ్‌రజాను తప్పించి నజమ్‌సేథీని నియమించిన పాక్ చీఫ్‌సెలక్టర్‌గా మాజీ కెప్టెన్ షాహిద్ ఆఫ్రిదికి పగ్గాలు ఇచ్చింది. ఈక్రమంలోనే న్యూజిలాండ్‌సిరీస్‌కు వైస్‌కెప్టెన్ రిజ్వాన్‌ను తప్పించారు. ఒకటిరెండు మ్యాచ్‌ల స్కోర్ ఆధారంగా రిజ్వాన్‌ను తప్పించేస్తారా, సర్ఫరాజ్‌ను తీసుకోవడం మంచిదే కానీ అందుకోసి రిజ్వాన్‌ను ఎందుకు బలిచేసారని సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈనిర్ణయం ఆఫ్రిదిదా లేక బాబర్ ఆజందేనా అంటూ ట్వీట్లతో నిరసన తెలిపారు.

# వాణిజ్యం

## జోరు తగ్గిన ఐపిఒలు

**ముంబై, డిసెంబరు 26:** గత యేడాది లో పోలిస్తే 2021 లో ఐపిఒల సంఖ్య దాదాపు సగానికి పడిపోయింది. కానీ పబ్లిక్ ఇష్యూలో షేర్లు దక్కించుకున్న వారికి మాత్రం సగటున 32 శాతం వరకు ప్రతిఫలం అందడం విశేషం. ఈ యేడాది ఇప్పటి వరకు 38 కంపెనీలు ఐపిఒకు వచ్చాయి. క్రితం సంవత్సరం ఈ సంఖ్య 65గా ఉన్న విషయం విదితమే. ఈయేడాది పబ్లిక్ ఇష్యూకి వచ్చిన కంపెనీలు దాదాపు రూ.59వేల కోట్లు సమీకరించాయి. 2021లో ఈమొత్తం రికార్డుస్థాయిలో 1.31 లక్షల కోట్లుగా నమోదైంది. సగటు ఐపిఒ పరిమాణం కూడా క్రితం సంవత్సరంతో పోలిస్తే రూ.2,022 కోట్ల నుంచి రూ.1,844 కోట్లకు పడిపోయింది. 2022లో ఐపిఒకి వచ్చిన కంపెనీల్లో దాదాపు 80 శాతం కంపెనీలు లాభాల్లో ఉండడం విశేషం. అదానీ విల్మర్ 2022లో ఇన్వెస్టర్లకు లాభాలను తెచ్చి పెట్టాయి. ఇది దాదాపు 183శాతం రిటర్న్స్ ఇచ్చింది. తర్వాత హరి ఓం పైప్స్ 137శాతం రాబడితో ఇన్వెస్టర్లను మురిపించింది. మొత్తంగా ఈయేడాది ఐపిఒకి వచ్చిన వాటిలో నాలుగు కంపెనీలు ఇన్వెస్టర్ల సంపదను రెట్టింపు చేశాయి. మరో 18 కంపెనీలు రెండంకెల రాబడినివ్వడం విశేషం. ఈయేడాది ఇన్వెస్టర్ల సంపదను హరించిన ఐపిఒలూఉన్నాయి. వాటిలో ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి కూడా ఉండడం విశేషం. రూ. 21వేల కోట్ల సమీకరణ లక్ష్యంతో ఐపిఒకి వచ్చిన ఈ కంపెనీ షేర్లు 8.1 శాతం నష్టంతో స్టాక్ ఎక్ఛేంజీల్లో నమోదయ్యాయి. ఇష్యూ ధరతో పోలిస్తే ప్రస్తుతం 20శాతం నష్టంతో ట్రేడవుతున్నాయి. అయితే దేశంలోనే అతిపెద్ద ఐపిఒగా ఎల్ఐసి నిలిచింది. రూ.20,557 కోట్లతో అగ్రస్థానం దక్కించుకోగా తర్వాతస్థానాల్లో డెలివరీ రూ.5,235 కోట్లు, అదానీ విల్మర్ రూ.3,600 కోట్లు, వేదాంతా ఫ్యాషన్ రూ.3,149కోట్లు, గ్లోబల్ హెల్త్ రూ.2,205 కోట్లు ఉన్నాయి. 38 ఐపిఒల్లో కేవలం రెండుమాత్రమే కొత్తతరం టెక్నాలజీ కంపెనీలు. గత యేడాది ఐపిఒకు వచ్చిన పేటిఎం, కొన్ని సాంకేతిక సంస్థల షేర్లు పేలవ ప్రదర్శన చేయడం వల్ల ఈ యేడాది ఇలాంటివి 2 మాత్రమే ఐపిఒకు వచ్చాయి. హర్షఇంజినీర్స్ ఐపిఒకు 75 రెట్ల ఆదరణదక్కింది. ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా 72 రెట్లు, డిసిఎక్స్ సిస్టమ్స్ 70 రెట్లు తర్వాత స్థానాల్లో నిలిచాయి. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ధరలను అదుపు చేసేందుకు ఆయా దేశాల కేంద్ర బ్యాంకులు తమ ద్రవ్య విధానాన్ని కఠినతరం చేశాయి.




## మ్యూచువల్ ఫండ్స్ 7% వృద్ధి

**ముంబై, డిసెంబరు 26:** గతేడాది మెరుగైన వృద్ధిని సాధించిన దేశీయ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ ఈ యేడాది ఆశించిన స్థాయిలో ఫలితాలను సాధించలేకపోయిందని విశ్లేషకులు తెలిపారు. భారత ఈక్విటీ మార్కెట్లు పెద్దగా రాణించకపోవడంతో మ్యూచువల్‌ఫండ్స్ (ఎంఎఫ్) పరిశ్రమలో నిధులు, ఇన్వెస్టర్లు కూడా పెరగలేదు. ముఖ్యంగా యేడాది ప్రారంభంలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, గ్లోబల్ సరఫరా, అధిక ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు ధోరణి వంటి కారణాలతో ఈ యేడాది ఎంఎఫ్ పరిశ్రమ నెమ్మదించింది. దీనివల్ల పరిశ్రమ నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ స్వల్పంగా రూ.2,65 లక్షల కోట్లు అంటే 7శాతం మాత్రమే పెరిగింది. గతేడాది పరిశ్రమ ఆస్తుల వృద్ధి రూ.7లక్షల కోట్లు అంటే 22శాతంగా నమోదైంది. అయితే వచ్చే 2023లో పరిశ్రమ నిలదొక్కుకుంటుందని, ఎంఎఫ్ నిర్వహణలోని ఆస్తుల విలువ రూ.44 లక్షల కోట్లకు చేరుకుంటుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి కొత్త ఇన్వెస్టర్లు, ఆర్థిక వృద్ధి వంటి అంశాలు దోహదపడతాయంటున్నారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం, ఈ యేడాది నవంబరు నాటికి ఎంఎఫ్ పరిశ్రమ నిర్వహణలోకి ఆస్తుల విలువ రూ.40.37 లక్షల కోట్లతో రికార్డు స్థాయికి చేరుకుంది. 2020లో రూ.31 లక్షల కోట్లుగా ఉన్న పరిశ్రమ నిర్వహణలోకి ఆస్తులు రెండేళ్లలో గణనీయంగా పెరిగాయి. ఈ యేడాది స్వల్పంగా పెరిగినప్పటికీ వరుసగా పదో యేటా ఎంఎఫ్ నిర్వహణలోని ఆస్తుల విలువ వృద్ధి నమోదు చేసింది.




## క్రిప్టో బిలియనీర్లకు 116 బిలియన్ల కరెన్సీ నష్టం

**ముంబై, డిసెంబరు 26:** క్రిప్టో కరెన్సీ ఎంత వేగంగా అంచనాలను మించి విలువను పెంచుకుంది. దీంతో చాలా మంది క్రిప్టోకరెన్సీ పరిశ్రమలో భారీఎత్తున పెట్టుబడులు పెట్టి బిలియనీర్లుగా మారిపోయారు. కానీ గత కొంతకాలంగా క్రిప్టో కరెన్సీ పరిశ్రమలో బేర్‌మార్కెట్, దివాలా దాఖలాల మధ్య, వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు భారీఎత్తున తమ సంపదను కోల్పోయారు. కేవలం 2022 మార్చి నుంచి అంటే తొమ్మిది నెలల్లోపే 116 బిలియన్ల సంపదను కోల్పోయినట్లు కాయిన్ టెలిగ్రాఫ్ నివేదించింది. అలాంటి 17 మంది వ్యక్తులు ఏకంగా తమ వ్యక్తిగత ఈక్విటీని కోల్పోయారని, వారిలో 15 మందికిపైగా మార్చి నుంచి తమ సంపదలో సగానికిపైగా నష్టపోయారని నివేదిక పేర్కొంది.




## స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 5% పతనం!

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** దేశీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ ఈ యేడాది అనేక కారణాలతో నెమ్మదించింది. అధిక ద్రవ్యోల్బణం, సరఫరా సమస్యలు, విడి పరికరాల కొరత వంటి కారణాలతో ప్రస్తుత యేడాది స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 5 శాతం పడిపోయింది. అయితే ప్రతికూల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో వచ్చే యేడాది కూడా మార్కెట్ ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతానికి దేశవ్యాప్తంగా 60 కోట్ల కంటే ఎక్కువ మంది స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఉన్నారు. ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఫీచర్ ఫోన్‌ల నుంచి స్మార్ట్‌ఫోన్లకు మారడం ద్వారా పరిశ్రమ వృద్ధి చెందనుంది. వచ్చే యేడాది ఇది సాధ్యం అయ్యే అవకాశాలున్నాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం, వచ్చే యేడాది స్మార్ట్‌ఫోన్ మార్కెట్ వేగంగా పెరగనుంది. ఈ యేడాది ఇప్పటికే మూడింట ఒక వంతు స్మార్ట్‌ఫోన్‌లలో 5జి సేవలు అందుబాటులోకి వచ్చాయి. 2023లో ఇది 50శాతానికి పెరగవచ్చని పరిశ్రమ విశ్లేషకులు అంకింత్ మల్హోత్రా చెప్పారు. కొత్త యేడాదిలో ద్రవ్యోల్బణం కూడా తగ్గుముఖం పడుతుందని ఆశిస్తున్నాం. తద్వారా కొత్త స్మార్ట్‌ఫోన్ కొనుగోళ్లు పెరుగుతాయని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ పేర్కొంది.




## అంబానీ కంపెనీ వేలంలో ట్విస్ట్..

**ముంబై, డిసెంబరు 26:** నష్టాలతో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన చాలా కంపెనీలు వరుసగా వేలం జరుగుతోంది. ఇప్పటికే నావల్, రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ కంపెనీల బిడ్డింగ్ జరిగింది. అయితే ఇప్పుడు ఆయనకు చెందిన రిలయన్స్ కేపిటల్ కొనుగోలుకు చాలా మంది నుంచి పోటీ పెరుగుతోంది. రిలయన్స్ కేపిటల్ వేలం ప్రక్రియ రోజురోజుకూ ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే హిందూజా గ్రూప్ తన కొత్త ఆఫర్ ప్రకటించడమే దీనికి ప్రధాన కారణంగా ఉంది. రూ.8,640 కోట్లను ఆఫర్ చేసిన టొరంటో ఇన్వెస్ట్‌మెంట్స్ కంటే కంపెనీ రూ.760 కోట్లు ఎక్కువగా ఆఫర్ చేస్తూ రూ.9,400 కోట్లతో కొత్త బిడ్ దాఖలు చేసింది. దీంతో పోటీలో ఉన్న బిడ్డర్లు ఆశ్చర్యానికి గురవుతున్నారు. రిలయన్స్ కేపిటల్ వ్యాపారాన్ని చేజిక్కించుకోవాలని నిర్ణయించిన హిందూజా గ్రూప్ నిర్ణయంతో కంపెనీకి క్రేజ్ పెరుగుతోంది. బిడ్డింగ్ సమయం పూర్తైన తర్వాత కంపెనీ భారీ మొత్తానికి బిడ్ దాఖలు చేయడం పోటీలోని హీట్‌ను పెంచేస్తోంది. అయితే ఇది బిడ్డింగ్ ప్రక్రియకు పూర్తిగా విరుద్ధమైనదని అంటున్నారు. ఈపరిస్థితుల్లో కొత్తగా హిందూజాగ్రూప్ వేసిన బిడ్ చెల్లుబాటు అవుతుందా? లేదా అనే విషయాలు తెలియాల్సి ఉంది. దీనికిముందు హిందూజా రూ. 8,110 కోట్ల బిడ్ దాఖలుచేసింది. అయితే కట్‌ఆఫ్ తర్వాత ఆఫర్‌ను రూ.9,400 కోట్లకు పెంచింది. హిందూజా కొత్త ఆఫర్‌లో రిలయన్స్ కేపిటల్ కోర్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీకి రూ.8,800 కోట్ల చెల్లింపు ఉంది. కంపెనీ ఇన్సూరెన్స్ నుంచి బ్రోకింగ్ వరకు 20 ఎంటిటీలను కలిగి ఉంది.



## న్యూఇయర్‌లోనూ వర్క్ ఫ్రమ్ హోమ్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** కరోనా వైరస్ పుట్టినిల్లైన చైనాలో కేసులు రోజురోజుకూ క్రమంగా పెరుగుతున్నాయి. కొత్త రకం వేరియంట్ లక్షల మందిని ఆసుపత్రుల పాలు చేస్తోందని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో కంపెనీల్లోనే కాకుండా ఉద్యోగుల్లోనూ భయాలు మొదలయ్యాయి. దీనిలో భాగంగా కంపెనీలు 2023లోనూ హైబ్రిడ్ విధానాన్ని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఫ్లిప్‌కార్ట్, మారికో, టాటా స్టీల్, ఎల్‌టిఐ మైండ్‌ట్రి, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్‌తో పాటు మరిన్ని కంపెనీలు హైబ్రిడ్ విధానాన్ని కొనసాగించేందుకు అనుకూలంగా ఉన్నాయి. మరిన్ని కంపెనీలు ఇదే బాటను ఎంచుకునే అవకాశం ఉంది. దీని వల్ల ఉద్యోగులకు మంచి అవకాశం లభించవచ్చు. పైగా హైబ్రిడ్ మోడల్ వర్క్ అనేది కంపెనీలు, ఉద్యోగుల మధ్య ప్రాధాన్యత



ఎంపికగా మారుతోంది. పైగా ఇటు ఉద్యోగాన్ని, అటు కుటుంబాన్ని ఏకకాలంలో బ్యాలెన్స్ చేసేందుకు వర్క్ ఫ్రమ్ హోం దోహదపడుతుందని చాలా మంది ఉద్యోగులు భావిస్తున్నట్లు పలు సర్వేల్లో వెల్లడైంది. చాలా ఐటి సేవల కంపెనీలు తమ ప్రాజెక్టులకు అనుగుణంగా ఉద్యోగులు వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసులకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాయి. దీనికి సంబంధించి రోస్టర్ తయారు చేయాలని మేనేజర్లకు కూడా సమాచారం ఇచ్చాయి. దీని వల్ల ఆఫీసుల్లో ఉద్యోగులు ఒకరిని ఒకరు కలవడం మంచి రిలేషన్‌షిప్ పెరగడానికి దోహదపడుతోందని కంపెనీలు భావిస్తున్నాయి. ఇది వారం ప్రొడక్టివిటీని కూడా పెంచడానికి సహాయకారిగా నిలుస్తుందని వారు అంటున్నారు. కంపెనీ గత కొన్ని నెలలుగా హైబ్రిడ్ మోడల్‌ను అమలు చేస్తోందని ఫ్లిప్‌కార్ట్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ వెల్లడించారు. ఇదే సమయంలో ఎల్‌టిమైండ్ ట్రీ ప్రస్తుతం 100 శాతం ఉద్యోగులు ఆఫీసులకు రప్పిస్తున్నప్పటికీ, ఉద్యోగుల డిమాండ్, అవసరాలకు అనుగుణంగా హైబ్రిడ్ మోడల్ గురించి ఆలోచించవచ్చని కంపెనీ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.